RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 21.04.2024 | సంపుటి : 10 సంచిక : 282 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ఓటు హక్కును వినియోగించుకోండి

ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకూడదు

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

హైదరాబాద్(జనంసాక్షి): ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో కలిసి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు వికాస్ రాజ్.ఎండ కారణంగా ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటేసి.. పాలకులను ఎంచుకోవాలని సూచించారు వికాస్ రాజ్. ఓటరు ఆన్లైన్ ద్వారా తమ ఓటు ఉందొ లేదో చెక్ చేసుకోవాలని

మిగతా 2లో..

దిల్లీ(జనంసాక్షి): సార్వత్రిక ఎన్నికల్లో పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ప్రజలను కోరారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం కలిగించడానికి ఎన్నికల సంఘం 'మై ఓట్ మై వాయిస్' మిషన్‌లో భాగంగా ఓ వీడియోను విడుదల చేసింది.ఇందులో జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ '' ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. దేశ పౌరులైన మనకు రాజ్యాంగం అనేక హక్కులను కల్పించింది. అలాగే ఈ ప్రజాస్వామ్య దేశంలో జరిగే ఎన్నికల్లో ఓటు వేయడం పౌరులుగా మన ప్రధాన బాధ్యత. ఐదు సంతవత్సరాలకు ఒకసారి మన దేశం కోసం ఐదు నిమిషాలు కేటాయించడానికి సాధ్యమవుతుంది కదా. ఓటు హక్కును వదులుకోవద్దని ప్రతిఒక్కరినీ అభ్యర్థిస్తున్నా. గర్వంగా ఓటు వేద్దాం. నా ఓటు నా వాయిస్'' అని అన్నారు.దేశంలో ప్రభుత్వాన్ని ఎన్నుకునే గొప్ప అవకాశం ప్రజలకు ఉందని అందుకే రాజ్యాంగంలో 'భారత ప్రభుత్వం ప్రజలచే, ప్రజల కొరకు' అని రాసుందని చంద్రచూడ్ తెలిపారు.రాజ్యాంగం పౌరులైన మనకు అనేక హక్కులు కల్పించిందన్నారు.అయితే, ప్రతి ఒక్కరూ తనకు అప్పగించిన కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన విధుల్లో ఒకటి ఓటు వేయడమన్నారు. గొప్ప మాతృభూమి పౌరులుగా బాధ్యతాయుతంగా ఓటు వేసే అవకాశాన్ని వదులుకోవద్దని అందరినీ అభ్యర్థిస్తున్నానన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఐదు నిమిషాలు కేటాయించవచ్చని.. గర్వంగా ఓటు వేయాలని సీజేఐ పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో పౌరులకు పాత్ర ఉందని, అందుకే రాజ్యాంగంలో 'భారత ప్రభుత్వం ప్రజలచే.. ప్రజల కొరకు' అని రాసుందన్నారు.ఈ సందర్భంగా సీజేఐ ఆయన తొలి సారిగా ఓటరుగా ఓటు వేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిలబడి ఉన్నప్పుడు ఎంతో ఉత్సాహంగా అనిపించిందన్నారు. న్యాయవాదిగా పని చేస్తున్న సమయంలో ఓటు వేయడంలో విఫలం

మిగతా 2లో..

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది

ప్రభుత్వాన్ని ఎన్నుకునే గొప్ప అవకాశం ఓటర్లకు సొంతం

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ పిలుపు

కాంగ్రెస్ జోలికొస్తే చూస్తూ

ఊరుకోం

నేను జైపాల్‌రెడ్డినో, జానారెడ్డినో కాదు • కేసీఆర్ మెదక్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు

నేను కరెంట్ తీగ లాగే సన్నగా ఉంటా • టచ్ చేస్తే షాక్ సాలిడ్‌గా ఉంటుంది

మెదక్ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్‌కు మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిక

మెదక్ బ్యూరో/పటాన్‌చెరు(జనంసాక్షి): కరెంట్ వైర్ కూడా నా లాగా సన్నగా ఉంటది , దాన్నిటచ్ చేస్తే షాకే సాలిడ్ గా ఉంటుంది ' అంటూ ఊసరవెల్లి సినిమాలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగుల్ని రేవంత్ రెడ్డి.. రాజకీయ ప్రసంగాల్లో తనకు అన్వయించుకుని ..కేసీఆర్ హెచ్చరిస్తున్నారు. మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామనేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొని తర్వాత జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. కాంకాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని పిట్టలదొర కేసీఆర్ అంటుండు.. అదేమైనా నువు తాగే ఫుల్ బాటిలా అయిపోవడానికి. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. హైటెన్షన్ కరెంట్ వైర్.. బిడ్డా టచ్ చేసి చూడు.. చూస్తూ ఊరుకోవడానికి నేను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదు.. మా ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఉరికించి కొడతా జాగ్రత్త' అంటూ కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. కారు పని అయిపోయిందని కార్జానాకు పోయిందని.. ఇక బయటకు రాదన్నారు. వచ్చే పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పని అయిపోయిందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఆనాడు ఇక్కడి ప్రజలు మెదక్ గడ్డపై ఇందిరమ్మను గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు గుర్తుచేశారు. 1999 నుంచి 2024 వరకు 25 సంవత్సరాలు మెదక్ పార్లమెంట్ బీజేపీ, బీఆరెఎస్ చేతిలోనే ఉందన్నారు. ఆనాడు

మిగతా 2లో..

రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర

ఇండియా కూటమి అడ్డుకుంటుంది:రాహుల్

దిల్లీ(జనంసాక్షి): ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని దేశంలో అవినీతి పాఠశాలను నడుపుతున్నారని అన్నారు.భాజపా నేతలకు అవినీతి పాఠాలను ఆయన చక్కగా బోధిస్తున్నారని 'ఎక్స్' (ట్విటర్) వేదిక వ్యాఖ్యానించారు."దేశంలో అవినీతి పాఠశాలను ప్రధాని మోదీ నడుపుతున్నారు. ఈ స్కూల్‌లో 'డొనేషన్ బిజినెస్' అనే కోర్స్‌లోని ప్రతీ అధ్యాయాన్ని స్వయంగా ఆయనే బోధిస్తున్నారు. దానాన్ని కూడా వ్యాపారంగా ఎలా మార్చాలో మోదీ వివరిస్తారు. సోదాలు నిర్వహించి విరాళాలు ఎలా సేకరించాలి?విరాళాలు తీసుకున్న అనంతరం ఒప్పందాల పంపిణీ ఎలా చేయాలి?అనే అంశాలను వివరిస్తారు" అని రాహుల్ ఆరోపించారు.అయితే, కాషాయ పార్టీలోని ప్రతి నేతకూ ఈ కోర్సును తప్పనిసరి చేసిందన్నారు. అవినీతి పరుల నేర మరకలను వాషింగ్ మెషీన్‌లా కడిగేస్తోందంటూ భాజపాను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ఏజెన్సీలను రికవరీ ఏజెంట్లుగా మార్చి 'బెయిల్', 'జైలు' అనే గేమ్‌ను ఎలా ఆడాలో వివరించగలరన్నారు. అవినీతికి భాజపా నిలయంగా మారిందని విమర్శించారు. ఒక వేళ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే మోదీ నడుపుతున్న అవినీతి పాఠశాలతో పాటు ఈ కోర్సును పూర్తిగా మూసివేస్తుందని అన్నారు.

అధికారంలోకి వస్తే ఎన్నికల బాండ్ల

పునరుద్ధరణ

కేంద్రమంత్రి నిర్మల వివాదాస్పద వ్యాఖ్యలు

సుప్రీంకోర్టు తీర్పునే అపహాస్యం చేస్తారా!

విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): కేంద్రంలో భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే.. ఎన్నికల బాండ్ల పథకాన్ని పునరుద్ధరిస్తామంటూ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ అన్నారు. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. 'సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధం అంటూ తీర్పు ఇచ్చిన ఎన్నికల బాండ్ల పథకాన్ని తాము తిరిగి అధికారంలోకి వస్తే.. మళ్లీ తీసుకువస్తామని కేంద్రమంత్రి సీతారామన్ ప్రకటించారు. 'పే పీఎం స్కామ్' కింద భాజపా రూ. 4 లక్షల కోట్లు దోచుకున్న విషయం మనకు తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఆ దోపిడీని కొనసాగించాల నుకుంటున్నారు. ఈసారి ఎంత దోచుకుంటారో..? అందుకే ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. అదృష్టవశాత్తూ ఈ అవినీతి దళం బయటకు వెళ్లిపోతుందని క్షేత్రస్థాయి నివేదికలు వెల్లడిస్తున్నాయి' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు.రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై

మిగతా 2లో..

బీఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం

లోపించింది

- పార్టీ నిర్మాణంలో లోపాలున్నాయి
- ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు పరిశీలిస్తున్నాం
- న్యాయబద్ధంగా చర్యలు తీసుకుంటాం
- గుత్తా సుఖేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్(జనంసాక్షి): తాను అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్‌ను కలిసేందుకు ప్రయత్నించా. ఆరు నెలలు ప్రయత్నించినా కలవడం సాధ్యం కాలేదు. ఇప్పటికైనా పార్టీ నిర్మాణంపై నాయకత్వంపై దృష్టి సారించాలి" అని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని అన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నానని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఇప్పుడు కష్టాల్లో ఉందన్న ఆయన.. పార్టీలో నిర్మాణ లోపం, అంతర్గత ప్రజాస్వామ్యం లోపించిందని తెలిపారు. ఎమ్మెల్యే కేంద్రంగా రాజకీయాలు చేయడం వల్లే పార్టీ కష్టాల్లో పడిందని అభిప్రాయపడ్డారు. "ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని భారాస ఫిర్యాదు చేసింది. వాటిని పరిశీలిస్తున్నాం. న్యాయబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా నిర్ణయం తీసుకుంటా. నా కుమారుడు అమిత్‌రెడ్డికి భారాస ఎంపీ టికెట్ ఇవ్వలేదనేది అవాస్తవం. ఆయన్ను ఎంపీగా పోటీలో దించాలని స్వయంగా కేసీఆర్ కోరారు. దానికి అమిత్ కూడా సిద్ధమయ్యారు. జిల్లాలోని నాయకుల నుంచి సహకారం అందలేదు. కొందరు నేతలు తామే పార్టీ మారుతున్నామని చెప్పారు. అందుకే అమిత్ పోటీ నుంచి వైదొలిగారు.కాగా జగదీశ్‌రెడ్డిగుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి స్పందించారు. ఆయన చాలా

మిగతా 9లో..

న్యూస్

ప్రసారభారతికి కాషాయ రంగు

మండిపడ్డ విపక్షాలు

దిల్లీ(జనంసాక్షి): ప్రభుత్వ ప్రసార సంస్థ 'దూరదర్శన్ వివాదంలో చిక్కుకుంది. దాని వార్తా మాధ్యమం అయిన 'డీడీ న్యూస్' లోగో రంగు మార్చడమే ఇందుకు కారణం.గతంలో ఈ లోగో ఎరుపు రంగులో ఉండగా.. ఇటీవల దాన్ని కాషాయ (ఆరెంజ్) రంగులోకి మార్చారు. ఈ విషయాన్ని సంస్థ

మిగతా 2లో..

నన్ను ఓడించేందుకు దేశవిదేశాల్లో శక్తులు ఏకమవుతున్నాయి

బెంగళూరు ఎన్నికల ప్రచారంలో మోదీ

బెంగళూరు(జనంసాక్షి): తనను అధికారంలో నుంచి తొలగించేందుకు దేశ, విదేశాల్లోని శక్తిమంతులైన వ్యక్తులు చేతులు కలిపినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు .లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక లోని చిక్కబళ్లాపురలో నిర్వహించిన ప్రచార సభలో మోదీ పాల్గొని ప్రసంగించారు."మాతృమూర్తులు, సోదరీమణులు ఇక్కడికి పెద్దసంఖ్యలో వచ్చారు. కుటుంబపోషణలో భాగంగా మీరు ఎదుర్కొంటున్న సవాళ్లు, చేస్తోన్న పోరాటం గురించి తెలుసు. దేశ, విదేశాల్లోని శక్తిమంతులైన వ్యక్తులు నన్ను అధికారం నుంచి తొలగించేందుకు ఏకమయ్యారు. కానీ.. నారీ, మాతృశక్తుల ఆశీర్వాదంతో వారితో పోరాడగలుగుతున్నాను. మహిళల భద్రతే నా ప్రాధాన్యం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలో దిశానిర్దేశం చేసేందుకు ఒక్క నాయకుడూ లేడని ప్రధాని మోదీ ఈసందర్భంగా ఎద్దేవా చేశారు. అందులోని భాగస్వామ్య పక్షాలకు ఎటువంటి భవిష్యత్తు కార్యాచరణ లేదని, వాటి చరిత్ర అంతా కుంభకోణాలతో నిండిఉందని విమర్శలు గుప్పించారు. 102 స్థానాల్లో శుక్రవారం నిర్వహించిన తొలిదశ పోలింగ్..

మిగతా 2లో..

ప్రవీణ్ దార్శనికుడు

- కేటీఆర్ కితాబు

హైదరాబాద్(జనంసాక్షి): సంచలనాలకు, సంస్కరణలకు, సరికొత్త ఆలోచనలకు పెట్టింది పేరు బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్లమల ప్రాంతంలో పుట్టిన ఆయన తన ఆరేండ్ల పదవీకాలాన్ని వదులుకొని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బహుజనవాదాన్ని భుజాన ఎత్తుకొని ప్రజాసేవలోకి

మిగతా 9లో..

అకాల వర్ష బాధిత రైతులను ఆదుకుంటాం

- వానలతో రాష్ట్రంలో 2200 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది
- రానున్న రోజుల్లో మళ్లీ వర్షాలు.. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- పంట నష్టపోయిన అన్నదాతల వివరాలతో నివేదిక తయారు చేయాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో పడుతున్న అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. పంట నష్టపోయిన అన్నదాతల వివరాలు నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలానే రానున్న మూడు రోజులు వర్షాలు పడతాయని, పంట కొనుగోలు కేంద్రాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానల వల్ల పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ

మిగతా 2లో..

మోకాళ్లపై యాత్రలు చేసినా కేసీఆర్‌ను నమ్మరు

భాజపా ఎంపీ లక్ష్మణ్ ఎద్దేవా..

హైదరాబాద్(జనంసాక్షి): వికసిత్ భారత్ తరహాలో వికసిత్ తెలంగాణ పత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తామని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశవ్యాప్తంగా 102 స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయని.. 21 రాష్ట్రాల్లో ఓటింగ్ సరళి చూస్తుంటే మోదీ మేనియా స్పష్టంగా కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో

మిగతా 2లో..

ఇరాక్‌లో దాడులు

ఈ పేలుళ్లకు కారణంపై రాని స్పష్టత

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఇదిలా ఉండగా.. ఇరాక్‌లోని ఇరాన్ మద్దతున్న స్థావరాలపై శనివారం తెల్లవారుజామున దాడులు జరిగాయి. మొత్తం ఐదు పేలుళ్లు సంభవించగా.. ఈ ఘటనలో కనీసం ముగ్గురికి గాయాలైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించారు. ఈ పేలుళ్లకు కారణమేంటనేది ఇంకా స్పష్టత రాలేదు. తాజా ఘటనతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి.ఈ నెల 13న మూడు వందలకుపైగా డ్రోన్లు, క్షిపణులతో భారీ స్థాయిలో ఇజ్రాయెల్‌పై

మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
21.04.2024

గరీబోళ్లకు అండగా ఉప్పల ఫౌండేషన్

పేదింటి ఆడపడుచులకు పుస్తె మట్టెలు పంపిణీ

హైదరాబాద్(జనంసాక్షి): పేదింటి ఆడపడుచులకు పుస్తె మట్టెలు పంపిణీ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పేదింటి ఆడపిల్లల వివాహానికి అండగా నిలుస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఉప్పల ఫౌండేషన్ . రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల్ మేడిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యువతులు ప్రశాంతికి, నందినిలకు ఉప్పల ఫౌండేషన్ ద్వారా వివాహానికి పుస్తె మట్టెలు పంపిణీ చేశారు నిరుపేద ఆడబిడ్డలను ఆదుకోవడం ఆనందంగా ఉందని తనకు తోచిన విధంగా సహాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.తమకు అండగా నిలుస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త గారికి ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు

నన్ను ఓడించేందుకు దేశవిదేశాల్లోకి శక్తులు ఏకమవుతున్నాయి

ఎన్డీయే, 'వికసిత్ భారత్'కు అనుకూలంగా సాగిందని చెప్పారు.సభలో భాగంగా వేదిక పంచుకున్న మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత దేవగౌడపై మోదీ ప్రశంసలు కురిపించారు. 90 ఏళ్లలోనూ ఆయన ఉత్సాహం, నిబద్ధత తనలో స్ఫూర్తి నింపినట్లు తెలిపారు. జేడీఎస్ గతేడాది సెప్టెంబరులో ఎన్డీయేలో చేరిన విషయం తెలిసిందే. ఇదిలాఉండగా.. మొత్తం 28 స్థానాలున్న కర్ణాటకలో రెండు విడతల్లో (ఏప్రిల్ 26, మే 7) పోలింగ్ నిర్వహించనున్నారు.

ట్యాక్స్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్

ట్యాక్స్ సిటీని కాంగ్రెస్ ట్యాంకర్ సిటీగా మార్చిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. వ్యవసాయం నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు బడ్జెట్‌లో కోత పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ దృష్టి కేవలం అవినీతిపైనే ఉందన్న మోదీ, బెంగళూరు సమస్యలపై కాదన్నారు. అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలోని చిక్కబల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, భారత్ కూటమి పాలనలో కర్ణాటకలో బాంబులు పేలుతున్నాయన్నారు. భజన, కీర్తనలు చేస్తున్న వారిపై దాడులు జరుగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న ప్రధాని.. మోదీ లక్ష్యం దేశాభివృద్ధే అన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ దాడులు చేస్తున్నారు, అభివృద్ధి పనుల్లో బీజేపీ బిజీగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని, భారతీయ బ్యాంకులు సంక్షోభంలో ఉన్నాయని, మోసాలు విదేశీ పెట్టుబడిదారులను ఇబ్బందులకు గురిచేశాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ నేటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు భారత్‌తో అనుసంధానం కావాలని, భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నాయన్నారు. భారతదేశం రికార్డు స్థాయిలో ఎగుమతులు చేస్తోంది. గతంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది, కానీ ఇప్పుడు భారతదేశం మొదటి ఐదు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందన్నారు. 2014కు ముందు చాలా పరోక్ష పన్నులు ఉండేవని ప్రధాని మోదీ అన్నారు. అయితే జీఎస్టీ అమల్లోకి వచ్చాక పరోక్ష పన్నులు తగ్గాయి. ఇది వేల రూపాయలు ఆదా చేయడంలో సహాయపడింది. గతంలో దాదాపు రూ.400 ఉండే ఎల్ఈడీ బల్బు ఇప్పుడు రూ.40 మాత్రమే పలుకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు శరవేగంగా సాగుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. 2014లో మెట్రో నెట్‌వర్క్ 17 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు అది 70 కిలోమీటర్లకు పైగా పెరిగింది. 2014, 2019లో రికార్డు ఓట్లతో విజయం సాధించామని, దాని ఫలితమే బలమైన ప్రభుత్వమని అన్నారు. ఇప్పుడు 2024లో బలమైన ప్రభుత్వం ఏర్పడితే దేశ ప్రగతికి కీలక నిర్ణయాలు తీసుకోవచ్చని మోదీ అన్నారు.

ఒడిశాలో విషాదం

మహానదిలో పడవ బోల్తా పడి ఏడుగురు మృతి

ఝార్సుగూడ (జనంసాక్షి): ఒడిశాలోని మహానదిలో ఓ పడవ బోల్తా పడింది. ఝార్సుగూడ జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. దాదాపు 40 మంది ప్రయాణికులను రక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఒడిశా ముఖ్యమంత్రి రూ. 4 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.శుక్రవారం సాయంత్రం దాదాపు 50 మందికిపైగా ప్రయాణికులతో పథర్సేని కుడా నుంచి బర్గర్ జిల్లాలోని బంజిపాలి వెళ్తుండగా పడవ బోల్తా పడింది. వెంటనే గమనించిన స్థానిక మత్స్యకారులు నదిలోకి దూకి 35 మందిని కాపాడారు. తర్వాత పోలీసులు, సహాయక సిబ్బంది కొంతమందిని రక్షించారు. గల్లంతైన వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం గల్లంతైన ఏడుగురి మృతదేహాలను వెలికి తీశారు. అయితే ప్రయాణికులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు. పడవ సామర్థ్యానికి కంటే ఎక్కువ మందిని తీసుకెళ్లడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులను కాపాడిన మత్స్యకారులు తెలిపారు.ఈ ఘటనలో మరణించినవారికి ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సురక్షితంగా బయటపడిన వారందరికీ సరైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరోవైపు ఈ ఘటనపై సీఎం విష్ణుదేవ్ సాయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఝార్సుగూడ జిల్లా పరిపాలన యంత్రాంగంతో ఈ ప్రమాదం గురించి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నామని తెలిపారు. ఝార్సుగూడ జిల్లా కలెక్టర్ కార్తికేయ గోయల్ ఘటనాస్థలిలో ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. 'ఒడిశా డిజాస్టర్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. గల్లంతైన వారిని రక్షించేందుకు భువనేశ్వర్ నుంచి స్కూబా డైవర్లు వస్తున్నారు. మరణించిన వారిలో 35 ఏళ్ల మహిళ ఉంది. గల్లంతైన వారిలో నలుగురు మహిళలు, ముగ్గురు పిల్లలు ఉన్నారు' కలెక్టర్ తెలిపారు.

కాంగ్రెస్ జోలికొస్తే చూస్తూ ఊరుకోం

ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప.. బీజేపీ, బీఆరెఎస్ ఈ ప్రాంతానికి చేసిందేం లేదని విమర్శించారు. పదేళ్ల బీఆరెఎస్ పాలనలో మెదక్ ప్రజలకు ఒరిగిందేం లేదు అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. 'దుబ్బాకలో గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెస్తానన్న రఘునందన్ రావును అడుగుతున్నా.. మేమంతా బస్సులేసుకుని దుబ్బాక వస్తాం. నువ్వు తెచ్చిన నిధులేంటో.. చేసిన అభివృద్ధి ఏంటో చూపించు. పదేళ్లు మోదీ ప్రధానిగా ఉన్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నారు. ఈ పదేళ్లలో వీళ్లు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని? చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లిడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందించే ప్రజా పాలన కాంగ్రెస్ సొంతం అని తెలిపారు. రూ.22,500 కోట్లతో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నాం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నాం అని అన్నారు. తాము ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూస్తుంటే.. కడుపు మండిన మోదీ, కేసీఆర్ కాంగ్రెస్ ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ రైతుల భూములు గుంజుకున్న దుర్మార్గుడు బీఆరెస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అని ఫైర్ అయ్యారు.

మోదీ, కేసీఆర్ మెదక్ ప్రాంతాన్ని ఎప్పుడూ పట్టించుకోలేదు

మెదక్: ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. "రాష్ట్రంలో రూ.22,500 కోట్లతో 4.5లక్షల ఇళ్లు నిర్మించాలని ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ప్రారంభించాం. పేదోడికి సొంత ఇల్లు ఉంటే గౌరవంగా జీవిస్తారు. కాంగ్రెస్‌ను ఓడించి.. ఇచ్చే ఇళ్లను రద్దు చేయాలని దిల్లీలో ఉండే మోదీ, గజ్వేల్‌లో ఉండే కేసీఆర్ కుట్రలు చేస్తున్నారు. పేదవాడి కళ్లలో ఆనందం చూసి ఓర్వలేకపోతున్నారు. వచ్చే వరి పంటను రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే బాధ్యత నాది.పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోదీ మోసం చేశారు. మీ బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామన్నారు.. ఒక్క రూపాయి అయినా వేశారా? దిల్లీలో రైతులను చంపిన భాజపాను బొంద పెట్టాలి. మోదీ, కేసీఆర్ ఏనాడూ మెదక్ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. ఈ ప్రాంతానికి కేంద్రం ఏదైనా పరిశ్రమ ఇచ్చిందా? మల్లన్నసాగర్‌లో వేల ఎకరాలు గుంజుకున్నది ఎవరో మనకు తెలియదా? ఆనాడు కలెక్టర్‌గా ఉండి పేదల భూములు గుంజుకున్న వ్యక్తే.. నేడు భారాస అభ్యర్థి. కాంగ్రెస్‌పై చెయ్యి వేస్తే మాడి మసైపోతారు. నేను జైపాల్‌రెడ్డి, జానారెడ్డిని కాదు.. జాగ్రత్తగా ఉండాలి. పదేళ్ల ఇక్కడే ఉంటాం.. ఎవరు వస్తారో రండి. కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఇందిరమ్మను గెలిపించారు. ఇందిరాగాంధీ.. హైదరాబాద్‌కు అనేక పరిశ్రమలు కేటాయించారు. బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఇక్రిశాట్‌ను ఇచ్చారు. పేద ముదిరాజ్ బిడ్డకు ఎంపీ టికెట్ ఇచ్చాం.. గెలిపించే బాధ్యత మీదే" అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పలువురు కాంగ్రెస్ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

చెప్పారు. ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఎదో ఒకటి చూపించైన ఓటు హక్కు వినియోగించుకోవచ్చుని వికాస్ రాజ్ తెలపారు.ఓటుపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతీ ఒక్కరూ పోలింగ్ లో పాల్గొనాలని.. యువత ముందుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు సజ్జనార్. ఎంజీబీఎస్ లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు.

దేశం కోసం ఐదేళ్లలో ఐదు నిమిషాలు ఆలోచించి ఓటేయండి

కాలేదన్నారు. దేశ పార్లమెంట్ ఎన్నికలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఏడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించనున్న విషయం తెలిసిందే.తాను మొదటి సారి ఓటు వేయడానికి చూపిన ఉత్సాహాన్ని, ఓటు వేసినప్పుడు కలిగిన ఆనందాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఏప్రిల్ 19న ప్రారంభమైన లోక్‌సభ ఎన్నికలు జూన్ 1వరకు జరగనున్నాయి. ఏడు దశల్లో నిర్వహిస్తున్న ఈ ఎన్నికల ఫలితాలను జూన్ 4న ప్రకటిస్తారు.

అధికారంలోకి వస్తే ఎన్నికల బాండ్ల పునరుద్ధరణ

సుప్రీంకోర్టు ఫిబ్రవరిలో సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈమేరకు సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగీవ్ర తీర్పునిచ్చింది. ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం అంటే సమాచార హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొంది. విరాళాలు ఇచ్చినవారి పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని తెలిపింది.

మోకాళ్లపై యాత్రలు చేసినా కేసీఆర్‌ను నమ్మరు

12 సీట్లు గెలుస్తామనే నమ్మకం ఉందని చెప్పారు. మోదీ చరిష్మాను భారాస, కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతున్నా యన్నారు."20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని కేసీఆర్ అంటున్నారు. ఆలోపే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హస్తం పార్టీలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు రేవంత్‌రెడ్డి అభద్రతా భావంలో ఉన్నారు. ఆయన పాలన ఓటమికి దారులు వెతుక్కుంటున్నట్లు ఉంది. కేసీఆర్, కేటీఆర్‌కు అహంకారం తగ్గలేదు, అధికారం లేకుండా ఉండలేకపోతున్నారు. కేసీఆర్ బస్సుయాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు.

ప్రసారభారతికి కాషాయ రంగు

అధికారికంగా వెల్లడించింది. "మా విలువలు అలాగే ఉన్నాయి. కానీ, ఇక నుంచి మేం కొత్త అవతార్‌లో అందుబాటులో ఉంటాం. కొత్త ప్రయాణానికి సిద్ధం కండి" అని సోషల్ మీడియాలో రాసుకొచ్చింది.అయితే, ఈ లోగోను భాజపా జెండా రంగు అయిన కాషాయంలోకి మార్చడంపై ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. "స్వయం ప్రతిపత్తి ఉన్న ప్రభుత్వ సంస్థలపై నియంత్రణ సాధించేందుకు భాజపా చేస్తున్న కుట్ర ఇది. జాతీయ ప్రసార సంస్థ విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నమే" అని కాంగ్రెస్ నేతలు దుయ్యబట్టారు.అటు దూరదర్శన్ మాతృక సంస్థ ప్రసారభారతి (డీడీ, ఆల్ ఇండియా రేడియో) మాజీ సీఈవో జవహర్ సిర్కార్ కూడా ఈ మార్పును తప్పుబట్టారు. "దూరదర్శన్ తన న్యూస్ లోగోను కాషాయంలోకి మార్చింది. ఈ నిర్ణయంతో ఇది ఇక 'ప్రసార భారతి' కాదు. 'ప్రచార భారతి' అనే భావన కలుగుతోంది" అని విమర్శించారు. అయితే దీనిపై ప్రసార భారతి ప్రస్తుత సీఈవో గౌరవ్ ద్వివేది స్పందిస్తూ లోగో మార్పును సమర్థించారు. దృశ్య సౌందర్యాన్ని మరింత పెంచేందుకే రంగును మార్చామని, దీనిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని అన్నారు.1959 సెప్టెంబరు 15న తొలిసారి దూరదర్శన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆ తర్వాత దీన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ కిందకు తీసుకు రాగా.. జాతీయ బ్రాడ్‌కాస్టర్‌గా మారింది. అనంతరం డీడీ నెట్‌వర్క్ కింద అనేక ఛానళ్లను తీసుకొచ్చారు. ప్రస్తుతం దూరదర్శన్‌లో ఆరు జాతీయ, 17 ప్రాంతీయ ఛానల్స్ అందుబాటులో ఉన్నాయి. గతంలో పలుమార్లు దీని లోగో రంగులను మార్చారు. నీలం, పసుపు, ఎరుపు ఇలా పలు రంగుల్లో కన్పించినప్పటికీ.. గ్లోబ్ చుట్టూ రెండు రేకల డిజైన్ మాత్రం మారలేదు.

అనారోగ్యంతో కేజ్రీవాల్ మరణించేలా కుట్ర

దిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్

దిల్లీ(జనంసాక్షి): తిహాడ్ జైల్లో అరవింద్ కేజ్రీవాల్‌పై కుట్ర జరుగుతోందని ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ శనివారం ఆరోపించారు. డయాబెటిస్‌తో బాధపడుతున్న అరవింద్ కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వడానికి జైలు అధికారులు నిరాకరిస్తున్నారని ఆరోపించారు.దీనివల్ల ఆయన అవయవాలపై ప్రభావం పడి అనారోగ్య సమస్యలతో నెమ్మదిగా మరణించేలా జైల్లో కుట్ర జరుగుతోందని అన్నారు. కేజ్రీవాల్ తన రెగ్యులర్ డాక్టర్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించేందుకు అనుమతించాలని కోరుతూ వేసిన పిటిషన్‌పై దిల్లీ కోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసిన ఒక రోజు అనంతరం భరద్వాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వకపోవడం వల్ల గుండె, కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుంది. దీనివల్ల రెండు, మూడు నెలల అనంతరం ఆయనను విడుదల చేసినా ఏ ప్రయోజనం ఉండదు. ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి వస్తుంది" అని భరద్వాజ్ అన్నారు.అరవింద్ కేజ్రీవాల్ మెడికల్ బెయిల్ కోసం చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అరటిపండు, మామిడి పండ్లు, స్వీట్లు, ఆలూ పూరీ వంటివి తింటున్నారని ఇటీవల ఈడీ ఆరోపించింది. శుక్రవారం జరిగిన విచారణలో కేజ్రీవాల్ తరపున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ఈడీ చేసిన ఆరోపణలను ఖండించారు. బెయిల్ కోసం తమ నేతకు పక్షవాతం రావాలని తాము కోరుకుంటామా అని ప్రశ్నించారు.

అకాల వర్ష బాధిత రైతులను ఆదుకుంటాం

శాఖ మంత్రి అన్నారు. నారాయ ణపేట, కామారెడ్డి, నిజామాబాద్, నాగర్ కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక నివేదికలు అందాయని తెలిపారు. తాజాగా కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల ప్రభావం, సంభవించిన పంట నష్టంపై మంత్రి ఆరా తీశారు. దాదాపు 2200 ఎకరాల వరకు వరి, మొక్క జొన్న, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథ;మికంగా అంచనా వేశామని చెప్పారు.బీజేపీ బీఆర్ ఎస్‌తో ఒప్పందంతో కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నాయి పంట నష్టం సంభవించిన ప్రాంతాలను వెంటనే సందర్శించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పూర్తి స్థాయిలో పంట నష్టపోయిన రైతుల వివరాలు వెంటనే సేకరించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా వరి పంట కోతలు ఊపందుకున్న నేపథ్యంలో వచ్చే రెండు, మూడు వారాల పాటు అన్నదాతలు జాగ్రత్తగా ఉండాలని సూ చించారు. ఇలాంటి అకాల వర్షాలు సంభవించే సం దర్భంలో పంట నష్టం తగ్గించే విధంగా ముందుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కర్షకులకు సూచిం చాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.బీజేపీ బీఆర్ ఎస్‌లోపాయికారి ఒప్పందంతో కాంగ్రెస్?పై విమర్శలు చేస్తున్నాయి రాష్ట్రంలో కురిసిన అకాల వర్షం వల్ల పంట నష్టంపై అధికారులతో చర్చించాం. శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షం వల్ల పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించాం. రానున్న 3, 4 రోజులు కూడా వర్షాలు ఉన్నాయి. పంట కొనుగోలు కేంద్రాల్లో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులకు కావాల్సిన సౌకర్యాలు అందించాలని అధికారులకు తెలిపాం." వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం బస్తాలు, ఇతర పంటలు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఇందుకోసం రైతుల సౌకర్యార్థం ఇప్పటికే 2 లక్షలకు పైగా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.

త్వరలో అర్హులందరికీ రేషన్ కార్డులు

మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో కొత్త రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి ముఖ్యమైన ప్రకటన చేశారు. ఆ దిశగా కార్యాచరణ జరుగుతున్నట్లు తెలిపారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షల కుటుంబాలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను పొందడానికి తెల్ల రేషన్ కార్డే ప్రామాణికం కావడంతో.. జనం దృష్టంతా కొత్త రేషన్ కార్డుల జారీపై పడింది. అలాంటి వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక అప్డేట్ ఇచ్చారు .రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఎన్నికలకు ముందు ప్రకటించిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా.. ఇప్పటికే కొన్ని పథకాలను అమలులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిశాక మరికొన్ని హామీలను అమలు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. కొత్త రేషన్ కార్డుల పంపిణీపై ఇచ్చిన హామీపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక

ప్రకటన చేశారు.ఏం ప్రకటన చేశారంటే.. నూతన రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి మంత్రి పొన్నం చేసిన ఈ ప్రకటన శుభవార్తే అని చెప్పుకోవచ్చు. అతి త్వరలో కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. లోక్?సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే.. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే.. సీఎం రేవంత్?రెడ్డి కూడా కొత్తగా ఇచ్చే రేషన్ కార్డులకు సంబంధించి మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు గానూ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. మరోవైపు రేషన్ కార్డులు కలిగి ఉన్న వారికే సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలో రేషన్ కార్డు లేని వారంతా కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దాదాపు 20 లక్షల మంది కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.అయితే.. ఈ అప్లికేషన్స్ అన్నింటినీ మొదట స్క్రూటినీ చేసి.. ఆ తర్వాత ఫిజికల్ వెరిఫికేషన్ చేపట్టబోతున్నారని సమాచారం. ఈ వెరిఫికేషన్?లో అర్హులుగా తేలిన వారికి మాత్రమే కొత్త రేషన్ కార్డ్స్ జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్, రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షణలో ఈ ఫిల్టరింగ్ జరుగుతుందని సమాచారం. ఈ క్రమంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ప్రకటనతో రేషన్ కార్డు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది.

హైదరాబాద్‌లో జోరువాన

భారీ వర్షంతో చల్లబడిన నగరం.. నేడు పలు జిల్లాల్లో వానలు

హైదరాబాద్(జనంసాక్షి): కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ చల్లబడింది. శుక్రవారం సాయంత్రం నుంచి హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. శనివారం ఉదయం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఓ మోసతరు వర్షం కురిసింది. దాదాపు అరగంటపాటు అక్కడక్కడా పెద్ద జల్లులు పడ్డాయి. వారం రోజుల నుంచి చెబుతున్నట్టుగానే తెలంగాణలో ఉరుమురు మెరుపులతో కూడిన వర్షం కురుస్తూనే ఉంది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల వడగళ్ల వాన కూడా పడుతోంది. ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగర వాసులకు కాస్త ఊరట లభించించింది. నగరంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నది. రాజేంద్రనగర్, తుర్కయంజాల్, కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట,

సైదాబాద్, శంషాబాద్, ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపుర

హుజూరాబాద్, జమ్మికుంటలను ట్విన్ సిటీలుగా మారుస్తా

- హుజురాబాద్‌ను కలుపుతూ రైలు మార్గం ఏర్పాటు కూడా పూర్తి చేస్తా
- మరో అవకాశమిస్తే గతంలో కంటే మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

హుజూరాబాద్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : హుజూరాబాద్, జమ్మికుంటలను ట్విన్ సిటీలుగా మారుస్తానని బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్ ఎంపీగా మరోసారి అవకాశం ఇస్తే కరీంనగర్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. శనివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా హుజురాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలం సమస్యలపై ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల సమస్యలపై పార్లమెంటులో మాట్లాడి తెలంగాణ ఆత్మగౌరవ బావుటా ఎగురవేస్తానన్నారు. గతంలో ఎంపీగా అవకాశం కల్పించినప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చామన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని, హుజురాబాద్ నియోజకవర్గంలో ఉప్పల్ బ్రిడ్జితోపాటు బిజిగిరి షరీఫ్ బ్రిడ్జి కూడా పూర్తి చేశామ న్నారు. కరీంనగర్ రైల్వే మార్గానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామ న్నారు. కాజీపేట్, హ సన్‌పర్తి, హు జూరాబాద్ మీదుగా కరీంనగర్ కు కలిపే రైల్వే మార్గాన్ని కూడా ఏర్పాటు చేయమని అప్పుడే చెప్పామని దానిమీద కేంద్ర ప్రభుత్వం సుముఖముగా లేక పోవడంతో ఆగిపోయిందని ఎంపీగా గెలిచిన అనంతరం తప్పకుండా హుజురాబాద్‌కు రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. హుజురాబాద్, జమ్మికుంటలను ట్విన్ సిటీగా మారుస్తానని అన్నారు. కేంద్రం నుంచి హుజురాబాద్ నియోజకవర్గానికి రావలసిన నిధులను తప్పక తీసుకువస్తానని, హుజురాబాద్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి పని చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని ప్రజలు గుర్తించారని అన్నారు.

పార్లమెంటులో తెలంగాణ ప్రజల గొంతుకగా బోయినపల్లి వినోద్ కుమార్ ఉంటారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం మార్నింగ్ వాక్ లో భాగంగా హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల మైదానం ఆవరణలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా వినోద్ కుమార్ తెలంగాణ ఏర్పాటు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. గతంలో బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు

వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన అన్నారు. ఉప్పల్ బ్రిడ్జితోపాటు బిజిగిరి షరీఫ్ బ్రిడ్జి తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. కరీంనగర్ కి రైల్వే ఏర్పాట్లు కూడా కీలకపాత్ర పోషించారు అన్నారు. టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పురోగమనం వైపు అడుగులు వేస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనము వైపు పోతుందని అన్నారు. కరీంనగర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, బీఆర్ఎస్ హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రన్నింగ్ కామెంటరీ

రోజూ సాయంత్రానికి
చూసుకోండి లెక్క
ఎంతోకొంత తగ్గడం
పార్టీలు పక్కా

జంప్ జిలానీలు
ఎంత సేపు దూకడం
అధికారం ఎక్కడుంటే
అటువైపు పాకడం

- పీఎస్ రవీంద్ర

సరైన ఆధారాలు లేని రూ. 88,49,000 నగదు పట్టివేత

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20 (జనం సాక్షి) : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు , మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 88,49,000 రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాలు కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో కరీంనగర్ అశోక్ నగర్ కు చెందిన ఉప్పుల రాఘవ చారి (తండ్రి కుమారస్వామి), హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన సూరోజు రమేష్ (తండ్రి రాజా రత్నంల నుండి) 71,00,000 రూపాయలు పట్టుబడగా, కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ అశోక్ నగర్ కు చెందిన అంకిత్ తివారి (తండ్రి గజధర్ వయసు 20 సంవత్సరాలు) వద్ద నుండి 2,60,000 రూపాయలు పట్టుబడగా, గీతాభవన్ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ సుభాష్ నగర్ కు చెందిన దామెర అరుణ్ కుమార్ (తండ్రి బాలయ్య) నుండి 14,89,000 రూపాయలు పట్టుబడగా మొత్తం డబ్బును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని టౌన్ ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె.సరిలాల్, కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ పంచ న్యాయాలకు ప్రజల నుండి విశేష స్పందన

- ప్రజలు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారు
- సుడా చైర్మన్ , నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20 (జనం సాక్షి) : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని సుడా చైర్మన్ , నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ రోడ్డు లోని వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి గడప గడపకు పంచ న్యాయాలు కార్యక్రమం ద్వారా పాద యాత్ర చేసుకుంటూ పంచ న్యాయాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరచనున్న పంచ న్యాయాల పట్ల ప్రజలలో మంచి స్పందన వస్తోందని నరేందర్ రెడ్డి అన్నారు. పది సంవత్సరాల బిజేపి పాలన పై ప్రజలు విసుగు చెందారని బండి సంజయ్ కుమార్ గత అయిదేళ్లలో ఏమీ చేయని అసమర్థ ఎంపిగా మిగిలి పోయాడని ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతారని ప్రజలు అంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మునిగి పోయిన నావ అని బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే ఓటు వృధా అవుతుందన్న విషయం ప్రజలలో ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. కేంద్రంలో కూడా ప్రజా పాలన రావలసిన అవసరం ఉందని చెప్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేస్తూ మార్కెట్ రోడ్డు, ప్రధాన కూరగాయల మార్కెట్, గంజి రోడ్డు, అన్నపూర్ణ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భాద్యుడు దన్న సింగ్, అబ్దుల్ రహేమాన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎండి చాంద్, కుర్ర పోచయ్య, బత్తిని చంద్రయ్య, దండి రవీందర్, లాయక్, షబానా మహమ్మద్, పెద్దిగారి తిరుపతి, అస్తపురం రమేష్, బషీర్, భారీ, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతిరెడ్డి, మహాలక్ష్మి, తిరుమల, పద్మ, సలిమొద్దున్, ఆమెర్, షేహెన్షా, మోసర్ల రాంరెడ్డి, శ్రీరాముల రమేష్, సతీష్ రావు, దీకొండ శేఖర్, కిరణ్ రెడ్డి, ఇమ్రాన్, ఆశ్రఫ్, ఖలీల్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 3వ రోజు 6 నామినేషన్లు దాఖలు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 20(జనం సాక్షి) : పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గానికి సంబంధించి మూడవ రోజైన శనివారం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మహమ్మద్ సలీం రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ , స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, స్వతంత్ర అభ్యర్థిగా ఇసరి సూర్యప్రకాష్ రెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా తోట్ల రాఘవేందర్, స్వతంత్ర అభ్యర్థిగా అంజనేయులు, నీరటి, ప్రజా వెలుగు పార్టీ అభ్యర్థిగా టి.దుర్గ ప్రసాద్ లు ఒక్కొ సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేశారని ఆర్వో వివరించారు. కాగా, మొదటి, రెండవ, మూడవ రోజు కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం పదకొండు మంది అభ్యర్థులు పన్నెండు నామినేషన్లు దాఖలు చేశారని ఆర్వో వెల్లడించారు.

బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

- వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్

చిట్యాల, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమని వరంగల్ ఎంపీగా ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే అందరికీ అండగా ఉండడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని జూకల్ గ్రామం నుండి మండల కేంద్రం వరకు మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైకు ర్యాలీలో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చూసి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి మళ్ళీ నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉన్నదని ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మార్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్ రావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు రావు పద్మ ,గంట రవి, పార్లమెంటరీ ప్రబారి మురళీధర్, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20 (జనం సాక్షి) : కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇందులో కరీంనగర్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎండీ జమీలొద్దీన్ పాల్గొన్నారు.

దేశాన్ని రక్షించేటోడు మోడీ

- పిలిస్తే పలికేటోడు బండి
- బీజేపీకి ఓటేద్దాం.. భవిష్యత్తుకు బాటలేద్దాం..
- బండి సంజయ్ ను గెలుపు కోసం రిటైర్డ్ ఉద్యోగుల ప్రచారం.
- రిటైర్డ్ ఉద్యోగులు రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన బండి

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20 (జనం సాక్షి) : దేశాన్ని రక్షించేటోడు మోడీ, పిలిస్తే పలికేటోడు బండి, బీజేపీని గెలిపిద్దామని, భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం అంటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రిటైర్డ్ ఉద్యోగులు వినూత్న రీతిలో ప్రచారం ప్రారంభించారు. దేశానికి నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి, దేశ ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ చేసిన అభివృద్ధితోపాటు ప్రజల పక్షాన చేసిన పోరాటాలతో రిటైర్డు ఉద్యోగులు కరపత్రం రూపొందించారు. శనివారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉపాధ్యాయుడు ఎడమ సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ లాల మురళి తదితరులు పాల్గొన్నారు. బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం నుండి 12 వేల కోట్ల రూపాయలకుపైగా నిధులు తీసుకొచ్చారని, శాతవాహన యూనివర్శిటీకి 12 బి, ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హోదా తీసుకొచ్చిన ఘనత కూడా బండి సంజయ్ దే అని కోవిడ్ మహమ్మారి సమయంలో బయటకు అడుగు పెట్టడానికి కూడా లీడర్లు భయపడితే ఆసుపత్రులకు వెళ్లి కరోనా రోగులను పరామర్శించారని, వైద్యులకు, సిబ్బందికి భరోసా ఇచ్చిన ధైర్యవంతుడు బండి సంజయ్ అని మన ఓటుతో ఎంపీగా ఎన్నుకుంటే ఆ ఓటుకే విలువ తెచ్చిన నాయకుడు బండి సంజయ్ అని పేర్కొన్నారు. దాడులు చేసినా భయపడకుండా కేసీఆర్ గడీల పాలనపై గళమెత్తిన ధీరుడు బండి సంజయ్ మన కరీంనగర్ గడ్డపై పుట్టిన బిడ్డ కావడం మనందరికీ గర్వ కారణమని, పిలిస్తే పలికేటోడు, ఆపదొస్తే ఆదుకునేటోడు, కష్టమొస్తే అండగా ఉండేటోడు, పోరాటమే ఊపిరిగా బతుకుతున్నోడు హిందూ ధర్మరక్షణ కోసం ముందుండి పోరాటం చేసేటోడు బండి సంజయ్ అని, దేశాన్ని రక్షించేటోడు, భరత మాతను విశ్వగురు స్థానంలో నిలబెట్టేటోడు మోడీ అని బీజేపీకి ఓటే వేయడం ద్వారా ముచ్చటగా మూడోసారి ప్రధానిగా ఎన్నుకునే మహత్తర అవకాశాన్ని ఉపయోగిం చుకుందామని అన్నారు.

అందరినోటా ఆ నామమే!

సౌమ్యత, వినయత ఆయనకు సహజ ఆభరణాలు

- ఏ పార్టీలో ఉన్నా అందర్నీ కలుపుకుపోయే వ్యక్తిత్వం
- కక్ష సాధింపు రాజకీయాలకు మొదట్నుంచీ దూరం
- అందుకే అందరివాడు 'నామా'కు ఎన్నికల వేళ పెరుగుతున్న ఆదరణ

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి) : ఆయన రాత్రికి రాత్రే లీడర్ కాలేదు.. రాత్రీ పగలూ మట్టిలో పని చేసి ఎన్నో కష్టాల తర్వాత మకుటాన్ని ధరించారు. 'పదవి' ఆయనకు కనిపించే మకుటమైతే సౌమ్యత, వినయత ఆయనలో ఒదిగి ఉండే కనిపించని సహజ ఆభరణాలు. ఆయనే ఖమ్మం ఎంపీ, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు. తెలుగుదేశం పార్టీలో రాజకీయంగా పురుడుపోసుకుని బీఆర్ఎస్‌లో తిరుగులేని నేతగా ఎదిగారాయన. అందర్నీ కలుపుకుపోయే గొప్ప వ్యక్తిత్వంతో రాజకీయాల్లో మచ్చలేని నేతగా రాణిస్తూ వస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీ లోక్ సభాపక్ష నేతగా ఆ పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరించే ఏకైక నేత నామ నాగేశ్వరరావు. మన రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు మోక్షం కలిగించే విషయంలో చట్ట సభలో తెలంగాణ తరపున బలమైన వాదాన్ని వినిపించారు. పార్లమెంట్ సమావేశాలకు 94 శాతం హాజరుతో ఆయన సరికొత్త రికార్డునే సృష్టించారు. ఇది ఆయన నిబద్ధతకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

వ్యక్తిత్వమే ఆయనకు శ్రీరామ రక్ష

వినయం ఆభరణంగా కనిపించే నామ నాగేశ్వరరావు రాజకీయాల్లో కీలక దశకు చేరుకున్నప్పటికీ ఎన్నడూ అహంభావాన్ని ప్రదర్శించలేదు. పార్టీలో తనతోటి నాయకులు, కార్యకర్తలతో నిత్యం కలివిడిగానే మెలిగారు తప్ప ఏనాడూ ఎవరిపై కక్ష సాధింపులకు పాల్పడలేదు. సొంత పార్టీలో కుంపట్లను సైతం ఎంతో ఓర్పుగా భరించారు. నష్టాల్లో ఉన్న రాజేశ్వరపురం షుగర్ ఫ్యాక్టరీ ని కొనుగోలు చేసి రెండు దశాబ్దాలుగా పాలేరు ప్రాంత రైతులను ఆదుకుంటున్నాడు.. పైగా నామ ముత్తయ్య ట్రస్ట్ సౌజన్యంతో తన వద్దకు వచ్చిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటూ అందరివాడిగా మారారు. తల్లితండ్రులను అమితంగా ఇష్టపడే నామా సోదరులు వారి పేరిట అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.. నామా ఏ పార్టీ లో ఉన్నా అన్ని పార్టీల్లోను ఆయనకు అభిమానులున్నారు. అందుకే పార్టీలో ఆయనంటే ఒక మార్క్, ఆయనంటే ఒక బ్రాండ్ గా కనిపిస్తారు.

ఎన్నికల వేళ అనూహ్య ఆదరణ..

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆయన అభ్యర్థిత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ అందరి కంటే ముందుగానే ప్రకటించడం నామాకు కలిసి వచ్చే అంశంగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ నేటి వరకు అభ్యర్థిని ప్రకటించకపోవడం నామాకు మరింతగా కలిసి వచ్చే అంశం అయింది. ప్రత్యర్థి పార్టీల మైనస్‌లు నామకు అనుకూలంగా మారుతున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
21 ఏప్రిల్ 2024

మహమ్మద్ ఇక్బాల్ సాహితీ ప్రస్థానం

మహ్మద్ ఇక్బాల్, 20వ శతాబ్దపు ప్రముఖ ఉర్దూ కవి, తత్వవేత్త, రాజకీయ నాయకుడు. "అల్లాహ్ ఖాండి" (దేవుని దయతో) అనే కలం పేరుతో పేరుగాంచిన ఇక్బాల్, భారతదేశంలోని పాకిస్తాన్ ఏర్పాటుకు ముందు ముస్లిం జాతీయవాద ఉద్యమానికి ప్రముఖ స్వరంగా నిలిచాడు. అఖండ భారతావని తెల్లదొరల పాలనలో ఉన్నప్పుడు దేశాన్ని దేశంలో ఉన్న ప్రజలను చైతన్య పరచుటలో ప్రముఖ పాత్ర వహించిన కవి పండితుడు తతవేత్త మహమ్మద్ ఇక్బాల్. నాటి భారత జాతీయ వాద ఉద్యమంలో కీలక పాత్ర వహించి దేశ ప్రజలలో దేశభక్తిని నింపే విధంగా తనదైన శైలిలో మహమ్మద్ ఇక్బాల్ సారే జహాసే అచ్ఛా హిందుస్థాన్ హమారా మంచు దేశభక్తిని నాదంతో తనదైన శైలిలో సాహిత్యాన్ని కవిత్వాన్ని అందించిన కవి మహమ్మద్ ఇక్బాల్.1877 నవంబర్ 9న సియాల్‌కోట్, బ్రిటిష్ భారతదేశంలో జన్మించిన ఇక్బాల్ లాహోర్ లోని గవర్నమెంట్ కళాశాలలో చదువుకున్నారు. ఆ తర్వాత లండన్ లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుండి తత్వశాస్త్రంలో డిగ్రీ పొందాడు. తన తరువాతి చదువుల కోసం జర్మనీకి వెళ్లి, హైడెల్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నాడు.

సాహిత్య ప్రస్థానం: ఇక్బాల్ ఉర్దూ, పర్షియన్, భాషలలో రచనలు చేశారు ఆయన రచనలలో కవితలు, తత్వశాస్త్ర గ్రంథాలు, రాజకీయ ప్రసంగాలు ఉన్నాయి. ఇక్బాల్ తన సాహిత్య జీవితాన్ని ఉర్దూ కవితలతో ప్రారంభించాడు. "బాంగ్-ఏ-దరీ" నది గీతం 1924, సంవత్సరంలో ప్రచురించబడిన ఈ కవితా సంపుటి ఇగ్బాల్ యొక్క అత్యంత ప్రసిద్ధి రచనల్లో ఒకటి ఇందులో భారతదేశం ముస్లిం సమాజం యొక్క భవిష్యత్తు గురించి ఆయన ఆలోచనలు ఉన్నాయి. "బాల్- ఏ జిబ్రిల్'1935 సంవత్సరంలో ప్రచురించారు. 'బర్గియాట్' (సందేశాలు) వంటి ప్రసిద్ధ కవితా సంపుటాలను రచించాడు. తన కవితల్లో, ఆధ్యాత్మికత, రాజకీయాలు, సామాజిక విమర్శలతోపాటు భారతదేశంలోని ముస్లింల పరిస్థితుల గురించి ప్రస్తావించాడు. ఇక్బాల్ కవితలు శక్తివంతమైన భావోద్వేగాలకు, ఊహాత్మక భాషకు, లోతైన తాత్విక ఆలోచనలకు ప్రసిద్ధి చెందాయి. స్వీయ అభివృద్ధి సామాజిక న్యాయం రాజకీయ స్వేచ్ఛ ఆధ్యాత్మికత వంటి అనేక అంశాలను తన రచనలలో పొందుపరిచారు.

తత్వవేత్తగా మహమ్మద్ ఇక్బాల్ :ఇక్బాల్ ఒక ప్రముఖ తత్వవేత్త కూడా. ఇక్బాల్ రచనలలో ఆధునిక పాశ్చాత్య సాంస్కృతిక స్వతంత్ర సామాజిక న్యాయం వంటి అంశాలపై తన ఆలోచనలను వ్యక్తపరిచారు. భారతదేశంలో ఒక ముస్లిం రాజ్యం ఏర్పాటుకు మద్దతు ఇచ్చారు."ఖుదీ" (స్వీయం) అనే భావనపై ఆయన రచించిన రచనలు చాలా ప్రాచుర్యం పొందాయి. "పాకిస్తాన్" అనే పదాన్ని మొదటగా ఉపయోగించిన వ్యక్తిగా కూడా ఇక్బాల్ గుర్తుంచుకోబడ్డాడు.

రాజకీయ నాయకుడుగా మహమ్మద్ ఇక్బాల్ : ఒక కవి, తత్వవేత్తగా పాటు, ఇక్బాల్ ఒక ముఖ్యమైన రాజకీయ నాయకుడు కూడా. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన, భారతదేశంలోని ముస్లింలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలనే ఆలోచనకు మద్దతు ఇచ్చాడు. నాటి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సభ్యుడుగా ఉన్నారు. హిందూ ముస్లిం ఐక్యతకు సహకరించిన వ్యక్తి.1938 ఏప్రిల్ 21న లాహోర్, బ్రిటిష్ భారతదేశంలో ఇక్బాల్ మరణించాడు. మహ్మద్ ఇక్బాల్ భారతదేశం, పాకిస్తాన్లలో ఒక ప్రముఖ వ్యక్తిగా గుర్తుంచుకోబడ్డాడు. ఆయన సాహిత్యం, తత్వశాస్త్రం, రాజకీయ భావజాలం ఈ రోజుకీ ప్రజలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి.మహ్మద్ ఇక్బాల్ ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. కవి, తత్వవేత్త, రాజకీయ నాయకుడిగా ఆయన భారతదేశ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి, అతని సాహిత్యం, తత్వశాస్త్రం ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. భారతదేశ ఉపఖండంలోని ముస్లింల గుర్తింపు మరియు చరిత్రను అర్థం చేసుకోవడానికి మహమ్మద్ ఇక్బాల్ రచనలు అవసరం ఆవశ్యకత ఉంది.

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

దేశాన్ని కాపాడుకుందాం!

దేశాన్ని కాపాడు కుందాం! ఎస్ భారతదేశం ను రక్షించు కుందాం! రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదం లో ఉంది. దేశం ఆర్థిక పరిస్థితి ప్రమాదపు అంచుల్లోకి వెళ్ళింది. హిందూ, ముస్లిం, సిక్కు ఈసాయిల ఐక్యత కు ప్రతీక అయిన దేశం ఆత్మ ను దెబ్బ తీసే వారికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నం అయ్యింది.ఇప్పుడు కాకుంటే, మరెప్పటికీ సాధ్యం కాదు! ఇవ్వాల దేశం ను ఈ పది ఏండ్ల కాలంలో ఎలా దివాళా తీశారో చూడండి!

గతంలో ఏదో ఒక పనిచేసైనా, కాస్తో, కూస్తో,ఉన్నదాంట్లో పొదుపు చేసుకునే కుటుంబాలు ఉండేవి. మొదటి సారి పెద్ద నోట్ల ను రద్దు చేసి,నల్ల ధనం పుష్టిగా ఉన్న కార్పొరేట్ లకు మేలు చేసారు. చిన్న, మధ్యతరగతి వ్యాపారాలు, కాస్తో, కూస్తో పొదుపు చేసుకున్న కుటుంబాలు సర్వం కోల్పోయే పరిస్థితి వచ్చింది. అది వెరసి,ఇపుడు కుటుంబం గడవటానికే అప్పులకోసం వెంపర్లాట తప్పటంలేదు.పదేండ్ల మోడీపాలనలో పేదలు మరింతలవుతుంటే..పెద్దలు మాత్రం శత కోటీశ్వరులైపోతున్నారు. చదువుకుని డిగ్రీలు చేతపట్టుకుని%%ఉద్యోగం లభించక నిరుద్యోగం పెరిగిపోతోంది. ఏటా రెండుకోట్లమందికి ఉద్యోగాలిస్తామని ప్రకటించి..దశాబ్దం అయినా దిక్కులేదు. ఉపాది, లేక, కాలే కడుపులకు గంజి కూడా దోరక్క జనం గగ్గోలు పెడుతున్నారు. మరోవైపు దేశంలో ఉన్న పేదలు మధ్యతరగతికి చేరుకుంటున్నారని బీజేపీ సర్కార్ అంటోంది. గరీబోళ్లకు ఇచ్చే సబ్సిడీలకు ఎగనామం పెట్టడానికి చర్యలు తీసుకుంటూనే..ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకోవటానికి 81 కోట్లమంది పేదలకు ఉచితబియ్యం అందిస్తామంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో తాజా నివేదికలు ఆర్థికవ్యవస్థ ముఖచిత్రాన్ని కండ్లకు కట్టినట్టు చూపుతున్నాయి.

బీజేపీ ప్రభుత్వం విచ్చలవిడి విధానాల వల్ల ఇప్పటికే దేశం అప్పుల భారం 160 లక్షల కోట్లు దాటింది.ఉద్యోగుల, కష్టపడి పని చేసే వారి నిజ వేతనం పడి పోయింది.ప్రజల ఆదాయాలు పడిపోవడం.. అప్పుల భారం పెరగడంతో దేశంలో ఆర్థిక సంక్షోభం వచ్చే పరిస్థితి ఉన్నది. ఎంత నిజాన్ని దాచినా, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా జరిగిన అతిపెద్ద స్కాం సుప్రీం కోర్ట్ వల్ల బయట పడినట్లు, అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి.ఈడీ, ఐటి, సిబిఐ లాంటి ఏజెన్సీ లను తమ చేతిలో కీలు బొమ్మ చేసి ఉపయోగించుకుంటున్న తీరు సీఎం లను సైతం జైల్లో పెట్టి వేదిస్తున్న తీరు ను దేశం చూస్తున్నది!ఎంత జాతీయ మీడియా ప్రభుత్వం ఒడిలో మీడియాగా మారినా, మోడీ, మోడీ, మోడీ అబ్కి బార్ చార్ సవ్ పార్ అని పీఎం మాటలో మాట కలిపి అరుస్తున్నా, ఇప్పుడు ఆ సీన్ లేదని స్పష్టంగా గా పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఒక విధానం లేని ప్రభుత్వం!

బీజేపీ ప్రభుత్వ విధానాలతో ప్రజల పొదుపు సామర్థ్యం దాదాపు ఐదు దశాబ్దాల కనిష్టానికి పడిపోయింది. ఉద్యోగాల్లేవ్, ఉపాధి కరువవటంతో..ఆదాయాలు, పొదుపు తగ్గింది. రుణాల భారం పెరగడంతో భారత కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయింది. 2023 డిసెంబర్ ముగింపు నాటికి స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో కుటుంబాల అప్పు స్థాయి 40 శాతానికి చేరింది. మరోవైపు పొదుపు సామర్థ్యం జీడీపీలో 5 శాతానికి దిగజారి.. అతి కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సెప్టెంబర్ 2023 అంచనా ప్రకారం.. 2022-23లో కుటుంబాల నికర విత్త పొదుపు స్థాయి జీడీపీలో 5.1 శాతానికి పడిపోయింది. ఇది 47 ఏండ్ల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. దీన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఖండించడం మరింత విమర్శలకు దారి తీసింది

తగ్గిన కుటుంబాల ఆస్తులు!

నివాసాలు, వాహనాలు వంటి ఆస్తులను కొనుగోలు చేయడానికి రుణాలు తీసుకోవడం వల్ల కుటుంబాలు గతంలో కంటే తక్కువ నిజ ఆస్తులను కలిగి ఉన్నాయని ఆర్థిక శాఖ పేర్కొంది. ఇది సంక్షోభం కాదని, భవిష్యత్‌పై విశ్వాసమని చెప్పినా నమ్మే వారెవరూ లేకపోవడం గమనార్హం. ఈ ఏడాది 2024 ఫిబ్రవరిలోనూ ప్రకటించిన 2022-23 జాతీయాదాయం సవరించిన అంచనాల్లో.. కుటుంబాల పొదుపు స్థాయి జీడీపీలో 5.3 శాతానికి తగ్గి.. 47 ఏండ్ల కనిష్ట స్థాయికి దిగజారింది. మరోవైపు కుటుంబాల అప్పులు జీడీపీలో 38 శాతానికి ఎగిశాయి. 2020-21లో ఇది రికార్డ్ స్థాయిలో 39.1 శాతంగా ఉంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలకు సంకేతం. మోతిలాల్ ఓస్వాల్ రిపోర్ట్ ప్రకారం.. 2022-23లో ప్రధానంగా ఆదాయాల వృద్ధిలో బలహీనతలు కుటుంబాల పొదుపు శక్తిని దెబ్బతీశాయి. అదే విధంగా వినియోగ వ్యయాలు, భౌతిక పొదుపు పెరుగుదల సేవింగ్స్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. 2023-24లోనూ ప్రయివేటు వినిమయం, కుటుంబాల పెట్టుబడుల్లో వృద్ధి బలహీనంగా కనబడింది. కుటుంబాల వార్షిక అప్పులు 5.8 శాతానికి ఎగిసే అవకాశం ఉందని మోతిలాల్ ఓస్వాల్ పరిశోధకులు అంచనా వేశారు. ఇది స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అత్యధికంగా నమోదు కానుందన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ అప్పులూ అమాంతం పెరిగిన విషయం తెలిసిందే. వాటి చెల్లింపులకు ప్రజలపై అనేక భారాలు మోపడం, ధరలు పెంచడం, నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగిపోవడం, ప్రజల ఆదాయాలు పడిపోవడం తదితర అంశాలు కుటుంబాలను అప్పుల పాలు చేస్తున్నాయని ఈ నివేదిక చెబుతోంది.

వ్యక్తిగత రుణాలతో ఆగం!

పర్సనల్ లోన్ లతో జనం ఆగం అయిపోతున్నారు. పీఎం మోడీ అన్నట్లు పకోడీల దుకాణం పెట్టుకున్నా నష్టాలే దాపురిస్తున్నాయి. గుదిబండగా వ్యక్తిగత రుణాలు..అయిపోయాయి. అవసరాల కోసం తీసుకుంటున్న వ్యక్తిగత రుణాలు కుటుంబాలకు కష్టం గా మారుతున్నాయి. డిసెంబర్ 2023 నాటికి కుటుంబాల అప్పులు జీడీపీలో 40 శాతానికి పెరిగి కొత్త గరిష్ట స్థాయికి చేరుకునే సూచనలు కనిపిస్తున్నాయి. బ్యాంకుల డేటా ఆధారంగా అన్‌సెక్యూర్డ్ వ్యక్తిగత రుణాలు వేగంగా పెరిగి కుటుంబాల అప్పులను మరింత పెంచనున్నాయి. ఆ తర్వాత సురక్షిత రుణాలు, వ్యవసాయ రుణాలు, వ్యాపార రుణాలు వేగంగా పెరుగుతాయి.

అప్పుల్లో రైతులు!

ఇద్దరిలో ఒక రైతు కనీసం రెండు నుంచి 5 లక్షల రూపాయల అప్పుల్లో ఉన్నాడు.కార్పొరేట్ లకు 16 లక్షల కోట్లు మాఫీ చేసిన ప్రభుత్వం, రైతు ఋణ మాఫీ వైపు కనీసం చూడలేదు. రైతు ఆదాయం 2022 లో డబుల్ చేస్తామని అన్నారు. యావరిజీగా రైతు ఆదాయం తగ్గి రోజుకు 27 రూపాయలు అయ్యింది. ఎమ్మెస్పి లేదు. పండించిన పంటకు కనీసం గిట్టుబాటు లేకుంటే రైతు ఎలా గట్టెక్కుతాడు. దేశానికీ బుక్కెడు బువ్వ పెడుతున్న రైతుల ఆత్మ హత్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు నిరుద్యోగుల ఆత్మహత్య లు కొనసాగుతున్నాయి.

ముగ్గురిలో ఒకరు నిరుద్యోగి!

ముగ్గురు యువకుల్లో ఇద్దరి కి ఉద్యోగం లేదు. ఉద్యోగం ఉన్న వారికి చాలా తక్కువ జీతం ఉన్నవారే ఎక్కువ ఉన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారం లోకి వచ్చి పది ఏండ్లు పాలించిన బీజేపీ, పీఎం మోడీ కనీసం ఆయన పది ఏండ్ల పాలనలో ఎనిమిది లక్షల కేంద్ర ఉద్యాగాలు ఇచ్చిన దాఖలా లేదు. నిత్యవసరాల ధరలు భారీగా పెరిగి కోట్ల కుటుంబాలు ఆగమాగంఅయిపోయాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఇప్పుడు మొత్తం కుల మతాల రాజకీయం చేస్తూ, విపక్షాలను హిందూ ధర్మం, వ్యతిరేకులుగా ప్రచారం చేస్తూ ఓట్లు పొందే ప్రయత్నం ను చేస్తూనే ఉన్నారు. మొదటి విడతగా ఈ నెల 19 న జరిగిన 102 సీట్లలో పోలింగ్ కు ముందు పీఎం మోడీ ఇదే ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూ టమి మ్యాను ఫాస్టో మీద ఇప్పుడు దేశ ప్రజలకు నమ్మకం కుదరడం మరింత పీఎం మోడీకి మింగుడు పడని విషయం అయిపోయింది.వారి మ్యానుఫాస్టో లో ఏమి లేక పోగా, పస ఉన్న కాంగ్రెస్ మ్యాను ఫాస్టో జోలికి వెళ్లకుండా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మీద అబద్దాలు ప్రచారం చేస్తున్నారు.

2019కి భిన్నంగా!

గతంలో 2019 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఈనెల19 న జరిగిన 102 పార్లమెంట్ స్థానాల ఎన్నికల్లో 40 బీజేపీ కైవసం చేసుకోగా ప్రస్తుతం అందులో 16 నుంచి 18 దాకా తగ్గి 22 వరకు మాత్రమే బీజేపీ కి వచ్చే పరిస్థితి ఉన్నది. తమిళనాడు లో 2019 పరిస్థితే పునావృతం అయ్యో టట్లు శుక్రవారం పోలింగ్ సరళి కనిపించింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక లలో బీజేపీ పరిస్థితి మరింత వీక్ గా ఉన్నది. దేశం లోని యువత, ఉపాధి హామీ ఫోర్స్, రైతులు, మహిళ లు, ఉద్యోగులు, ముఖ్యంగా మైనారిటీలు, దళితు లు, ఆదివాసీలు, బిసి లలో ఆర్థికంగా చితికి పోయిన వర్గాలు వన్ సైడెడ్ గా బీజేపీ కి వ్యతిరేకంగా ఓటు వేసే పరిస్థితి స్పష్టంగా ఉంది. అది ఈనెల 19న జరిగిన మొదటి విడత పోలింగ్ లో స్పష్టంగా కనిపించింది.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మూసివేత దిశగా పైపుల పరిశ్రమ!

తెలంగాణలో మొత్తం ఎస్ డబ్ల్యూ జి (విట్రిఫైడ్ క్లే) పైప్ పరిశ్రమ మూసివేత దిశన పయనిస్తున్నది. తమ గోడును ప్రస్తుతం తెలంగాణ సీఎం కు వాటి యజమానులు విజ్ఞప్తి చేస్తున్నారు. వందల మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ పరిశ్రమలను కాపాడాలని కోరుతున్నారు. ఎస్ డబుల్యూ జి (డ్రెయినేజీ) లేదా విట్రిఫైడ్ క్లే పైప్లను తయారు చేసే సుమారు 36 ఎస్ఎస్ఐ యూనిట్లు తెలంగాణలో ఉన్నాయి, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ. ఈ పైపులు మురుగునీటిని తీసుకెళ్లడానికి ఉపయోగిస్తారు. ప్లాస్టిక్ పైపుల వాడకంతో ఎస్ఓబ్ల్యూజీ పైపులకు రోజురోజుకు డిమాండ్ తగ్గుముఖం పట్టడంతో ఈ యూనిట్లన్నీ మృత్యువు అంచున ఉన్నాయి.

ఎస్ డబ్ల్యుజి (విట్రిఫైడ్ క్లే) పైపులు తెల్లటి బంకమట్టి నుండి దాదాపు 65% సిలికా, 25% అల్యూమినాతో తయారు చేయబడతాయి. ఈ బంకమట్టిని మెత్తగా పొడి చేసి తడి ముద్దలుగా తయారు చేస్తారు. వీటిని వివిధ పరిమాణాల పైపులను తయారు చేసే యంత్రాలకు నొక్కుతారు. నీడలో ఎండబెట్టిన తరువాత, ఈ పైపులను 1000 నుండి 1050 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద కిలాన్లలో కాల్చడం వల్ల మట్టి విట్రిఫై చేయబడి రాళ్లలా మారుతుంది. ఎస్ డబ్ల్యూ జి పైపులు ఎటువంటి రసాయనాలు లేకుండా పూర్తిగా పర్యావరణ అనుకూల మైనవి. తయారీలో ఉపయోగించ బడతాయి. మలం లేదా ఆల్కలీన్ మరియు తినివేయు. ఎస్ డబుల్యూ జి పైపులు రసాయనాల నుండి తుప్పు పట్టడానికి నిరోధకతను కలిగి ఉంటాయి. అమెరికాకు చెందిన నేషనల్ క్లే ఫైప్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అమెరికా తన అధ్యయనంలో 100 సంవత్సరాల వయస్సు గలది, మట్టి పైపు అత్యంత పర్యావరణ అనుకూలమైనది. శక్తి- సమర్థవంతమైన, పునర్వినియో గపరచదగినది, ఖర్చు కూడ తక్కువ మరియు 100 సంవత్సరాల కంటే ఎక్కువ జీవితాన్ని కలిగి ఉంది. ఇప్పటికీ 8 లక్షల కిలోమీటర్లు ఉన్నాయి. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో క్లే పైపుల లైన్ ఇప్పటికీ సమర్థవంతంగా పని చేస్తోంది. క్షీణిస్తున్న జీవావరణ శాస్త్రం మరియు ప్రపంచ హెచ్చరికల గురించి ప్రపంచం మొత్తం ఆందోళన చెందుతోంది. ఎస్ డబుల్యూ జి మట్టి పైపులుగా 100% పర్యావరణ అనుకూలమైనవి. పర్యావరణ ఆరోగ్యానికి శత్రువులు అని తెలిసిన ప్లాస్టిక్ పైపులకు బదులుగా ఎస్ డబుల్యూ జి మట్టి పైపుల పరిశ్రమను మనం ప్రోత్సహించాలి. ఎస్ డబుల్యూ జి పైపులు చిన్న తరహా పరిశ్రమలలో తయారు చేయబడతాయి మరియు 4,000 మంది ప్రత్యక్ష ఉద్యోగులు మరియు అనేక మంది పరోక్ష ఉద్యోగులతో శ్రమతో కూడుకున్నవి. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్‌డబ్ల్యూజి పైపుల పరిశ్రమలు సంవత్సరానికి 10 కోట్ల రూపాయల జి ఎస్టీ ని చెల్లిస్తున్నాయి. ఇప్పుడు మేము అన్ని జిహెచ్ఎంసి, హెచ్ఎండబుల్యూ ఎస్ఎస్ఈబి గ్రామపంచాయతీలు, డిటిపీసీ లేఅవుట్లలో ఎస్ డ బుల్యూ జి పైపులను మాత్రమే ఉపయోగించమని ఆదేశించాలని మీ గౌరవాన్ని అభ్యర్థిస్తున్నాం. ఈ సూచన తెలంగాణలో ఎస్ డబుల్యూ జి పైపుల పరిశ్రమను కాపాడుతుందని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం.

పి.వరప్రసాద్‌రావు
పైపుల పరిశ్రమ సంఘం
అధ్యక్షులు

ఓట్ల కాలం ప్రగతికి దారి 'దీపం' కావాలి

ఐదేళ్లకోసారి ఓటు వేసే కాలం..
ప్రభుత్వాలను నిర్మించే కాలం..
జాతి తల రాతను మార్చే కాలం
దేశ ఐక్యత భద్రత సుస్థిరత సంక్షేమం
స్వావలంబన సమగ్రత సార్వభౌమత్వ
రక్షకులకు ఓటు వేసే కాలం
రాజకీయ పార్టీల విచిత్ర వేషధారణ నాటకాల
కాలం
ఆయారం గయారం జంప్ జిలానీలకు చరమ
గీతం పాడే కాలం
ఊచితాల ఊహల్లో ఓటరును ఊరడించే
కాలం
గ్యారంటీల నినాదాలతో ఓటర్లకు గాలం వేసే
కాలం
స్కీముల స్కాముల దోపిడీ దొంగల పీడనకు
విముక్తి పలికే కాలం
సారా చీరల పంపిణీ కాలం మాయా
మాటల మాంత్రికుల కాలం
చుక్క బొక్క బీరు బిర్యానీకి
లొంగి పోయే కాలం
మనీ మద్యం ఏరులై పారే
కాలం
ఊసర వెల్లుల్లాగ రంగులు
మార్చిన పార్టీ ఫిరాయింపు
దారులకు బుద్ధి చెప్పే కాలం
బూతు మాటలు పలికిన
నాయకులకు పోలింగ్ బూతులోనే ఓటుతో
బుద్ధి చెప్పే కాలం
చట్టం చేయని పని ఓటర్లు చేసే కాలం
ఓటుతో నేర చరితులను అడ్డుకునే కాలం
అక్రమార్కులను అడ్డుకొని
అభివృద్ధి ప్రగతి శీలురను ఎన్నుకునే కాలం
ఉచితాలకు వివిధ ప్రలోభాలకు లొంగకుండా
ఉత్తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే కాలం
ఓటుతో అవినీతి అంతానికి బాటేయి
ప్రజాస్వామ్యానికి పీటెయ్యి
ఓటు వజ్రాయుధం
ఓటును అంగట్లో అమ్ముకోకు
జాతి తలరాతను మార్చేది ఓట్ల కాలమే
ఓటరు దేవుల్లే పార్టీల గెలుపు ఓటములు
నిర్ణయించే శక్తి
ఓటరు తెలివితో ఓటు వేయాలి
ఎన్నికల హామీలను అమలు చేయని
నాయకుల పై వేటు వేయాలి
ఓటు ప్రగతికి దారి దీపం
కావాలి

నేదునూరి కనకయ్య
ఫ్రీలాన్స్ రచయిత సామాజిక
ఆర్థిక విశ్లేషకులు
9440245771

బైండోవర్ మీద అవగాహన ముఖ్యం

బైండోవర్.. ఈ పదం ఎన్నికల సమయం లో మాత్రమే ప్రాచుర్యం లో వుంటుంది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యం లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికను విజయవంతంగా పూర్తి చేయడమే లక్ష్యంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అంతా అప్రమత్తంగా వున్నారు.ఈ క్రమం లో పలువురు బైండోవర్ చేస్తున్నారు.దీని అర్థం ఇచ్చిన మాట కు కట్టుబడి ఉంటామని, ఒప్పందం చేసుకోవడమే ఈ బైండోవర్.గతం లో ఎన్నికల సమయం లో గొడవలకు కారణ మయిన వారు,అల్లర్లు సృష్టించే వారు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు,గుడంబా,అక్రమ మద్యం అమ్మకం ,వివిధ రకాల నేరాలకు పాల్పడిన వారు,రౌడీ షీటర్ లు ను గుర్తించి వారిని ఆయా తహశీల్దార్ ఎదుట హాజరు పరుస్తారు.అక్కడ బాండ్ పేపర్ లో పేర్కొన్న విధంగా నిర్దేశిత గడువులోగా ఎలాంటి తప్పులు చేయనని, సత్ప్రవర్తతో వుంటానని ,తప్పు చేస్తే శిక్షారహుడని అవుతానని అంగీకారం చేస్తూ స్వ దస్తూరితో తహశీల్దార్ కి అందించాలి.కేవలం ఎన్నికల సమయం కాదు ఎప్పుడైనా ఇలా చేయవచ్చు.

బైండోవర్ సమయం లో ఇచ్చిన మాటను అతిక్రమించడమే బౌండ్ డౌన్. వ్యక్తిగతం గా హాజరు అయి రాత పూర్వకంగా ఇచ్చిన హామీని మరవ కుండా ఉండటమంటే చట్టం ను దుర్వినియోగం చేసిన్నట్లు.ఇది క్రిమినల్ కేసు కాదు.పోలీసు లకు ఫ్. ఐ.ఆర్ నమోదు చేసే అవకాశం లేక పోయినా విషయాన్ని యంఆర్ఓకి రిపోర్ట్ చేయవచ్చు. బైండోవర్ చేసిన వారు మళ్లీ ఆ తప్పులు చేయకుండా చూడడమే దీని ప్రధాన ఉద్దేశం ఒకవేళ ఎవరైనా అతిక్రమిస్తే జరిమానా విధించేందుకు ఆస్కారం ఉంటుంది. జైలు శిక్ష కూడా తప్పదు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కొందరు వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చుకునే అవకాశం ఉంటుంది. మళ్లీ మళ్లీ ఆ తప్పులు చేయకుండా ఉంటారు .సాధారణంగా తహసిల్దార్ అనగానే మండల స్థాయి రెవెన్యూ అధికారి అనే ఉంటాం. ఆ స్థాయిలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కూడా అంటే కొంతవరకు న్యాయపరమైన అధికారాలు ఉంటాయి. ఈ కారణంగానే పోలీసులు బైండోవర్ చేసే సమయంలో తహసిల్దార్ ఎదుటి హాజరు పరుస్తారు. బైండోవర్ తర్వాత ఆ వ్యక్తి ప్రవర్తనలో మార్పు రాకపోతే సమన్లు జారీ చేసేందుకు జైలుకు పంపించే అధికారం తహసిల్దార్ ఉంటుంది. తప్పు నేరంబట్టి బైండోవర్ సమయంలో నిర్దేశించే జరిమానా రూపాయలు 500 మొదలుకొని లక్షల వరకు విధిస్తుంటారు. వీటిని చలానా రూపంలో రాష్ట్ర ఖజానాకు చెల్లించాల్సి ఉంటుంది.

కామిడి సతీష్‌రెడ్డి,
తెలంగాణ సామాజిక రచయితల
సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

పేదల చలివేంద్రం ఈ మట్టి కుండ

ఇది మట్టికుండ కాదు
ఎండ తాపాన్ని తీర్చేది!!...
మనిషి మనసుకు ముడిపడి
బతుకంతా జతగూడి
మన గుండెను తడిగా చేసి
ప్రాచీన సంప్రదాయాల ఒరవడిగా
మన అరోగ్యాన్ని కాపాడే జీవనాడి...
ప్రేమను ఒలికించే సామాన్యుడి మట్టికుండ !!
మమతను మట్టిలో కలిపి...
ప్రేమ,ఆర్ద్రత అనే నీటిని మట్టిలోపోసి
తడిపి...
ప్రకృతి ధర్మాలను మిళితం చేసి
కళాత్మక హృదయంతో తయారుచేసిన
మట్టికుండ!!
మట్టిపొరలలోని ధాతువుల
సమ్మేళనమే మట్టికి పట్టు!!
మనుషులకు ఆరోగ్యాన్ని తెచ్చి పెట్టు!!
అందుకే తడారిన గొంతును తడుపు...
తనువంతా స్పర్శిస్తూ...
అంతరంగాన్ని తడుముతూ...
ఆత్మీయతను ప్రోగు చేసి... మానవత్వంతో
పిసికి...
పంచభూతాల ధర్మాన్ని బాగా దట్టించి..
అన్ని కాలాల్లో పరిధి దాటని
కళల సృష్టిగా పవిత్రమైన మట్టికుండ!!
మన ముందుకు వడివడిగా వచ్చింది...
ఒకప్పుడు మనిషికి మట్టికీ ముడిపడి
ఉండేది...
నేడు మట్టిపాత్రల పైన ప్రపంచీకరణ
పోకడలు
పొడచూపటం వల్లనే మనిషికి
దూరమవుతున్నాయి....
ఎందరికో ఓర్పునిచ్చి ఓదార్చి దప్పిక
తీర్చినవి...
చల్లని నీటితో తాపం తీర్చుకున్నారు...
వ్యత్యాసము లేకుండా అందరికీ
ఆసరమవుతుంది...
పరిపక్వతను పొందటం కోసం
ప్రకృతి ధర్మాన్ని నిలపటం కోసం
తనకు తాను శక్తిని పొందటం కోసం
అగ్నిలో కాలి పునీత మవుతుంది ఈ మట్టి
కుండ!!
ధర్మాన్ని నిలుపుకొని
అధర్మాని తొలిగించుకుంటుంది..
ఇదే నిజమైన మట్టి ధర్మం నిండైన
మానవత్వం...
నిజాయతీకి నిలువెత్తు అద్దం!!
ఖర్చు లేని కారా?నాలో తయారై
పేదల చలివేంద్రం(ఫ్రిడ్జి)గా
పేరు తెచ్చుకున్న మట్టి కుండ!!...

-అంబటి నారాయణ
9849326801
నిర్మల్

సింహాసనం సామాన్యునిది

మభ్యపెట్టే మ

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు

వికారాబాద్, 20 ఏప్రిల్ (జనం సాక్షి)

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు వికారాబాద్ నియోజకవర్గంలోని ధరూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు నిర్దేశించి మాట్లాడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను చెంప దెబ్బలు కొట్టిందన్నారు. పెన్షన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి పాత పెన్షన్లను కూడా సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగ భృతి, కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేశారన్నారు. రెండు లక్షల

రుణ మాఫీ చేస్తామని ఒక్క పైసా కూడా మాఫీ చేయ లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గతంలోని కెసిఆర్ సర్కారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలు రాష్ట్రంలో అమలు కాలేకుండా పోయాయన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా చేవెళ్ల ప్రాంతానికి పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇక దేశం మొత్తంలో కూడా భారతీయ జనతా పార్టీ హవా కొనసాగుతోందని, మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కాబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశ మొత్తం ఫిర్ ఏక్ బార్.. మోడీ సర్కార్.. అంటూ నినదిస్తోందని, మన రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా ఈసారి బిజెపికి ఓటేద్దామని నిర్ణయించుకున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రజా ఆశీర్వాద సభలో వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

- రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరం
- 30 వాహనాలు సీజ్, పలువురిపై కేసులు నమోదు
- ఏసీపి నాగభూషణం

శంషాబాద్, ఏప్రిల్ 20 (జనం సాక్షి)

రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం ప్రమాదకరమని శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం వాహనదారులను హెచ్చరించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనదారులను ట్రాఫిక్ పోలీసులు వాహనాలను సీజ్ చేసి వాహనదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. శంషాబాద్ ఏసీపి నాగభూషణం మాట్లాడుతూ రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనాదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఎన్నోసార్లు జరిమానాలను విధించిన రాంగ్ రూట్లో వెళ్లి వాహనదారులు పద్ధతి మార్చుకోకపోవడంతో సైబరాబాద్ సీపీ ఆదేశాల అనుసారం కఠిన చర్యలు తప్పవన్నారు. రోడ్డుపై

ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొట్టే ప్రమాదం ఉన్నందున రాంగ్ రూట్లో వెళ్లే వాహనాదారులకు జరిమానాలను విధించి పోలీస్ కేసులు నమోదు చేశామని శంషాబాద్ ఏసీపీ నాగభూషణం తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ సిఐ కె రాజు, ఎస్సై శ్రీనివాస్ పలువురు ట్రాఫిక్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపితోనే దేశం సురక్షితం:ఈటల

శామీర్ పేట్ (జనం సాక్షి):

దేశ ప్రజలు మోడీ నాయకత్వంలోనే సంతోషంగా ఉన్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. షామీర్పేట్ గ్రామం నుండి నుండి భారతీయ జనతా పార్టీ మోడీ సుపరి పాలనకి ఆకర్షితులై షామీర్పేట్ రెడ్డీ యూత్ సభ్యులు శనివారం రోజు మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పట్ల విక్రం రెడ్డి, పెనుగు సుదర్శన్ రెడ్డి, కైరా యాదగిరి, మండల ఉపాధ్యక్షులు దేశం పవన్ గౌడ్, బీజేవైఎం మేడ్చల్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ బోయిని శివ, విలాసాగరం సుదర్శన్, దండుగుల మైసయ్య, మాజీ ఉప సర్పంచ్ రమేష్, యాదవ్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, అక్కినపల్లి శ్రీను, శ్రీకాంత్, విష్ణు, సోగడి రాములు, దుర్గాప్రసాద్, రామచంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పతకాలను గడపగడపకు చేర్చాలి

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

కూకట్‌పల్లి ఏప్రిల్ 20 (జనం సాక్షి):

పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన 6 గ్యారంటీలు పాంచ్ న్యాయ పథకాలు అమలు చేస్తామని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత పేర్కొన్నారు. నియోజకవర్గం పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి కూకట్పల్లి బాలనగర్ ఫతేనగర్ డివిజన్లలో కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, స్థానిక నాయకులు కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన కేసులు పెట్టిన అదరక బెదరక పార్టీ విజయానికి కృషి చేశారని అలాంటి వారిని పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు దళిత బంధు రైతు నేస్తం ఒంటి పథకాలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని సునీత విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లి పార్టీ పట్ల సానుకూలత పెంచాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారు మాత్రమే ఉండాలని గ్రూపులతో తగాదాలతో పార్టీ పరువును దిగజార్చవద్దనీ హెచ్చరించారు. కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని ఆ పార్టీ కార్యకర్తగా ఉండటం గొప్పగా భావిస్తాను అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో 350 నుంచి 400 సీట్లు గెలిచి కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు అన్ని కులాలను అన్ని మతాలను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటుందన్నారు. దేశ ప్రజలను బిజెపి అన్ని రకాలుగా మోసం చేసిందన్నారు గ్యాస్ పెట్రోల్ డీజల్ ధరలను పెంచి సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిందన్నారు పార్టీలో ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరినీ కలుపుకొని పోతామన్నారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ రావాలని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని రమేష్ కార్యకర్తలను ప్రజలను గట్టిగా కోరారు. కార్యక్రమంలో టిపిసిసి

అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి తూమువేణు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జడ్పీటీసీ, మాజీ డీసీఎంఎస్ చైర్మన్

పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాయికోడ్ ఏప్రిల్ 20(జనం సాక్షి)

రాయికొడు జడ్పీటీసి మల్లికార్జున్ పాటిల్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పి సిద్దన్నపాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వరాజ్ పాటిల్‌ల ఆధ్వర్యంలో వారి అనుచర్లు శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సంగారెడ్డిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి దామోదర కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో మాజీ సర్పంచులు సంగమేశ్వర్ పాటిల్, శంకర్ ముదిరాజ్, యాదయ్య, వినయ్ కుమార్, సంతోష్ కుమార్ పాటిల్తోపాటు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్కు గుడ్ చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనతో ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు విసుగు చెందారని గుర్తు చేశారు. అందుకు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అలాగేత్వరలో జరగనున్న ఎంపీ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థుల కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, ఎంపీపీ మొగులప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్‌లో అత్యవసర పంపింగ్ ప్రారంభం

- ప్రారంభించిన జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి
- 10 పంపుల ద్వారా పంపింగ్
- అవసరమైతే రెండో దశ పంపింగ్‌కు సిద్ధం
- వచ్చే నెల 15 నుంచి ఎల్లంపల్లి జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్
- వినియోగదారులు ఆందోళన చెందొద్దని జలమండలి విజ్ఞప్తి

హైదరాబాద్, 20 ఏప్రిల్ (జనం సాక్షి)

నాగార్జున సాగర్ జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభమైంది. 10 పంపుల్ని ఉన్నతాధికారుల సమక్షంలో ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ లో నగర తాగునీటి అవసరాల దృష్ట్యా ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. అవసరమైతే.. రెండో దశ అత్యవసర పంపింగ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నీటిలో తేలియాడే సబ్ మెర్సబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. వచ్చే నెల 15 తేదీ నుంచి ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభిస్తున్నట్లు వివరించారు.

ఆందోళన వద్దు!

ఇదే కాకుండా.. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు జలాశయాల్లో పుష్కలంగా నీరుందని... హైదరాబాద్ నగర తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా తాగునీరు అందించడానికి జలమండలి సిద్ధంగా ఉందన్నారు. కావున వినియోగదారులందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎండీ విజ్ఞప్తి చేశారు. నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 508 అడుగులకు చేరింది. నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో.. ఈ ప్రభావం హైదరాబాద్ తాగునీటి మీద పడకుండా. ఉండేందుకు ఏడేళ్ల తర్వాత అత్యవసర పంపింగ్ ప్రారంభించారు. చివరి సారిగా 2017 లో పంపింగ్ చేశారు. సాగర్ జలాశయంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నుంచి పుట్టగండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని లిఫ్ట్ చేసి... అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నీటిని సేకరిస్తున్నారు. అక్కడ నీటిని శుద్ధి చేసి.. వాటిని హైదరాబాద్ కు తరలిస్తున్నారు. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి.. నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ - 1, 2, 3 ల ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోంది. ఈ లెక్కన నెలకు 1.38 టీఎంసీల నీటిని సరఫరా చేస్తుంది.

గతేడాదితో పోలిస్తే అధికం

ఈ ఏడాది నగరానికి సరఫరా చేసే సామర్థ్యం 2600 ఎంఎల్డీలకు పెంచారు. గతేడాదితో పోలిస్తే.. ఈ సంవత్సరం 175 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేస్తున్నాం. ఈ నీటిని ప్రధానంగా బోర్ వెల్స్ ఎండిపోయిన ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్యనారాయణ, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, ప్రాజెక్టు డైరెక్టర్-2 సుదర్శన్, ట్రాన్స్ మిషన్ సీజీఎం దశరథ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్‌లు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)

కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు అధికమయ్యాయి. నియోజకవర్గం లోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. శనివారం నియోజక వర్గ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి,నర్సారెడ్డి భూపతి రెడ్డిల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ లు తంగా లక్ష్మారెడ్డి, కే జయరాం లతోపాటు మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, సీనియర్ నాయకులు వల్లెపు కృష్ణ గౌడ్, మీర్జా రషీద్ బేగ్ వారి అనుచర గనంతో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపితోనే దేశ అభివృద్ధి

- గెలిపించండి అభివృద్ధి చేస్తా
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

చిన్నంబావి ఏప్రిల్ 20 (జనం సాక్షి)

చిన్నంబావి మండల కేంద్రంలోని వెలటూరు గ్రామంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. చిన్నంబావి మండల బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మండల ప్రజల చిరకాల కోరిక అయిన వెల్టూర్ గుందిమల్ల రహదారిని పరిశీలించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్

కర్నూల్ బిజెపి ఎంపీగా గెలిపించాలన్నారు. కేంద్రంలో బిజెపి 400 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన తక్షణమే గొందిమల్ల వెల్టూరు బ్రిడ్జిని, అలంపూర్ నుండి చిన్నంబావి మీదుగా హైవే నిర్మించి త్వరగా పనులు పూర్తయ్యేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతారని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసింది. ప్రపంచంలోనే భారతదేశాన్ని ప్రధానమంత్రి మోడీ అగ్రస్థానంలో నిలిపాడు. మరోసారి మోడీకి అవకాశం ఇచ్చి ప్రపంచంలో దేశాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రజలు తీర్పు నివ్వాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లెని సుధాకర్ రావు తో పాటుగా మండల బిజెపి అధ్యక్షుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి, సంపత్ కుమార్, అన్వేష్, డిఎన్ రాము, జింకల కిరణ్ కుమార్, లవ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లాలో వాహనాల విస్తృత తనిఖీలు

తనిఖీలలో 15 లక్షల 40,వేలు స్వాధీనం

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 20 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వాహనాలు తనిఖీ నిర్వహించగా వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4,27,500/-వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1,50,00/-, గోపాల్పేట పోలీస్ స్టేషన్ చెక్పోస్ట్ నందు 3,90,000/-పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1,00,000/- పెద్దమందడి పోలీస్ స్టేషన్, మోజర్ల %చీ%% 44 దగ్గర వాహనాల 53000/-, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1,11,000/-, మదనాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 60,000/-, శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1,49,000/-, అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో 1,00,000/- రూపాయలు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేయడం జరిగినది. ఈరోజు వనపర్తి జిల్లాలలో మొత్తం, ల15,40,500/- రూపాయలు పట్టుకోవడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపాడు.లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛ మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశారు.

వంశీ చందర్‌పై చర్యలు తీసుకోవాలని

ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.శనివారం ఈ మేరకు ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి ఫ్లెక్షిలు ఏర్పాటు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. అక్రమంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించి ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మక్తల్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్ అన్నారు. శనివారం మక్తల్ మండలం టేకులపల్లి, కాచువార్ గ్రామాల్లో పర్యటించి త్రాగునీటి సరఫరాపై పరిశీలించారు. గ్రామంలో తాగునీటి యద్దోడి లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ సందర్భంగా నూతన బోర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ తనిఖీల్లో 1,14,900/- రూపాయలు సీజ్

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 20 (జనం సాక్షి)

లోక్ సభ ఎన్నికల కోడ్‌లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో భాగంగా ఏలాంటి రశీదు లేని 1,14,900/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటికి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. కెటి దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ని నందిన్నే చెక్ పోస్టు దగ్గర తనిఖీ చేయగ ఒక వాహనంలో ఏలాంటి రశీదు లేని 52,000/- రూపాయలు, ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోని పుల్లూరు చెక్ పోస్ట్ దగ్గర 62,900/- రూపాయలను మొత్తం 1,14,900/- రూపాయలు గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు, పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

విశ్రాంత ఉద్యోగుల జిల్లా సర్వ సభ్య సమావేశాన్ని జయప్రదం చేయండి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

కోస్గి పట్టణంలోని పంచాక్షరి ఫంగ్షన్ హాల్‌లో ఈ నెల 22న జరిగే తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సర్వ సభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని విశ్రాంత ఉద్యోగులసంఘం జిల్లా అధ్యక్షులు యల్ మనోహర్ ప్రసాద్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామోదర్ రెడ్డి చంద్రశేఖర్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విశ్వాస్ రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యగుల సంఘం జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, మండల అధ్యక్ష కార్య దర్శులు జయతిర్థ బాల్ రాజ్, రాములు, ఎమ్మెస్ కుమార్ సంగం నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు

బిజినేపల్లి ఏప్రిల్ 20 (జనం సాక్షి)

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం పాలేం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోనీ లింగాసానిపల్లి గ్రామంలోనీ వృద్ధులకు సంచార వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరీ రమేష్ రెడ్డి మాట్లడుతూ.. లింగాసాని పల్లి గ్రామంలోనీ వృద్ధులకు వైద్య శిభిరం నిర్వహించడం జరిగిందని ఈ క్యాంపులో 60 ఏళ్లకు పైబడిన 54 మంది వృద్ధులకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులందరికి మధుమేహం బిపి. పరీక్షలు నిర్వహించడం జరిగిందినీ తెలిపారు. అనంతరం యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ మట్లాడుతూ..గ్రామంలోని 54 మంది వృద్ధులకు హైపర్ టెన్షన్, దయాబెటిక్ మందులు మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులు అందించడం తో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను తెలియజేశారు. ఈ క్యాంపులో జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, వైద్య సిబ్బంది పద్మ, యాదమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కోటమైసమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 20(జనం సాక్షి)

గణపురం మండలం పర్వతాపూర్ గ్రామములో కోటమైసమ్మ దేవతా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నూతన దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ దేవాలయ నిర్మాణానికి నిరంజన్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. సర్పంచ్ మారోజు నిర్మలసుదర్శన్ గ్రామ పెద్దలు నిరంజన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కృష్ణనాయక్, నాగిరెడ్డి, సుధాకర్ మాజీ సర్పంచులు బాలస్వామి, ఆంజనేయులు గౌడ్ నాయకులు మల్లేష్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌తో ప్రచారం ఉధృతం చేసిన ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 20 (జనం సాక్షి)

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వనపర్తి పట్టణంలో శనివారం మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం, ఎకో పార్క్‌లో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఆయన వాకర్స్‌తో మాట్లాడి, వారితో కొద్దిసేపు షటిల్, క్రికెట్ ఆడారు. అనంతరం మర్రికుంట సంతలో వ్యాపారస్తులను కలిసి క్రయ,విక్రయాలను అడిగి తెలుసుకుని వారి సాధక బాధకలను విన్నారు. మార్కెట్ యార్డ్‌లో హమాలీలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో అల్పాహారం చేశారు. ఆయనతో పాటు మార్నింగ్ వాక్‌లో పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, ఎస్టీసెల్ నాయకులు జాతృ నాయక్, చంద్రశేఖర్ నాయక్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్,బండారు కృష్ణ, పరంజ్యోతి, కంచ తిరుమల్, రవి, ఆవుల. రమేస్,నీల స్వామీ, సర్యవంశం గిరి, దేవర్ల నరసింహ, చీర్ల శ్రీనివాసులు, వేణు గోపాల్, సునీల్ వాల్మీకి, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కుట్రలు కుతంత్రాలను జయించి విజయం సాధిస్తాం

బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం బ్రష్టు పట్టింది ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

బిజినేపల్లి ఏప్రిల్ 20 (జనం సాక్షి)

గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలో ఈనెల 23న నిర్వహించ తలపెట్టిన పార్లమెంట్ ఎన్నికల బహిరంగ సభకు స్థల పరిశీలన చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ. ఇట్టి బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఈ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధి స్థామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గల 17 ఎంపీ సీట్లలో 14 ఎంపీ సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు 6 గ్యారంటీలలో

ఐదు గ్యారంటీలను అమలు చేసిందని ఆయన తెలియజేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే సోనియా గాంధీ నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఆమె రుణం తీర్చుకునే సమయం వచ్చినదని, అందుకే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కెసిఆర్ దుష్ట పాలన వల్ల రాష్ట్రం వెనకబడిపోయిందని, కేంద్రంలో గల బిజెపి పాలనలో ఒక్క అభివృద్ధి కూడా నోచుకోలేదని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఏడూ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఇట్టి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి, ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత, కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీ సింగ్, ఇందిరా శోభన్, మండల అధ్యక్షులు రాములు, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, ఎంపీటీసీలు అంజి, వాల్య నాయక్, సుహాసన్ రెడ్డి, పండ్ల ఫాషతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో నూతనంగా సహకార సంఘాల సొసైటీలను ఏర్పాటు చేయాలి

అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 20 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లాలో నూతనంగా మల్టీపర్పస్ పిఏసిఎస్, ఫిషరీస్, డైరీ, సహకార సంఘాల సొసైటీలను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహకార్ సే సమృద్ధి పథకం క్రింద జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలలో మల్టీపర్పస్ సొసైటీలను వచ్చే ఐదు సంవత్సరాలలో ఏర్పాటు చేయాలని, సొసైటీలో ఉండే సభ్యుల ఆర్థిక అభివృద్ధి కోసం పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పన క్రింద పెట్రోల్ బంకులు, ఎల్పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్, మీ-సేవ కేంద్రాలు, ఎరువుల దుకాణాలు, చౌకధర దుకాణాల ఏర్పాటుకు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల ద్వారా ఆర్థిక రుణ సాయం అందించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా సంఘం సభ్యులకు బహుళ ప్రయోజనాలు చేకూర్చడం

జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధిత అధికారులు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిసిఓ ప్రసాద్ రావు, జడ్పీ సీఈఓ కాంతమ్మ, డిపిఓ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా మత్స్య శాఖ అధికారి షకీలా భాను, పశుసంవర్ధక శాఖ అధికారి, నాబార్డ్ ఏజీఎం షణ్ముఖం, డిసిసిబి సీఈఓ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ డాక్యుమెంట్స్, నకిలీ ఓనర్ అరెస్ట్

ఎస్పీ రూపేష్

సంగారెడ్డిప్రతినిధి, ఏప్రిల్ 20(జనం సాక్షి)

నకిలీ డాక్యుమెంట్స్, నకిలీ ఓనర్‌ను సృష్టించి, ప్లాట్ కాజేయాలని చూసిన 5 మంది వ్యక్తులను న్యాయ స్థానం ముందు ప్రవేశ పెట్టినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. రాష్ట్రంలో భూముల విలువలు పెరగడంతో అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని నకిలీ పత్రాలను, నకిలీ ఓనర్ లను సృష్టిస్తూ అమాయక ప్రజల స్థలాలను కాజేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న కరుపోతుల మహేష్ తండ్రి ఉప్పలయ్య, గత సంవత్సరం 2023 జనవరి నెలలో అమీన్ పూర్ గ్రామంలో 120 గజాల ప్లాట్ ను అసలు యజమాని అయినటువంటిఎస్బీ పరమేశ్ వద్ద నుండి కొనుగోలు చేయగా, అదే కాలనీలో నివాసం ఉంటున్న తిరుపతి రాథోడ్, దేవేందర్ రెడ్డి, రవిగౌడ్, దుర్గా ప్రసాద్ అలియాస్ అశోక్, సుబ్బరావులు చాలా కాలంగా ఖాళీగా ఉన్న కరుపోతుల మహేష్ 120 గజాలు ప్లాట్ ను కాజేయలని తప్పుడు డాక్యుమెంట్ సృష్టించినట్లు తెలిపారు. రూ. 20 లక్షలు ఇచ్చి సెటిల్మెంట్ చేసుకొమ్మని, లేకపోతే ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరించడం మొదలుపెట్టారన్నారు. దీనిపై నిందితులు రత్లావత్ తిరుపతి, నల్లెడ దేవేందర్, చరుగు రవి, గుండు వెంకట సుబ్బా రావు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరపర్చినట్లు తెలిపారు.

వికసిత భారత్‌కై బిజెపిని గెలిపించండి

- నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్
- పోతుగంటి భరత్ విజయం కోసం కార్యకర్తలు అహర్నిశలు శ్రమించండి
- ఎల్లేని సుధాకర్ రావు

వీపనగండ్ల, ఏప్రిల్ 20 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కల్వరాల గ్రామాలలో శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్, నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లెని సుధాకర్ రావు బిజెపి విజయం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిజెపితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు తెలిపారు. కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా కల్వరాల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల దగ్గరకు వెళ్లి కూలీలను కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కనుక కూలీలకు సరిపడా నీడ, తాగునీటి వసతి కల్పించాలని తెలిపారు. తనను గెలిపిస్తే కొల్లాపూర్ నియోజక వర్గంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషి చేస్తానని రోడ్డు, రైల్వే సౌకర్యం ఏర్పాటు చేయిస్తానని తెలిపారు.వీపనగండ్ల లో ప్రచారంలో భాగంగా పారిశుధ్య కార్మికులను పలకరిస్తూ వారితోపాటు మురుగు కాలువలో చెత్తచెదారని తొలగించారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా మీ అకౌంట్లో వేతన డబ్బులు జమ చేస్తుందని కూలీలకు తెలిపారు. అంతకుముందు కల్వరాల లో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పోతుగంటి భరత్ ను బిజెపి కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్,

మండల కార్యదర్శి రాకేష్, ప్రధాన కార్యదర్శి నారాయణ, కేశవులు, కృష్ణయ్య, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ గవర్నర్ ప్రశంసలు అందుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా

మఖ్తల్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)

డిస్ట్రిక్ 320ఎ సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్ బాలం రాయి ఫంక్షన్ హాల్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ హరి నారాయణ బట్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ కన్వెన్షన్ లో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా సంబరాలు అంబరాన్నంటాయి. సేవారంగం లో లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా ఎన్నో అత్యున్నత పుర స్కారాలను సాధించిన ఘనత మక్తల్ భీమాకు దక్కింది. డిస్ట్రిక్ 320ఎలో అపూర్వ స్పందనతో అన్ని రంగాల్లో దూసుకెళ్తుంది, ఇంటర్నేషనల్ డైరెక్టర్స్, గవర్నర్స్ డిస్ట్రిక్ 320ఎ క్యాబినెట్స్ సభ్యులతో ప్రశంసలు అం దుకున్నడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంట ర్నేషనల్ పిన్ అవార్డు రావడం పట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశా రు. ఇది క్లబ్‌కు దక్కిన ఘనతని అందరి సభ్యుల సహకారంతో మరెన్నో అవార్డులు వస్తాయని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి.అంబదాసు రావు ధీమా వ్యక్తం చేశారు. 24-25 నూతన సంవత్సరానికి నూతన గవర్నర్ల ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకు న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ ప్రతిని ధులు రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు, అడిషనల్ డిస్ట్రిక్ట్ క్యాబి నెట్ ట్రెజరర్ ఏ. రవికుమార్, క్లబ్ సెక్రటరీ వాదిరాజ్, డిస్ట్రిక్ చైర్ పర్సన్ అనుగొండ శ్రీనివాసులు, రీజియన్ సెక్రె టరీ కె.నాగరాజ్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ వి.నరేందర్, లయన్ ఆడేం శ్రీనివాసులు (అడ్వకేట్), లయన్ శ్రావణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు ఈవీఎంలు వివి ప్యాట్‌లు అప్పగింత

జిల్లా ఎన్నికల అధికారి సంతోష్

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 20 (జనం సాక్షి)

మొదటి ర్యాండమైజేషన్ తర్వాత ఈవియం., వివి. ప్యాట్‌లను గద్వాల, అలంపూర్ నియోజకవర్గల రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బిఎం సంతోష్ అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో గల ఈవీఎం గోడౌన్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి గోడౌన్ తాళం తీసి ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఈవియంలను రిటర్నింగ్ అధికారులకు అందజేసి స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. శనివారం ఇవిఎం గోడౌన్‌లో ఉన్న ఈవి.యం లకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినందున పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఉపయోగించాల్సిన ఈవియంలు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వివి ప్యాట్‌లను జిల్లా ఎన్నికల అధికారి ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేసి స్ట్రాంగ్ రూమ్ లకు తరలించి భద్రపరచాలన్నారు. గద్వాల నియోజక వర్గం బ్యాలెట్ యూనిట్లు 37, కంట్రోల్ యూనిట్లు 378, వివిప్యాట్ లు 424 కేటాయించగా, ఆలంపూర్ నియోజక వర్గానికి బ్యాలెట్ యూనిట్లు 363 కంట్రోల్ యూనిట్లు 363, వివిప్యాట్ లు 407 లను కేటాయించడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓ రామ్ చందార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నరేష్, తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టిల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

తాగుబోతుల అడ్డాగా పట్టణ ప్రకృతి వనం

గాలికి వదిలేసిన మున్సిపల్ అధికారులు

తూప్రాన్ ఏప్రిల్ 20 (జనం సాక్షి):

గత ప్రభుత్వ హాయంలో పల్లెలకు పట్టణాలకు అహ్రాతకరాన్ని కలిగించడానికి ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనం అధికారుల పుణ్యమా అని గాలికి వదిలేశారు. ప్రకృతి వనంలో కొన్ని నీలగిరి చెట్లు మరికొన్ని చెట్లు నాటారు. అవి పెరిగి పెద్దయ్యాయి. కానీ వాటిని పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం నీరు పోసిన వారే కరువయ్యారు. ప్రకృతి వనం చెత్తాచెదారంతో తాగుబోతు వాళ్లకు అడ్డగా మారింది. తూప్రాన్ పరిధిలో అల్లపూర్ శివారులో ఓ ప్రైవేటు వెంచర్ చెందిన స్థలంలో పట్టణ ప్రకృ తి వనాన్ని ఏర్పాటు చేశారు. లక్షలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన ప్రకృతి వనం ప్రజలకు అసహ్యంగా తయారయింది. నిర్వహణ లోపంతో దుర్గంధంలా తయారైంది. ప్రకృతి వనం ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇంతవరకు దాని నిర్వహణ బాధ్యతలు చూసుకోవాల్సిన మున్సిపల్ శాఖ గాలికి వది లేసింది పట్టణ ప్రకృతి వనాన్ని మున్సిపల్ అధికారులు అందంగా తీర్చిదిద్ది ప్రజలకు సౌకర్యాలను ఏర్పాటు చేస్తే ప్రకృతి వనాన్ని పట్టణ ప్రజలు వినియోగి ంచుకుని అవకాశం ఉంది ప్రకృతి వనానికి వెళ్లే పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని పిల్లలకు ఆడుకునే ఆట వస్తు వులు ఉండాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రకృతి వన ం ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ ఒక్కరు సంద ర్శించిన పాపనపోలేదు. అధికారులు ప్రజాప్రతినిధులు పాల కవర్గం పట్టించుకోక పోవడంతో గాలికి వదిలేసిన వనంలో తయారయింది. ప్రకృతి వనాన్ని నిర్వహణకు సంబంధించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ప్రజలకు ఆహ్లాద కరంగా వాతావరణం కల్పించేలా చేయాలని కోరుతున్నారు.

కృతజ్ఞతకు నోచుకోని స్త్రీ జీవితం



కథలు మచ్చుకి మూడు తీసుకున్నాను. జాజుల గౌరి రాసిన 'నిట్టూర్పు', పి. శేషులత రాసిన 'ఇందుగలదందు లేదని', 'పనికిరాని సగం' కథలు మూడూ స్త్రీ అవిశ్రాంత పనిని తెలియజేస్తాయి.

సిటీలో ఉద్యోగం చేసే ఇల్లాలి అవస్థ భార్యగా, తల్లిగా, అందరికీ అన్నీ చేసి పెడుతున్న వనిత బ్రతుకు బాస్, భర్త, పిల్లల సానుభూతి కరువై, పనిలో సహాయం చేసే వారు లేక తనలో తానే కుమిలిపోయే మధ్యతరగతి స్త్రీ నిట్టూర్పులే జాజులగౌరి రాసిన "నిట్టూర్పు" కథ.

అవిశ్రాంత పోరాటం : ఉద్యోగాలు చేస్తూ ఇంటిపని భారం కూడా ఒంటరిగా మోయాల్సి వస్తున్న స్త్రీ జీవితంలోని ఒత్తిడిని, కుటుంబ బరువు బాధ్యతలను మోస్తూ కూడా గుర్తింపుకు, కృతజ్ఞతకు నోచుకోని స్త్రీ జీవితపు అసంతృప్తులే 'ఇందుగలదందులేదని', 'పనికిరాని సగం' కథలకు ఇతివృత్తాలు. వంటపని, ఇంటిపని, పిల్లల పని మాత్రమే చూసే గృహిణి బాధ్యతలకు తోడు ఉద్యోగం చేసే మహిళలకు మరో ప్రధానమైన ఉద్యోగ బాధ్యత తోడైంది. భర్తకు ఉద్యోగ బాధ్యత ఒక్కటే. కానీ స్త్రీకి అలా కాదు. బరువు బాధ్యతలు, పనిభారం రెండూ ఎక్కువయ్యాయి. గృహ నిర్వహణలో, బిడ్డల పోషణలో భర్త భాగస్వామ్యం లేకపోతే అన్నీ భార్యనే చేయాల్సి ఉంటుంది. ఆమె ఇల్లు – ఆఫీసుల మధ్య నలిగిపోతూ శారీరక, మానసిక ఆరోగ్యం కోల్పోయే స్థితి వచ్చింది. దీనికి ప్రధాన కారణం పురుషాధిక్య భావంతో పనులలో పాలు పంచుకోకపోవడమే. ఇంటాబయటా స్త్రీ దాన్ని ఎదుర్కోవడంతో ఆమె పురోభివృద్ధికి ఆటంకాలు ఏర్పడే అవకాశముంది. "స్త్రీ జీవితంలో ఇంటిలో చేస్తున్న చాకిరీ అంతా గుర్తింపు పొందటం లేదన్నది సత్యం. శ్రమశక్తిని గుర్తించే మార్క్సిజం కూడా దీన్ని పట్టించుకోలేదు" (డా. కొలకవారి మధుజ్యోతి). 'నిట్టూర్పు', 'ఇందుగలదందు లేదని', 'పనికిరాని సగం' కథలు మూడూ స్త్రీ అవిశ్రాంత జీవితం, కష్టానికి తగిన ఫలితాన్ని ఇవ్వని పురుషనైజం నిరూపిస్తున్నాయి.

మొదటి పార్శంలో చెప్పుకున్న ఈ కథలన్నీ సమస్యలను వివరిస్తూ, వాటి నుండి సేద తీరడం ఉంది. పితృస్వామిక అజమాయిషీలో స్త్రీ పడిన వేదన స్పష్టంగా ఉంది. "వేదనలు, కష్టాలు దుర్భరమై ఇలా ఎంతకాలం బ్రతకాలి అనే తిరుగుబాటు ధోరణి విప్లవం తెస్తుందంటారు" సొదుం రామ్మోహన్. ఉద్యమంగా ఉన్న స్త్రీ వాదం విప్లవకరమైన మార్పునే ఆకాంక్షిస్తుందనడానికి ముప్పాళ్ళ రంగనాయకమ్మ రాసిన 'పెళ్ళానికి ప్రేమలేఖ', 'అమ్మకి ఆదివారం లేదా?' 'కథలు, పిసత్యవతి' ఇల్లలక గానే పండగౌనా?', ఆచంట శారదాదేవి : 'ఒక్కరోజు'బీ ఎస్. జయ – 'లావణ్య', 'అమ్మ మనసు', వి. ప్రతిమ – 'మాక్కొంచెం నమ్మకమివ్వండి'బీ తూములూరి కృష్ణవేణి – 'ఆడబ్రతుకు' కథలే నిదర్శనం.

తిరుగుబాటు ధోరణి : ముప్పాళ్ళ రంగనాయకమ్మ ఎన్నో రచనలు చేసింది. ప్రసిద్ధ రచయిత్రి ఈమె. జీవితం పట్ల అచంచలమైన విశ్వాసముందని తన రచనలే చెప్తాయి. స్త్రీల జీవితంలో అణచివేతకు ఇంటిపనికి ఉన్న సంబంధాన్ని వివరిస్తూ%% స్త్రీలకు విశ్రాంతిని, వికాసాన్ని ఇవ్వని ఇంటిపని భారాన్ని మగవాళ్ళు పంచుకొని వాళ్ళకు మంచి విషయాలు నేర్చుకోవడానికి సమయాన్నివ్వాలంటూ చాలా రచనలు చేశారు. అందులో రెండు కథలు : 1. పెళ్ళానికి ప్రేమలేఖ, 2. అమ్మకి ఆదివారం లేదా?

1971లోనే రంగనాయకమ్మ 'పెళ్ళానికి ప్రేమలేఖ' కథను ఉత్తరాల రూపంలో రాశారు. భార్యాభర్తలిరువురూ రాసుకొన్న ఏడు ఉత్తరాలు, ఒక ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాములో ఈ కథ మొత్తం నడుస్తుంది.

వంటకూ, ఇంటిపనికీ ఇబ్బందిగా ఉందంటూ భర్త బుచ్చిబాబు పుట్టింటికి వెళ్ళిన విమలకు ఉత్తరం రాయడం, దానికి సమాధానంగా విమల ఇంటిపనికీ, వంటకూ అయితే నేను అవసరం లేదని, వాటికోసం తగిన సూచనలు, పరిష్కారాలు ఉత్తరాలలో ఇస్తే సరిపోతుందంటుంది. భార్యను పుట్టింటికి పంపించి తప్పు చేశానని బుచ్చిబాబు రాస్తే, పంపడానికి, మానడానికి నీకు ఎలాంటి హక్కులేదని విమల జవాబు చెప్పడమే కథ. ఇలా భర్త రాసే ధోరణికి మనస్సులో ఇంకెప్పటికీ అతని దగ్గరకి వెళ్ళకూడదనే విరక్తి పుట్టి, ఇలాంటి వ్యక్తికి నేను ఎప్పటికీ ఏమీ కాలేనని గ్రహిస్తుంది విమల. ఇంటికోసం, వంటకోసం భార్యలను కోరుకునే పురుషులకు చీరలు నగలతో వాళ్ళను ప్రలోభపెట్టి అదుపులో వుంచుకోవచ్చుననుకొనే నీలాంటి భర్తలకు విడాకులిచ్చినా తప్పులేదని, ఇక ఎప్పటికీ నన్ను రమ్మని ఉత్తరం రాయకని విమల జాబు రాస్తుంది. అది చదివిన స్త్రీలు ఇంటికీ, వంటకూ నిర్దేశించబడిన మనుషులం కాదన్న స్పృహను పొందుతూనే, స్నేహం, ప్రేమ, హక్కుగా సాధించుకోడానికి ప్రయత్నించడాన్ని చిత్రించారు రంగనాయకమ్మ. నేటి స్త్రీ సంతోషప్రదమైన వివాహంతో పాటు కుటుంబంలోనూ, సమాజంలోను తన వ్యక్తిత్వానికి ప్రతిభకు గుర్తింపు ఉండాలని, వ్యక్తిగా తనకు వికాసముండాలని కోరుకుంటూంది. ఆ కోరిక ఫలితమే ఆమె భర్తతో, కుటుంబంతో, సమాజంతో తనలో తాను సంఘర్షిస్తూంది. ఆ సంఘర్షణలో నుంచి అనేకానేక సమస్యలు పుట్టుకొస్తున్నాయి. "స్త్రీ సమస్య పూర్తిగా వ్యక్తిగత సమస్య కాదు, స్త్రీ చైతన్య వంతురాలయ్యే కొద్దీ ఒక మేరకు, పురుషుడు సంస్కారవంతుడయ్యే కొద్దీ మరొక మేరకు ఆ సమస్యకు పరిష్కారం దొరకవచ్చు" అంటారు ఆచార్య కాత్యాయినీ విద్మహే.

అస్తిత్వ సంఘర్షణ : సామాజిక దృక్పథం ఉన్న రచయిత్రులు తమ రచనల్లో తరాలుగా ఈ వ్యవస్థలో స్త్రీలు ఇంటి చాకిరీతో ఎంతగా వారి అస్తిత్వాన్ని కోల్పోయారో చెప్పే కథలు కొన్ని అయితే, మరికొన్ని తన అస్తిత్వాన్ని కాపాడుకొనే ప్రయత్నం చేసినవి ఉన్నాయి. స్త్రీ తనను తాను తెలుసుకోవడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా కల్గిన జ్ఞాన చైతన్యాలు ఇప్పటి కథలకు వస్తువులయ్యాయి. అందులో ఒకటి పి. సత్యవతి రాసిన ఇల్లలకగానే పండగౌనా?!

'ఇంటిని చూసి ఇల్లాలిని చూడు' అన్నది మన సమాజం. దాన్ని ఒంటబట్టించుకున్న ఒక యువతి చదువూ సంధ్య, తెలివీ, చాకచక్యం, సమయస్ఫూర్తీ ఉండి కూడా ఆమె వివాహమయ్యాక అత్తారింట భర్త అత్తల మెప్పుకోసం ఇల్లలకడమే ధ్యేయంగా తనను తాను మరచిపోయింది. తన పేరు గుర్తుతెచ్చుకోవడానికి ప్రయత్నించి పోరాడి సాధించడమే కథ. ఇంటిపనిలో పడిన ఇల్లాలు అందం, చదువు, తెలివి ఉండి కూడా తనని తాను అర్పించుకొన్న స్త్రీ అమ్మాయిగానో, అమ్మగానో, భార్యగానో మాత్రమే మిగిలిపోతుంది తప్ప ఆమెకంటూ ఒక గుర్తింపులేదన్నది ఈ కథలో స్పష్టమవుతుంది.

స్త్రీ తాత్విక ధోరణిలో తానెవరిననే ప్రశ్నతో తనను తాను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంది. స్త్రీ అంటే గృహిణీ, భార్య, తల్లి, కూతురు ఈ పాత్రలు పోషించటం తప్ప మరొకటి కాదా? తన ఇష్టాలు, శక్తులు, ఉనికి వీటితో కూడిన "తన" గురించి తెలుసుకోవడానికి ఆధునిక స్త్రీ పడుతున్న తపన ఇల్లలుకుతూ మరచిపోయిన ఇల్లాలు నిరూపిస్తుంది. ఒక్క స్త్రీ కాదు. స్త్రీలోకమంతా తమ అస్తిత్వాన్ని మరచిపోయిందనేది స్పష్టం చేస్తుంది ఈ కథ.తరతరాలుగా ఇంటిపనిలో పడి

రేపటి సంచికలో

సరైన నిర్ణయం

అప్పుడే ఆఫీస్ నుండి ఇంట్లోకి అడుగు పెట్టిన శ్రీనివాసరావుకి ఇంట్లోని వాతావరణం ఏదో మార్పుని గోచరిస్తోంది. అతని అక్క సుమతి హాల్ లో సోఫాలో కూర్చుని మూడు సంవత్సరాల మనవరాలు నిత్యను ఒడిలో పెట్టుకుని ఏదో ఆలోచిస్తోంది.

"అక్కా ఎప్పుడొచ్చా"వంటూ ఆప్యాయంగా పలకరించిన తమ్ముడిని చూస్తూ "ఉదయం పదకొండు గంటలకు వచ్చానురా శ్రీనూ. ఎందుకో నిత్యను, వల్లిని చూడాలనిపించింది. తెల్లవారుఝామున బస్‌కి బయలదేరి వచ్చాను. మళ్లీ రేపు రాత్రి బస్ కు వెళ్లిపోతానురా".

"అదేమిటి అక్కా మరో నాలుగు రోజులు ఉండి వెళ్ల వచ్చు కదా? ఏమంత కొంపలు మునిగిపోతున్నాయని వెంటనే బయలదేరాలి"?

"ఈ మాత్రమేనా రాగలిగానురా శ్రీనూ, ఎక్కడకూ కదలాలని పించడం లేదు. పోనీ వల్లినీ నిత్యనూ నా దగ్గరే పెట్టుకుందామనుకుంటే మా ఇంటి పరిస్తితులు తెలుసు కదా".

"శేఖర్ లో ఏ మార్పూ రాలేదా అక్కా"?

"ఏమీ మార్పు లేదురా శ్రీనూ, వాడికి త్రాగుడు మరీ ఎక్కువైంది. ఇంట్లో నుండే వర్క్ కాబట్టి ఆ సమయానికి ఏదో పనిచేసుకుంటున్నాడు".

"పెళ్లి చేస్తే మారుతాడేమో అక్కా"!

"పెళ్లా! ఆ మాట ఎత్తావంటే ఇంట్లోనుండి పోతానంటున్నాడు.

ఏమి ప్రేమలో గానీ, తాను ప్రేమించిన సుధీరను మరచిపోలేనంటాడు. ఆ అమ్మాయేమో వీడిను కాదని అమెరికా సంబంధం వస్తే పెళ్లి చేసుకుని వెళ్లిపోయింది. మరో అమ్మాయిని ఎవరినీ తన జీవితంలోకి రానివ్వడుట. ఆడపిల్లల మీద నమ్మకం లేదట" సుమతి చీర చెంగుతో కళ్ల నీళ్లను తుడుచుకుంటోంది. "పెద్దవాడు మోహన్ అర్ధాంతరంగా చనిపోయాడు. వీడు చూస్తే ఇలాగ? నా ప్రాణం వల్లీ, నిత్యల పట్ల కొట్టుకుపోతోంది.

నీ కూతురు వల్లి నా చేతుల్లోనే పెరిగింది చిన్నప్పటి నుండి. మేనకోడలని ముచ్చటపడి మోహన్ కి ఇచ్చి పెళ్లిచేసాను. దురదృష్టం కాకపోతే హాయిగా కాపురం చేసుకుంటున్న ఇద్దరినీ విధి విడదీయడమేమిటి? బైక్ ఏక్సిడెంట్ లో వాడు చనిపోవడమేమిటి?" ఆవిడ కు దుఖంతో గొంతుకు గద్గదమవుతోంది.

"ఊరుకో అక్కా. మనం ఏడ్చినంత మాత్రాన మోహన్ తిరిగి వస్తాడా? విధి దాని నుదుటి మీద అలా వ్రాసి పెట్టాడు. దాన్ని అలా చూస్తుంటే మాకూ దుఖం ఆగడం లేదు. ఏమి చేయగలం" అంటూ ఆయన లోపలికి వెళ్లిపోయాడు.

సుమతి, శ్రీనివాస్ అక్కా తమ్ముళ్లు. ఇద్దరి మధ్య ప్రేమాభిమానాలు ఎక్కువే. సుమతి కి ఇద్దరూ మగపిల్లలు అవడంతో తమ్ముడి కూతురు శ్రీవల్లి అంటే చాలా ప్రేమ. తెల్లగా రబ్బరు బొమ్మలా మెరిసిపోయే శ్రీవల్లి ని చిన్నతనం నుండీ తన దగ్గరే పెట్టుకుని చూసుకుంది. సుమతి భర్త హైద్రాబాద్ లో ఒక ప్రైవేట్ కంపనీలో పనిచేసేవాడు. శ్రీనివాసరావు నిజామాబాద్ మున్సిపల్ కార్పరోషన్‌లో సెక్షన్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. మేనకోడలి మీద మమకారంతో తన పెద్ద కొడుకు మోహన్‌కు చేసుకోవాలనుకుంది. సుమతి దగ్గర శ్రీవల్లి హాయిగా ఆనందంగా ఉంటుందని శ్రీనివాస్ దంపతు లు కూడా వల్లిని మోహన్ కిచ్చి పెళ్లి చేయడానికి ఇష్టపడ్డారు. మోహన్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివి "మోదీ బిల్డర్స్"లో ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. రెండోవాడు శేఖర్. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విప్రోలో పని చేస్తున్నాడు. శ్రీవల్లి, మోహన్, సుమతీ, అందరూ హైద్రాబాద్ లో ఒకే ఇంట్లో ఉండేవారు. మోహన్ కు పెళ్లైన రెండు సంవత్సరాలకు సుమతి భర్త హార్ట్ ఎటాక్ తో చనిపోయాడు. వల్లి అప్పుడు మూడో నెల గర్భవతి. భర్త మరణం సుమతిని కృంగతీసింది. మోహన్, వల్లీ సుమతి కి ఎంతో ధైర్యం చెప్పి ఒక మనిషిగా చేసారు.

వల్లికి నెలలు నిండాయి. పురుడు హైద్రాబాద్ లోనే అని సుమతి అంటే సరేనని పురుటి కి నెలరోజుల ముందే వల్లి తల్లి పద్మావతి హైద్రాబాద్ వల్లి అత్తగారింటికి వచ్చేసింది. పండంటి పాపాయిని ప్రసవించింది వల్లి. సుమతి భర్త పేరు నిత్యానంద్ మూలాన పాపకి నిత్య అని పేరు పెట్టుకున్నారు. సుమతికి మనవరాలే లోకం. పాపాయి పెంపకంలో భర్త పోయిన దుఖాన్ని మరచిపోసాగింది.

శ్రీవల్లికి ఒక అన్నయ్య. పేరు శాంతి స్వరూప్. నిజామా బాద్ లోనే స్టేట్ బ్యాంక్ లో ఆఫీసర్ గా పనిచేస్తున్నాడు. శ్రీవల్లి కి వివాహమైన సంవత్సరం తరువాత అతనికి కూడా వివాహమైంది. అతని భార్య స్నేహ కూడా అక్కడే ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో హెచ్ ఆర్ డి విభాగంలో పనిచేస్తోంది. ఎమ్.బి.ఏ చదివింది. నిత్య పుట్టిన సంవత్సరానికి వారికి కూడా ఒక పాప పుట్టింది. పాప పేరు అవని. కొడుకూ, కోడలు ఉదయాన్నే ఆఫీసులకు వెళ్లిపోతే పద్మావతి మనవరాలిని, ఇంటిని చూసుకుంటూ ఉంటుంది.

కాలం ఒక్కలా సాగిపోతే అసలు సమస్యలే ఉండవు. మోహన్ తమ్ముడు శేఖర్ కు పెళ్లి చేయాలని సంబంధాలు చూస్తుంటే ఒకరోజు చెప్పాడు తాను తన కొలీగ్ సుధీరను ప్రేమించానని ఆమె కులం వేరని. సరే శేఖర్ ఇష్టాన్ని కాదనడం ఎందుకని ఒప్పుకున్నారు. పెళ్లి ముహూర్తాలు పెట్టుకోవాలనుకుంటున్నారు. ఒకరోజు మోహన్ ఆఫీస్ నుండి రాత్రి లేట్ గా వస్తుంటే స్పీడ్ బ్రేకర్ దగ్గర బైక్ స్కిడ్ అవడం అతని తలకు బలమైన దెబ్బ తగలడంతో కోమాలోకి వెళ్లిపోయాడు. రెండు వారాలు మృత్యువుతో పోరాడి ఇంక పోరాడలేక ప్రాణం వదిలాడు.

భర్త మరణం, పెద్ద కొడుకు మరణం సుమతిని అతలాకుతలం చేసాయి. శ్రీవల్లి దుఖాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదు. పిచ్చిదానిలా శూన్యంలోకి చూస్తూ గడిపేది. అక్కడ ఉంటే మోహన్ జ్ఞాపకాలతో పిచ్చిది అవుతుందేమోనన్న భయంతో శ్రీనివాసరావు పద్మావతి వల్లిని తమతో నిజామాబాద్ కి తీసుకు వచ్చేసారు. కాలం తనకు వేటితోనూ పనిలేదనుకుంటూ తిరిగిపోతోంది. ఈ లోగా శేఖర్ ప్రేమించిన సుధీర శేఖర్ ను పెళ్లి చేసుకోనని అమెరికా మీద మోజుతో అమెరికా సంబంధం చేసుకుని వెళ్లిపోయింది. మోహన్ ను ఎంతగానో అభిమానంచే శేఖర్ అన్నయ్య దూరం అయ్యాడనే బాధ ఒకవైపు, తాను ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించిన సుధీర తనను మోసం చేసిందన్న ఆవేదన మరోవైపు అతనిని త్రాగుడుకి అలవాటు చేసింది. ఏదో దుఖాన్ని మరచిపోదామని అప్పుడప్పుడు డ్రింక్ చేసే శేఖర్ కు ఆ డ్రింకే అతనిని సేద తీరుస్తూ త్రాగుడికి బానిసను చేసింది.

శేఖర్ తన కళ్ల ఎదుటే అలా పతనమవడం సుమతి భరించలేక పోతోంది. వల్లిని, మనవరాలు నిత్యనూ చూడాలని తమ్ముడింటికి వచ్చింది.

ఆ రోజు సాయంత్రం స్నేహ ఆఫీస్ నుండి ఇంటికి వచ్చేసరికి అవని జ్వరంతో మంచం మీద పడుకుని ఉంది. ఇంట్లో ఏమిటో హడావిడిగా అనిపించింది స్నేహకు. అవని దగ్గర ఎవరూ లేరు. ఆడపడచు అత్తగారు కనిపించారు. ఒళ్లో నిత్యను కూర్చోపెట్టుకుని ఏవో కబుర్లు చెపుతున్నారు. అవని జ్వరంతో మూలుగుతుంటుంటే ఎవరూ అవనిని పట్టించుకోవడం లేదన్న అసహనంతో వంటింట్లో కాఫీ కలుపుతున్న అత్తగారి దగ్గరకు వచ్చింది.

స్నేహను చూస్తూనే అత్తగారు "వచ్చావా స్నేహా, మా ఆడపడుచు సుమతి వచ్చింది నీవూ స్వరూప్ ఆఫీసులకు వెళ్లగానే. మీ మామయ్యగారు కూడా వచ్చేసారు ఆఫీస్ నుండి. నీకూ కాఫీ ఇస్తానుండు" అనగానే తారాజువ్వలా లేచింది స్నేహ.

రేపటి సంచికలో

గ్యారంటీ పథకాలే.. కాంగ్రెస్‌ను గ్యారంటీగా గెలిపిస్తాయి

- శ్రీ అభయాంజనేయస్వామికి 108 కొబ్బరికాయలు కొట్టిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్

జవహర్ నగర్, ఏప్రిల్ 20, జనం సాక్షి :
గ్యారంటీ పథకాలే కాంగ్రెస్ను గ్యారంటీగా గెలిపిస్తాయాని, ఇందిరమ్మ రాజ్యంలో పేదల కుటుంబాల్లో వెలుగులు విరజిమ్ముతాయని, మల్కాజిగిరి గడ్డాలో... మూడు రంగుల జెండానే ఎగురుతుందని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డి గెలవాలని కోరుతూ జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కార్పొరేషన్‌కలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాల పార్టీలు బిత్తరపోతున్నాయని, కాంగ్రెస్ గెలుపును ఎవ్వరు ఆపలేరని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రగతే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజాపాలనను అందజేస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డి గెలుపు సునాయాసమేనని, దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలీయమైన శక్తిగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు నిహారికగౌడ్, మెట్టు ఆశాకుమారి, ప్రేమల, శ్రీనివాస్, శ్రీకాంత్, సాయి, వేణు, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సదానంద్, రాజుయాదవ్, యూత్ అధ్యక్షుడు వినయ్ కుమార్, మెట్టు వెంకన్న, ప్రణీత్, మనోధర్‌రెడ్డి, అనంతలక్ష్మి, వెంకటేశ్వర్లు, యాదగిరియాదవ్, మిట్టు, శ్రీకాంత్, మహిళ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది

- మెహపూరితమైన మాటలు చెప్పి పదేళ్ళు దేశాన్ని నాశనం చేసింది బిజెపి ప్రభుత్వం
- కెసిఆర్ కుటుంబం అవినీతి కేసులో జైలుకెల్లడం ఖాయం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 20(జనంసాక్షి) :
కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శనివారం తాండూర్ మండలం లోని నారయణపూర్ ,వీర్ శెట్టిపలి, గోనూర్ చెన్ గెస్ పూర్ తో పాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటేయ్యడం వల్ల తాండూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ గెలిచింది.రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఒక్క ఓటు కాంగ్రెస్ పార్టీ కి వేస్తే వందరోజులోనే రాష్ట్రంలో ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగిందని అన్నారు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు అబద్ధాలు చెబుతూ మళ్ళీ ఓసారి ఓట్లు అడగటానికి వస్తున్నారని, ఈ సారి మీరందరూ హస్తం గుర్తుకు ఓటేసి ఈ మెసపూరితమైన పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. అలాగే మే 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు,బూత్ స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పిడుగు పడి రెండు ఆవులు మృతి

బషీరాబాద్,ఏప్రిల్ 20 (జనం సాక్షి) :
బషీరాబాద్ మండల పరిధిలోని దామర్ చేడ్ గ్రామంలో శనివారం రోజున సాయంత్రం నాలుగు గంటల సమయంలో అకాల వర్షానికి బ్రహ్మం తండ్రి ఎల్లప్ప అన్నే రైతు ఆవులు పిడుగు పడి రెండు ఆవులు మృతి చెందినట్టు గ్రామస్తులు,రవీందర్ తెలిపారు.ఆవుల పైన జీవనోపాధి కొనసాగిస్తున్నాడని,రైతుని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పిడుగుపాటుకు రెండు పాడి ఆవులు మృతి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20(జనం సాక్షి) :
యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామం లో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంలో పడిన పిడుగుపాటుకు రైతు ఆర్ల నర్సిరెడ్డికి చెందిన రెండు పాడి ఆవులు మృతి చెందాయి.

ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగ ఆవులు మృత్యువాత పడడంతో, చనిపోయిన ఆవుల ను చూసి రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఒక్కొ ఆవు విలువ సుమారు 80వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. తనను ప్రభుత్వం ఆదుకొని నష్టపరి హారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు

పార్టీ క్యాడర్ అభిప్రాయం మేరకు

భారాసను వీడను



- క్యాడర్‌తో సుదీర్ఘంగా చర్చించి, ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఎప్రిల్ 20 (జనం సాక్షి) :
రాజేంద్రనగర్‌లో పార్టీ మార్పుపై ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సతమతమౌతున్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం రాజేంద్రనగర్, గండిపేట్ మండలంలో క్యాడర్ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు భారాసను వీడిను కానీ, కాంగ్రెస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గత 10 సంవత్సరాల నుండి పార్టీ మాకు ఎలాంటి అన్యాయం చేయలేదని, పార్టీలో న్యాయంగా ఉన్నామని మరోసారి పార్టీ నాయకులతో సుదీర్ఘంగా చర్చించి సమిష్టి నిర్ణయంగా తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్‌లోకి వెళితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని, అలాగే పార్టీ క్యాడర్‌లో పలు పదవులు పోదడంతోపాటు, నూతన క్యాడర్‌లో సమస్యలు తలెత్తుతాయని పలువురు ముఖ్య నాయకులు ఎమ్మెల్యేకు సూచించారు. దీంతో ఎమ్మెల్యే పార్టీ మారడంపై విరమించుకున్నట్లు తెలుస్తుంది. మరికొన్ని రోజుల్లో క్యాడర్, నియోజకవర్గ ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యకర్తల అభిప్రాయంతో పార్టీ మారను అని చెప్తున్నప్పటికీ, మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటమన్నారు. మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తాను అని తెలిపారు.

బిజెపిని ఓడించండి

- గడిచిన పదేండ్లలో విపరీతంగా ధరల పెరుగుదల
- జగన్, చంద్రబాబు, రేవంత్ రెడ్డి మోడీకి భయపడుతున్నారు
- పినరై విజయంపై కేసులు సరికాదు
- సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :
బిజెపికి మరోసారి అవకాశం ఇవ్వకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు.పార్టీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసిఐఎల్ చౌరస్తాలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి అధ్యక్షతన 'బిజెపిని ఓడిద్దాం–ప్రజాస్వామ్యా న్ని, దేశాన్ని కాపాడుదాం' అని బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బివి రాఘవులు మాట్లాడుతూ కాంగ్రెస్ మీద ప్రేమ కంటే బిజెపిని ఓడించడమే మా ప్రధాన్ లక్ష్యం అన్నారు. గడిచిన పదేండ్లలో కనీవినీ ఎరుగని రీతిలో ధరలు పెరిగాయి అన్నారు. కానీ జీతాలు పెరగలేదు అన్నారు. బీజేపి మళ్ళీ గెలిస్తే సినిమా చూపిస్తారు అన్నారు. కొత్త నాలుగు లేబర్ కోడ్స్ తో, కార్మికులకు నష్టం అన్నారు. బీఆర్ఎస్ గడిచిన పదేండ్లలో కనీస వేతనం చట్టం మార్చలేదు అన్నారు. మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే 3 నల్ల చట్టాలు మళ్ళీ వస్తాయి అన్నారు. బిజెపి మళ్ళీ అధికారంలోకి వస్తే కార్మికులు హక్కులను కోల్పోవాలి వస్తుంది అన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ను రద్దు చేస్తే రేషన్ బియ్యం కూడా అందవున్నారు. బిజెపి మైనార్టీల హక్కులను కాల రాస్తోంది అన్నారు. బిజెపి పౌరసత్వ చట్టాలను మార్చేస్తున్నారు అన్నారు.

సిఏఏకు ఇప్పటి వరకు రూల్స్ లేవని, బిజెపి మళ్ళీ అధికార

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
21 ఏప్రిల్ 2024
తెలంగాణ

ఈద్ మిలాప్ లాంటి కార్యక్రమం వలన ప్రజల మధ్య ఐకమత్యం, మత సామరస్యం, సోదరభావం పెంపొందుతాయి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంజిల్లా ఎప్రిల్ 20 (జనంసాక్షి): భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని, ఈ విషయంలో భారతదేశం మిగతా దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. షాదీ ఖానాలో జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన జరిగిన జరిగిన ఈద్ మిలాప్ (పండగ కలయక) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈద్ మిలాప్ కార్యక్రమం చాలా గొప్పదని దీని ద్వారా సమాజంలో ప్రజల మధ్య ఐకమత్యం, మతసామరస్యం, సోదరబావము పెంపొందుతాయన్నారు అందుకే భారతదేశము అనేక మతాల సాంప్రదాయాల నిలయమని భిన్నత్వంలో ఏకత్వం అని దీని ప్రత్యేకత అని దీని అందరూ కాపాడుకోవాలని అన్నారు .ముఖ్య వక్తగా విచ్చేసిన హనుమాన్ దేవాలయం పూజారి ఇంగువ అజయ్ కుమార్ శర్మ మాట్లాడుతూ మనం మంచి వ్యక్తులుగా మారాలంటే తప్పనిసరిగా దైవ సూత్రాలు ఆధారంగా జీవించాలన్నారు మనందరికీ సృష్టికర్త ఒకడని ఆయన మాటల్ని మనం అర్థం చేసుకోలేకపోవటం వల్లే సమాజంలో అలజడలు చెలరేగుతున్నాయన్నారు మనిషి సత్యం మాట్లాడుతూ ధర్మంగా బ్రతకాలి మనందరం పరస్పరం సోదరులుగా మెలుగుతూ ధర్మ మార్గంలో నడిస్తే దేవుడు కూడా సంతోషిస్తాడన్నారు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. మరొక అతిథి చెర్చి పాస్టర్ జాకబ్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ బైబిల్ గ్రంథం కూడా పరమత సహనాన్ని సోదర భావాన్ని బోధిస్తుందన్నారు మనిషి తన వలె తన పొరుగు వారిని ప్రేమించాలన్నారు పరస్పరం సోదరులుగా మెలుగుతూ దైవ సూత్రాల ప్రకారం జీవితం గడిపితే సుఖ సంతోషాలతో ఉంటామన్నారు. చివరిగా జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాదిఖ్ అహ్మద్ మాట్లాడుతూ మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మనమంతా ఒక్కటేనని, కులమతాలకు అతీతంగా ఒకరి సుఖదుఃఖాలను మరోకరు పంచుకుంటూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. మనుషులంతా ఒక్కటేనని, కులమతాల హెచ్చుతగ్గులు లేవని, ఉన్నదాంతో తృప్తి పడుతూ, మంచివారిగా జీవించాలి రంజాన్ ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని అన్నారు. ఒకరి పండుగలు పర్వదినాలు మరోకరు పంచుకుంటే ప్రేమానురాగాలు ఆప్యాయత అనుబంధాలు పెరుగుతాయని అన్నారు. దివ్య ఖుర్ఆన్ బోధనలు మానవాళికి ఇహంలోనూ, పరంలోనూ దారిచూపుతాయని, మంచి, చెడుల విచక్షణ చూపే ఈ గ్రంథం రమజాన్ నెలలో అవతరించిందని అందుకుగాను రమజాన్ నెలకు ప్రాముఖ్యం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ అర్ జీవన్ కుమార్ , బుద్ధిస్ట్ పిడమర్తి వి సిద్దార్ద , జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, షేక్ రఫీ సభ్యుల , ఖలిల్ అహ్మద్ ఖాన్, అబ్దుస్ సుబూర్, అబ్దుల్ ముజీబ్ ,యూసఫ్ షరీఫ్, గౌస్ ,నిజాముద్దీన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, హుస్సేన్ బీ, ఖాసిమ షాహిన్, సభ్యులు గౌసియ, నస్రీన్ , హాజిరా, సీమ అతహర్ , అఫ్రోజ్, సమీన, ఆరిఫా, జాహెరా స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు అమీర్ ఒసామా, పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హలీం, గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షురాలు ఖదిజతుల్ కుబ్రా , సెక్రటరీ సీమా నాజనీన్, యం పి జె జిల్లా అధ్యక్షులు ఖాసిం, రాయల నాగేశ్వరావు ,సాదు రమేష్ రెడ్డి ,తుపాకుల ఎలగొండ స్వామి, పుచ్చకాయల వీరభద్ర, మహమ్మద్ అఫ్రూప్, అహసన్, చంద్ర శేఖర్ , రాము, మధు,వెంకన్న మరియు పట్టణ పలువురు ముస్లిం మరియు ముస్లిమేతర సోదరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓటు ఆవశ్యకతపై వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్సజెండర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం కల్పించిన సదుపాయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జిల్లాలో మొత్తం వృద్ధులు 17216 మంది ఉండగా వారిలో 85 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు 6425 మంది , ట్రాన్స్ జెండర్స్ 55, అంగవైకల్యం ఉన్నవారు 13421 మంది అని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో గుర్తించిన కేంద్రాల్లో ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా 729 వీల్ చైర్, ఆటో సదుపాయం, వాలంటరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులు 96 శాతం ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు , ట్రాన్స్ జెండర్స్ కు ఓటు అవశ్యకతపై స్వీప్ కార్యక్రమాలు సంబంధిత శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. పోలింగ్ రోజున 85ఏళు ్ల పై బడిన అలాగే మంచానికే పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా పటిష్ఠ చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ ల 729 ప్రాంతాల్లో సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగులు నయీమ్, కె.సైదులు, లింగయ్య, చింత సతీష్,మదనచారి, జహీర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈసీఐ నిబంధనల మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు సంతృప్తిని ఇచ్చాయని, హోమ్ ఓటింగ్ 96 శాతం సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.ఈ సారి కూడా అదే సదుపాయాలు కల్పించడంతో నూరు శాతం ఓటింగ్ జరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ట్రాన్స్ జెండర్స్ శ్రీలేఖ, రవలి, సాక్షి, చందిని మాట్లాడుతూ సమాజంలో తమపై ఎలాంటి వివక్ష చూపకుండా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కల్పించిన సదుపాయాలతో నేరుగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటున్నామని, గత అసెంబ్లీ లో ఓటు హక్కును వినియోగించుకున్నామని, ఈ సారి కూడా ఓటు సద్వినియోగం చేసుకుంటామని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఐడీ కార్డులు అందజేసారని వారు గుర్తు చేశారు.ఈ సమావేశంలో డిడబ్ల్యుఓ వెంకటరమణ, సిడిపిఓలు కిరణ్మయి, శ్రీవాణి, శ్రీజ, రూపా, సాయి గీత సూపర్ వైజర్లు, జగతి కళాశాల ప్రిన్సిపాల్ మెగోమి, దివ్యాంగ విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ పార్లమెంట్‌ను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నాం : మంత్రి ఉత్తమ్

చింతలపాలెం (జనంసాక్షి) : సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంట్ ఎన్నిక సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ అత్యధికంగా మెజార్టీతో గెలుస్తున్నామని,రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందని,ఈ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుందన్నారు, బిజెపిని నమ్మే వాళ్ళు లేరని,ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు నేను అండగా ఉంటానని మండలాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత నాదని తాగునీటి సమస్య రాకుండా లిఫ్ట్ నడిపే బాధ్యత తీసుకొని ఎప్పటి కప్పుడు అధికారులతో మాట్లాడుతున్నానని ప్రతి రైతు ఆవేదన తెలుసని కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి అన్నారు.అనంతరం మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ హుజూర్నగర్ లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని నల్లగొండ పార్లమెంటును అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యువజన నాయకులు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నల్లగొండలో మూడో రోజు ఏడు నామినేషన్లు

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 20,(జనంసాక్షి) : నల్లగొండ పార్లమెంటు పరిధిలో శనివారం మొత్తం7గురు స్వతంత్ర అభ్యర్థులు,10 సెట్లు నామినేషన్ లు దాఖలు చేశారు. లోకసభ ఎన్నికల అభ్యర్థులుగా కుక్కల వెంకన్న ఒక సెట్ నామినేషన్, పాలకూరి రవి ఒక సెట్ మినేషన్,పాలకూరి రమాదేవి ఒక సెట్ నామినేషన్,పనస వెంకటేశ్వర్లు రెండు సెట్లు నామినేషన్,గంగిరెడ్డి కోటిరెడ్డి రెండు సెట్లు నామినేషన్, తండు ఉపేందర్ గౌడ్ రెండు సెట్లు నామినేషన్,మారం వెంకట్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ లను దాఖలు చేశారు.రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా చేపట్టాలి

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 20(జనంపాక్షి) వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు పాల్గొని, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ధన, మద్యం, ప్రలోభాల నియంత్రణ కు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. లోకసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి రూ. 95 లక్షల ఖర్చు పరిమితి ఉందన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసినప్పటి నుండి ఖర్చు అభ్యర్థి ఖాతాలో చూపాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ప్రచార ఖర్చంతా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ర్యాలీలు, సభలు, వాహనాల ద్వారా ప్రచారంపై నిఘాపెట్టాలన్నారు. ప్రచారానికి, వివిధ అనుమతులకు అయిన ఖర్చు అభ్యర్థికి తెలియజేయాలని, ఖర్చు రిజిస్టర్లు అభ్యర్థులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, అభ్యర్థుల ఖర్చుకు సంబంధించి షాడో రిజిస్టర్లు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించరాదు : జిల్లా ఎస్పి చందనా దీప్తి

నల్గొండటౌన్, ఏప్రిల్ 20(జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల నామినేషన్లు దాఖల సమయంలో రాజకీయ అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నడుచుకోవాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీల తరుపున అభ్యర్థులు నామినేషన్ల దాఖలు ఊరేగింపు కార్యక్రమం కొరకు అనుమతి పొందాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందుగా పోలీసు శాఖ అధికారులకు సమాచారం అందించాలి,అభ్యర్థి అనుమతి పొందిన వాహనాలు మాత్రమే వాడాలని అన్నారు.రాజకీయ పార్టీలు అభ్యర్థి నామినేషన్ దాఖలు ఊరేగింపు సమయంలో ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని, కుల, మత, ప్రాంత, వర్గ విబేధాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడరాదు అన్నారు. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగిచుటకు సంబంధిత అధికారుల నుండి అనుమతి పొందాలి. అభ్యర్థి వాహనాలకి రిటర్నింగ్ అధికారి నుండి ముందస్తు అనుమతి పొందవలసి ఉంటుంది మరియు రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్‌ను ఒరిజినల్ కాఫీ ప్రదర్శించాలి. వాహనం యొక్క విండ్‌స్క్రీన్‌పై పర్మిట్ వాహనం నంబర్ మరియు అభ్యర్థి పేరు ఎవరికి అనుకూలంగా జారీ చేయబడిందో తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఒక అభ్యర్థి ఊరేగింపుతో నామినేషన్ దాఖలు చేయడానికి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలోకి రావడానికి అనుమతించబడే వాహనాల గరిష్ట సంఖ్య 3 కి మాత్రమే పరిమితం చేయబడింది మరియు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశించడానికి అనుమతించబడే వ్యక్తుల గరిష్ట సంఖ్య అభ్యర్థి తో సహా 5 గురికీ మాత్రమే ప్రవేశం ఉంటుంది.నామినేషన్ సమయంలో రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఎవరైనా తప్పుడు అఫిడవిట్ ను సమర్పించడం లేదా అభ్యర్థి సమర్పించిన అఫిడవిట్ లో కొంత సమాచారాన్ని దాచిపెట్టి అఫిడవిట్ ను సమర్పించకూడదు.

స్వతంత్ర అభ్యర్థిగా షేక్ బాజి బాబా నామినేషన్ దాఖలు

ఖమ్మం టౌన్, ఏప్రిల్20(జనంసాక్షి): ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో మూడో రోజు రెండు నామినేషన్లు స్వీకరించినట్లు ఖమ్మం రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థిగా షేక్ బాజి బాబా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, ఆధార్ పార్టీ తరపున కుక్కల నాగయ్య రెండో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్నికల అధికారులతో రివ్యూ మీటింగ్

హుజూర్ నగర్, ఏప్రిల్ 20 (జనంసాక్షి): ఎన్నికల అధికారులతో రివ్యూ మీటింగ్ సూర్యాపేట జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అధ్యక్షతన శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఎన్నికల అధికారులతో రివ్యూ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ పార్లమెంటు పరిధిలోని హుజూర్ నగర్ సెగ్మెంట్ లోని ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నియోజకవర్గంలోని సెక్టార్ అధికారులు, వివిధ రకాల టీం అధికారులను రివ్యూ చేయడం జరిగింది. ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చెక్ పోస్ట్ లలో నిరంతరం తనిఖీలు చేపట్టాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా అమలు అయ్యేవిధంగా చూడాలని , సెక్టార్ అధికారులు హోం ఓటింగ్ సరిగ్గా జరిగే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ నాగార్జున రెడ్డి, ఏడు మండలాల ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం ఏప్రిల్20(జనంసాక్షి) : ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగవద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆశ, ఎ.ఎన్. ఎం. ల వద్ద, అంగన్ వాడీలలో ఓ.ఆర్.ఎస్. ద్రావణం అందుబాటులో ఉంచినట్లు, పి.హెచ్.సి. ల యందు ఓ.ఆర్.ఎస్. ద్రావణం, ఐ.వి. ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపీని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను ధరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. వేడి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలనీ, వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి, వెలుతురు ఆడడానికి తలుపులు, కిటికీలను తెరవాలని, ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలని, ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు నొప్పికి దారి తీయవచ్చని అన్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలతో ఉన్న ఇట్టి పోస్టర్లు ప్రదర్శించాలని, బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, ఎస్డీపివో నీలోహన, అధికారులు తదితరులు ఉన్నారు.

భారత్‌లో ఎలాన్ మస్క్ పర్యటన వాయిదా

టెస్లా చీఫ్ ఎలాన్‌మస్క్ భారత్ పర్యటన వాయిదా పడింది. విద్యుత్ కార్ల తయారీ సంస్థకు చెందిన అతి ముఖ్యమైన బాధ్యతల కారణంగా తన పర్యటన ఆలస్యమవుతోందని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. మీడియా కథనాల ప్రకారం.. ఆయన ఈ నెల 21, 22 తేదీల్లో మనదేశంలో పర్యటించాల్సి ఉంది. ఈ రెండు రోజుల ప్రణాళికలో ప్రధాని మోదీ-మస్క్ కీలక భేటీ కూడా ఒకటి. అనంతరం వారు పెట్టుబడుల గురించి ప్రకటన చేస్తారని అంతా భావించారు.ఈ ఏడాదిలో భారత పర్యటన, ప్రధాని మోదీ భేటీని ధ్రువీకరిస్తూ కొద్దిరోజుల క్రితం మస్క్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇటీవల దీని గురించి ప్రధాని మోదీని అడగ్గా.. "భారత్‌కు పెట్టుబడులు రావాలని నేను కోరుకుంటా. ఇక్కడ ఎవరు పెట్టుబడి పెట్టారనేది ముఖ్యం కాదు. కానీ, తయారీరంగంలో మన దేశ ప్రజల స్వేదం ఉండాల్సిందే. మన మాతృభూమి ప్రత్యేకత ఉండాలి. అప్పుడే మన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి" అని వ్యాఖ్యానించారు.ఈసందర్భంగా తన అభిమానిని అంటూ మస్క్ చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందిస్తూ.. "మోదీ మద్దతుదారును అంటూ మస్క్ చెప్పారు. వాస్తవానికి ఆయన భారత్‌కు మద్దతుదారు. 2015లో నేను టెస్లా ఫ్యాక్టరీని సందర్శించినప్పుడు ఆయన తన కార్యక్రమాలను రద్దు చేసుకుని మరీ నాతో సమావేశమయ్యారు. తన ఫ్యాక్టరీ మొత్తాన్ని చూపించారు. ఆయన దృక్పథం ఏంటో నాకు అర్థమైంది" అని తెలిపారు.భారత్‌లోకి టెస్లా ప్రవేశంపై గతకొన్నేళ్లుగా చర్చ జరుగుతోంది. అత్యధిక జనాభా ఉన్న దేశాల్లో విద్యుత్తు కార్ల వినియోగం అవసరమని గతంలో మస్క్ అభిప్రాయపడ్డారు. తయారీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలం కోసం టెస్లా వివిధ రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించినట్లు సమాచారం. మహారాష్ట్ర, గుజరాత్ ఆకర్షణీయ ప్రతిపాదనలను వారి ముందుంచినట్లు, తెలంగాణ ప్రభుత్వంతోనూ చర్చలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు 2-3 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టొచ్చని సమాచారం. ఈ నేపథ్యంలోనే, ఈ కుబేరుడు పలువిషయాల్లో మనకు అనుకూలంగా స్పందిస్తున్నారు. యూఎన్ఎస్సీలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లేకపోవడం అసంబద్ధమని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు.

ఆరోగ్య బీమా కొనుగోలుకు

వయో పరిమితి తొలగింపు

దిల్లీ: ఆరోగ్య బీమాకు సంబంధించి బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ కీలక మార్పులు చేసింది.పాలసీల కొనుగోలుకు ఉన్న వయోపరిమితిని తొలగించింది. ఏప్రిల్ 1 నుంచి ఈ మార్పు అమల్లోకి వచ్చింది. ఇంతకుముందు కొత్త ఇన్సూరెన్స్ పాలసీ కొనుగోలు చేయాలంటే గరిష్ఠ వయోపరిమితి 65 ఏళ్లుగా ఉండేది. ఇకపై వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా ఆరోగ్య బీమా పొందొచ్చు. ఇక అన్ని వయసుల వారికీ బీమా సంస్థలు పాలసీలను జారీ చేయొచ్చు."ఇకపై అన్ని వయసుల వారికీ ఆరోగ్య బీమాను ఇన్సూరెన్స్ సంస్థలు జారీ చేయొచ్చు. సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పిల్లలు, గర్భిణులలు సహా కాంపిటెంట్ అథారిటీ పేర్కొన్న అన్ని వయసుల వారికి అనుగుణంగా బీమా సంస్థలు తమ ప్రొడక్టులను డిజైన్ చేయొచ్చు" అని ఐఆర్‌డీఏఐ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ నిర్ణయం వల్ల మరింత మందికి ఆరోగ్య సంరక్షణ అందించడంతో పాటు, కంపెనీలు తమ ఉత్పత్తులను వివిధీకరించుకోవడానికి వీలు పడుతుంది. సీనియర్ సిటిజన్లు వంటి నిర్దిష్ట వయసుల వారికి ప్రత్యేక పాలసీలు తీసుకురావాలని, వారి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ఛానెల్‌ను ఏర్పాటు చేయాలని బీమా సంస్థలకు సూచించింది. ఐఆర్‌డీఏఐ తాజా నిర్ణయాన్ని పరిశ్రమ వర్గాలు స్వాగతించాయి. దీంతో పాటు ఆరోగ్య బీమాకు సంబంధించి ఐఆర్‌డీఏఐ మరికొన్ని మార్పులు సైతం చేసింది. ముందస్తు వ్యాధుల వెయిటింగ్ పీరియడ్, మారటోరియం పీరియడ్‌లను తగ్గించింది. ఇంతకుముందు నాలుగేళ్లుగా ఉన్న వెయిటింగ్ పీరియడ్‌ను ఇప్పుడు 3 సంవత్సరాలకు కుదించింది. ఈ నిబంధన వల్ల ఒకవేళ మూడేళ్లు నిరంతరం ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తే.. ముందస్తు వ్యాధులను కారణంగా చూపి క్లెయిమ్‌లను బీమా సంస్థలు తిరస్కరించడానికి వీలుండదు. మారటోరియం వ్యవధిని 8 సంవత్సరాల నుంచి 5 ఏళ్లకు తగ్గించింది.

జీవిత బీమాలో క్లెయిం సెటిల్‌మెంట్ ఎలా?

జీవితం అనూహ్యమైంది కాబట్టి.. ఊహించని సంఘటనలు జరిగినప్పుడు కుటుంబాన్ని రక్షించుకోవడానికి చాలా మంది బీమాను కొనుగోలు చేస్తారు.పాలసీదారుడు మరణించినప్పుడు, నామినీలకు పరిహారం అందుతుంది. జీవిత బీమా క్లెయిం సెటిల్‌మెంట్ అనేది బీమా కంపెనీ తన వినియోగదారులకు అందించే అత్యంత ముఖ్యమైన సేవలలో కీలకమైంది. వినియోగదారుల క్లెయిమ్స్‌ను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బీమా కంపెనీలకు ఉంటుంది. జీవిత బీమాయే కాకుండా ఏ బీమా విషయంలోనైనా పాలసీని కొనుగోలు చేసే ముందు, అధిక క్లెయిం సెటిల్‌మెంట్ రేషియో గల మెరుగైన బీమా సంస్థను ఎంచుకోవాలి.ఒకవేళ పాలసీదారుడు మరణిస్తే.. నామినీ అన్ని సంబంధిత పత్రాలను జీవిత బీమా సంస్థకు సమర్పించాలి. హామీ మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. ఒకవేళ బీమా సంస్థ క్లెయిం మొత్తాన్ని పరిష్కరించలేకపోతే రాతపూర్వకంగా పాలసీదారులకు/నామినీలకు తెలియజేస్తుంది. నామినీ.. బీమా సంస్థకు వీలైనంత త్వరగా తెలియజేయాలి. నామినీ జీవిత బీమా సంస్థ సమీప బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా లేదా ఆ సంస్థ వెబ్‌సైట్ ద్వారా క్లెయిం ఫారాన్ని పొందొచ్చు. ప్రస్తుతం అన్ని బీమా సంస్థలు తమ వెబ్‌సైట్లలో ఆన్‌లైన్ దరఖాస్తులను కూడా కలిగి ఉంటున్నాయి. నామినీ.. క్లెయిం సమాచార దరఖాస్తులో పాలసీ నంబర్, పేరు, మరణించిన తేదీ, స్థలం, క్లెయిం లబ్దిదారుడి పేరు మొదలైన వివరాలను తెలపాలి. మరణ దావాను దాఖలు చేయడానికి అవసరమైన అన్ని పత్రాలను సరిగ్గా సమర్పించడం చాలా అవసరం.అంతేకాకుండా, పాలసీదారుడి మరణం పోలీసుల విచారణలో ఉన్నట్లయితే.. ఎఫ్ఐఆర్, అధికారులు జారీచేసిన మరణ ధ్రువీకరణ పత్రం, పోస్ట్‌మార్టం నివేదిక, పంచనామ అవసరం. పాలసీ అమల్లో ఉన్న మూడు ఏళ్లలోపు నామినీ క్లెయిం చేసినప్పుడు, నిజమైన క్లెయిం అవునో కాదో అని నిర్ధరించడానికి బీమా సంస్థ అదనపు విచారణను చేస్తుంది.క్లెయిం సెటిల్‌మెంట్ అనేది ఏ పాలసీదారుడు/నామినీకైనా చాలా ముఖ్యమైనది. పత్రాల సమర్పణ, సమాచారానికి సంబంధించిన కచ్చితత్వం, మరణానికి కారణం, క్లెయిం హామీ వంటి వివిధ అంశాల ఆధారంగా బీమా క్లెయింను సెటిల్ చేయడానికి పట్టే సమయం 30-180 రోజులు. ఎఖీఆంఎ (పాలసీ హోల్డర్స్ ఇంట్రెస్ట్) రెగ్యులేషన్స్, 2002 రెగ్యులేషన్ 8 ప్రకారం.. క్లెయిం సెటిల్‌మెంట్ విషయంలో బీమా హామీ పొందిన వ్యక్తి/నామినీ నుంచి అన్ని డాక్యుమెంట్‌లను స్వీకరించిన తర్వాత, బీమా సంస్థ 30 రోజుల లోపు క్లెయింను పరిష్కరించాలి. కొన్ని సందర్భాల్లో జీవిత బీమా సంస్థ విచారణ చేయవలసి ఉంటుంది. ఇలాంటప్పుడు రాతపూర్వక క్లెయిం నోటిఫికేషన్‌ను స్వీకరించిన ఆరు నెలలలోపు బీమా సంస్థ మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలి. బీమా ప్రొవైడర్ సమయ పరిమితిని పాటించడంలో విఫలమైతే, ఆలస్యమైన కాలానికి క్లెయిం మొత్తంపై తప్పనిసరిగా వడ్డీని చెల్లించాలి. సాధారణంగా పాలసీ కాలవ్యవధిలో మొదటి సంవత్సరంలోపు జరిగే ఆత్మహత్య మరణాలకు జీవిత బీమా వర్తించదు.అనేక సందర్భాల్లో ఆలస్యం లేదా సరైన పత్రాలు సమర్పించకపోవడం వల్ల జీవిత బీమా క్లెయిమ్స్ తిరస్కరణకు గురవుతాయి. ముఖ్యంగా బీమా సంస్థలు మరణ దావా క్లెయిం ప్రక్రియకు తగిన విచారణ చేయడం వల్ల ఆలస్యమవుతుంది.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 3.75	₹ 3.77

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్	
₹68,050 (22 క్యారెట్లు)	₹ 74,240 (24 క్యారెట్లు)
చెన్నై	
₹ 68,850 (22 క్యారెట్లు)	₹ 75,110 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 90,000

2026లో ఇండిగో ఎయిర్‌ట్యాక్సీలు..

దిల్లీ: పూర్తి స్థాయి విద్యుత్ ఎయిర్ ట్యాక్సీ సేవలను భారత్‌లో 2026లో ప్రారంభిస్తామని ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ వెల్లడించింది.ఇందు కోసం అమెరికా సంస్థ ఆర్చర్ ఏవియేషన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎయిర్‌ట్యాక్సీతో దిల్లీలోని కన్నాట్ ప్లేస్ నుంచి హరియాణాలోని గురుగ్రామ్‌కు కేవలం 7 నిమిషాల్లోనే చేరుకోవచ్చని ప్రకటించింది. ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్‌కు ఆర్చర్ ఏవియేషన్ విద్యుత్తుతో నడిచే 200 ఎలక్ట్రిక్ వెర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ విమానాలను సరఫరా చేయనుంది. ఇందులో పైలట్‌తో పాటు నలుగురు ప్రయాణించొచ్చు.ఇవి హెలీకాప్టర్‌ల మాదిరిగా పనిచేస్తాయి.

హెచ్‌డీఎఫ్‌సీ నికర లాభం రూ.17,622 కోట్లు

ముంబయి: దేశంలోనే అతిపెద్ద ప్రైవేటురంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం చివరికి త్రైమాసికంలో బ్యాంకు ఏకీకృత ప్రాతిపదికన రూ.17,622.38 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.అంతకుముందు డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.17,257.87 కోట్లతో లాభం 2.11 శాతం మేర పెరిగింది. స్టాండర్డ్‌లోన్ పద్ధతిలో డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.16, 372.54 కోట్ల నుంచి రూ.16,511.85 కోట్లకు పెరిగింది. పూర్తి సంవత్సరానికి రూ.64,060 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.2023 జులైలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాం క్‌లో హోమ్‌లోన్ విభాగమైన హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ విలీనమైన సంగతి తెలిసిందే. దీంతో గతేడాది త్రైమాసిక ఫలితాలను పోల్చడం లేదు. సమీక్ష త్రైమాసికంలో బ్యాంక్ ఆదాయం రూ.47,240 కోట్లుగా నమోదైంది. హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్ విక్రయం ద్వారా వచ్చిన రూ.7,340 కోట్ల ఆదాయం కూడా ఇందులో ఇమిడి ఉంది. వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.29, 080 కోట్లు వచ్చినట్లు బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.ఇక స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.26 శాతం నుంచి 1.24 శాతానికి తగ్గినట్లు బ్యాంక్ పేర్కొంది. పూర్తి సంవత్సరానికి ఒక్కో షేరుకు రూ.19 .5 చొప్పున చెల్లించేందుకు బోర్డు సిఫార్సు చేసినట్లు తెలిపింది.

అమెరికా భారత విద్యార్థి మృతి..

మళ్లీ తెరపైకి బ్లూవేల్ ఛాలెంజ్!

అగ్రరాజ్యం అమెరికాలో చదువుకుంటున్న భారతీయ, భారత సంతతి విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతుండటం కలకలం రేపుతోంది.మసాచుసెట్స్ యూనివర్సిటీకి చెందిన భారత విద్యార్థి గత నెల ప్రారంభంలో శవమై కనిపించాడు. ఆ ఆత్మహత్యకు 'బ్లూవేల్ ఛాలెంజ్'అనే గేమ్ కారణమని దర్యాప్తు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. దీనిని ఆత్మహత్య కోణంలో విచారిస్తున్నట్లు తెలిపారు. ఒక గేమ్ కారణంగా అతడు మృతి చెంది ఉంటాడా? అని ప్రశ్నించగా.. "దానిపై మాకు ఎలాంటి సమాచారం లేదు. ఈ కేసును మూసివేయడానికి ముందు వైద్య పరీక్షల తుది ఫలితాల కోసం ఎదురు చూస్తున్నాం" అని చెప్పారు. చనిపోవడానికి ముందు ఆ విద్యార్థి రెండు నిమిషాల పాటు ఊపిరి బిగపట్టినట్లు అధికారిక వర్గాలను ఉటంకిస్తూ మీడియా పేర్కొంది. ఈ తరుణంలో ఈ సూసైడ్ గేమ్ గురించి మరోసారి చర్చ మొదలైంది.మొదట రష్యాలో మొదలైన ఈ ఆన్‌లైన్ గేమ్.. చివరకు అది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపిస్తుంది. దీనివల్ల పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు గతంలో కథనాలు వెలువడ్డాయి. కానీ ఆ కేసులు అధికారిక ధ్రువీకరణకు నోచుకోలేదు. దాంతో అనుమానిత బ్లూవేల్‌కు సంబంధించిన నెట్‌వర్క్‌లను పలు దేశాలు మూసివేశాయి. ఇక, ఈ గేమ్‌లో సుమారు 50 రోజుల పాటు ఒక క్యూరేటర్ ఆటగాళ్లకు పలు ప్రమాదకర టాస్క్‌లను ఇస్తుంటాడు. అందులో మొదటి టాస్క్‌లో భాగంగా మధ్య రాత్రిలో నిద్ర లేవడం, భయానక దృశ్యాలు వీక్షించడం వంటివి ఉండొచ్చు.ఆ తర్వాత ఆ టాస్క్‌ల తీవ్రత పెరుగుతూ ఉంటుంది. ఎత్తైన టవర్ల అంచున నిల్చోవడం, చేతులపై గాయాలు చేసుకోవడం.. చివరిగా ఆటగాళ్లను ప్రాణాలు తీసుకోమని అడగొచ్చు. ఒకసారి ఈ గేమ్‌లోకి ఎంటర్ అయిన తర్వాత బయటపడటం దాదాపు అసాధ్యం. బెదిరించి, మానసికంగా తప్పుదోవ పట్టించి టాస్క్‌లు పూర్తిచేసేలా చూస్తుంటారు. ఉద్దేశపూర్వకంగా నీటి నుంచి బీచ్‌కు వచ్చి, ప్రాణాలు తీసుకునే బ్లూవేల్ ప్రవర్తన ఆధారంగానే ఈ గేమ్‌ను రూపొందించినట్లు తెలుస్తోంది. 2015 చివర్లో రష్యా టీనేజర్ ఆత్మహత్యతో ఇది ప్రచారంలోకి వచ్చింది.బ్లూవేల్ ఛాలెంజ్ కొత్తదేమీ కాదు. ఐదారేళ్ల క్రితం కూడా దీని గురించి పెద్దఎత్తున చర్చ జరిగింది. తాజాగా అమెరికాలోని మరణాలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది. ఒక్క బ్లూవేల్ అనే కాదు. ఇలాంటి కొత్త కొత్త ఛాలెంజులు నెట్టింట ఎప్పటికప్పుడు కొత్తగా పుట్టుకొస్తుంటాయి. ముఖ్యంగా టీనేజీలో ఉన్న వారు వీటికి బాధితులవుతున్నారు. యువతను ఇలాంటి ఛాలెంజులకు దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. పిల్లలు స్మార్ట్‌ఫోన్ వినియోగంపై నిత్యం కన్నేసి ఉంచాలి. ఫేస్‌బుక్, ఇన్‌స్టా వంటి సామాజిక మాధ్యమాల్లో వారు ఎలాంటి పోస్టులను షేర్ చేస్తున్నారో పరిశీలిస్తూ ఉండాలి. వాళ్ల మనసులోని భావాలను స్వతంత్రంగా మీతో పంచుకోగలిగే స్వేచ్ఛనివ్వాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. దూరంగా కూర్చొని ఏడవడం, బాధపడటం లాంటివి చేస్తుంటే వాళ్లతో మాట్లాడి విషయం తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పిల్లలతో ప్రేమగా మెలగడం ద్వారా ఇలాంటి బారిన పడకుండా చూడొచ్చని చెబుతున్నారు.

ఈడీ, సీబీఐని మీరే ప్రవేశపెట్టారు

కాంగ్రెస్‌కు కేంద్రమంత్రి కౌంటర్

దిల్లీ: కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలను మోదీ సర్కార్ తమపై ప్రయోగిస్తోందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ స్పందించారు.వీటిని కాంగ్రెస్ హయాంలోనే ప్రవేశపెట్టినట్లు గుర్తు చేసిన ఆయన ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. ఇటీవల ప్రవేశపెట్టిన భారతీయ న్యాయసంహిత చట్టాలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మేఘ్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు."కేంద్ర దర్యాప్తు సంస్థలను తమపై ప్రయోగిస్తోందంటూ భాజపాపై ప్రతిపక్షాలు ఆరోపించడం నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నిజానికి మీరు (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) అధికారంలో ఉన్నప్పుడే వీటి ఏర్పాటు జరిగింది కదా. అప్పటినుంచే అవి పనిచేస్తున్నాయి. దీనిపై మీరు ఎందుకు చింతిస్తున్నారు. చట్టం ప్రకారమే చర్యలు అమలవుతాయి. కేంద్రంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఈ అసత్య ప్రచారాలు ఎన్నికల వేళ చర్చనీయాంశంగా మారుతున్నాయి" అని మేఘ్వాల్ కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చారు.నూతన క్రిమినల్ చట్టాలపై ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సహా పలువురు న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు ఈడీ చీఫ్ రాహుల్ నవీన్, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ హాజరయ్యారు.

అవి మాకు ఆటబొమ్మలే..

ఇజ్రాయెల్ ప్రయోగించిన డ్రోన్లను హేళన చేసిన ఇరాన్

జనంసాక్షి:పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ వేడెక్కాయి. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్‌లోని మూడో అతి పెద్ద నగరమైన ఇస్ఫహాన్‌లో పేలుళ్లు సంభవించాయి.ఇది ఇజ్రాయెల్ ప్రతీకార దాడేనంటూ అమెరికా చెప్పగా.. టెల్ అవీవ్, టెహ్రాన్ మాత్రం దీన్ని ధ్రువీకరించలేదు. తాజా పరిణామాలపై ఇరాన్ విదేశాంగ మంత్రి హ్సేన్ అమిర్ అబ్దుల్లాహియాన్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. దాడులకు ఉపయోగించినవి తమకు ఆటబొమ్మల్లాంటివంటూ ఇజ్రాయెల్‌పై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఇదే సమయంలో అవసరమైతే తమ స్పందన తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.అమెరికాలోని న్యూయార్క్ పర్యటనలో ఉన్న హ్సేన్.. అగ్రరాజ్య భద్రతా మండలి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. "శుక్రవారం జరిగింది దాడే కాదు. అవి డ్రోన్లు కాదు.. మా పిల్లలు ఆడుకునే ఆటబొమ్మల్లాంటివి. మా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ఎలాంటి సాహసం చేయలేదు కాబట్టి.. ఇప్పుడు మేం ప్రతిచర్యకు దిగట్లేదు. కానీ ఒకవేళ ఆ దేశం మాకు నష్టం కలిగించేలా తీవ్ర నిర్ణయాలు తీసుకుంటే మాత్రం.. మా ప్రతిస్పందన చాలా వేగంగా, కఠినంగా ఉంటుంది. దానికి వాళ్లు పశ్చాత్తాపపడాల్సి ఉంటుంది" అని నెతన్యాహు సర్కారును హెచ్చరించారు.

నా భార్య ఆహారంలో టాయిలెట్ క్లీనర్ కలుపుతున్నారు: : ఇమ్రాన్ ఖాన్

పాక్ మాజీ ప్రధాని ఆరోపణలు

ఇస్లామాబాద్: జైల్లో ఉన్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సంచలన ఆరోపణలు చేశారు. తన భార్య బుష్రా బీబీకి టాయిలెట్ క్లీనర్ కలిపిన ఆహారం ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.విషపూరిత ఆహారం తిన్న వెంటనే ఆమె కడుపునొప్పితో బాధపడుతున్నారని, ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. 190 మిలియన్ల పౌండ్ల అవినీతి కేసు విచారణలో భాగంగా ఆయన న్యాయమూర్తి ఎదుట ఈ ఆరోపణలు చేశారు. ఆమెకు తగిన వైద్యపరీక్షలు చేయించడం లేదని, తాను ఎవరితోనూ మాట్లాడే పరిస్థితి లేకుండా అదనంగా బ్యారెల్స్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే కస్టడీలో ఉన్నప్పుడు మీడియాతో మాటలు తగ్గించుకోవాలని విచారణ సందర్భంగా ఇమ్రాన్‌కు న్యాయమూర్తి సూచించారు. తన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నందున స్పష్టత ఇవ్వడం కోసం తాను వారితో మాట్లాడుతున్నట్టు మాజీ ప్రధాని తన వాదన వినిపించారు.ఇదిలా ఉంటే.. కొద్దిరోజుల క్రితం కూడా ఇమ్రాన్ ఇదే తరహా ఆరోపణలు చేశారు. బుష్రా అరెస్టుకు ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ కారణమని వ్యాఖ్యలు చేశారు. ఆమెకు శిక్ష విధించిన న్యాయమూర్తే తనతో మాట్లాడినట్లు తెలిపారు. ఒకవేళ తన భార్యకు ఏదైనా జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. తాను బతికున్నంత వరకు మునీర్‌ను వదిలిపెట్టేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ఆయన తీసుకుంటున్న రాజ్యాంగ విరుద్ధ, అక్రమ నిర్ణయాలను బహిర్గతం చేస్తానన్నారు. బుష్రా ప్రస్తుతం ఓ అవినీతి కేసులో శిక్ష అనుభవిస్తున్నారు. ఇస్లామాబాద్ శివారులోని నివాసంలో గృహనిర్బంధంలో ఉన్నారు.

జనంసాక్షి
జాతీయం అంతర్జాతీయం

ప్రవీణ్ దార్శనికుడు

అడుగుపెట్టారని చెప్పారు. ఐపీఎస్‌గా పదవీలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థలో ఎన్నో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ఆయనే ఆద్యుడని వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఐక్యరాజ్యసమితి కోసం ఒకప్పటి యుగోస్లావియాలో కూడా పని చేశారని గుర్తుచేశారు. తన సేవలకు గాను రాష్ట్రపతి పురస్కారం, యునైటెడ్ నేషన్స్ పోలీస్ మెడల్, పోలీస్ గ్యాలంట్రీ మెడల్ వంటి ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నారని తెలిపారు.తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో జరిగిన గురుకుల విద్యావిప్లవంలో ప్రవీణ్ కుమార్ నిర్వహించిన పాత్ర అమోఘమైనదని చెప్పారు. సాంఘిక సంక్షేమ గురుకులాల ద్వారా ఎందరో బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు అందుకోవడానికి, ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో సీట్లు సంపాదించడానికి.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడలో రాణించడానికి తన తోడ్పాటును అందించారని తెలిపారు. ప్రవీణ్ కుమార్ ఇప్పుడు నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని వెల్లడించారు. సమర్థత గల నాయకులు పార్లమెంట్‌లో ఉంటే ఆ పదవికి వన్నె తేవడం ఖాయమని, మన సమస్యల పరిష్కారం తథ్యమన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గళం.. నాగర్‌కర్నూల్‌కు బలమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ ఓ వీడియోని విడుదల చేసింది.

ఇరాక్‌లో దాడులు

విరుచుకుపడినప్పటి నుంచి ఇజ్రాయెల్ ప్రతీకారంతో రగిలిపోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌లో పేలుడు శబ్దాలు వినిపించడంతో ప్రతీకార దాడులు మొదలైనట్లు అంతా భావించారు. అయితే, ఇరాన్ మాత్రం ఖండించింది. తమ గగనతలంలో కనిపించిన అనుమానాస్పద వస్తువులను యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ తుపాకులతో నేలకూల్చామని, ఆ సందర్భంగా పేలుళ్లు జరిగాయని పేర్కొంది. ఇజ్రాయెలే దాడి చేసినట్లు అధికారికంగా ప్రకటించలేదు. అటు టెల్ అవీవ్ కూడా దీనిపై స్పందించేందుకు నిరాకరించింది.

బీఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించింది

సీనియర్ నాయకుడని, పార్టీ నిర్మాణంపై ఆయన సలహాలు తీసుకుంటామని అన్నారు. ఏ పార్టీ ఎలా ఉందనే విషయాలు గుత్తాకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. గుత్తా మాట్లాడిన అంశాలపై ఎంపీ ఎన్నికల తర్వాత చర్చిస్తామన్నారు. ఆయన వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యత లేదని చెప్పారు

నల్గొండ ఎంపి అభ్యర్థి రఘువీర రెడ్డి దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారు

మేళ్లచెరువు (జనంసాక్షి): మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎంపి ఎన్నికల సన్నాహక సమావేశంలో రాష్ట్ర సివిల్ సప్లై, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నో దశాబ్దాల నుండి మండల ప్రాంత ప్రజలకు అత్యంత సన్నిహితంగా , మాజి ఎంపిగా , సుదీర్ఘ అనుబంధం కలిగి వుండడం తన అదృష్టమని అన్నారు. నల్గొండ పార్లమెంట్ అభివృద్ధి, రహదారులు అభివృద్ధి చేశానని చెప్పారు. పార్లమెంటు లో మీ ప్రతినిధి గా పేరు తెచ్చుకున్న విషయం మీకు తెలుసని అన్నారు. నల్గొండ ఎంపి అభ్యర్థి గా రఘువూర్ రెడ్డిని భారీ మెజారిటీతో ఎంపిగా గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో , దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని చెప్పారు. మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ డిప్రెసన్ లో మాట్లాడుతున్నారని, బిఆర్ ఎస్ పార్టీ కి ఒక్క సీటు కూడా రాదని, పార్టీ మనుగడ కూడ కష్టమే అన్నారు. కెసిఆర్ మాటలను ఖండిస్తున్నామని, బిఆర్ ఎస్ నుండి 20 మంది ఎమ్మెల్యే లు కాంగ్రెస్ లో చేరబోతున్నారని చెప్పారు. బిఆర్ ఎస్ పార్టి పనయిపోయిందని, ఈ ఎన్నికల బిజెపి, కాంగ్రెస్ ల మద్య జరగబోతుందని తెలిపారు. బిజెపి నాయకులు తెలంగాణ లో ఎంట్రీ కావడానికి రకరకాలుగా ప్రయత్నం చేస్తున్నారని, బిజెపి పార్టీ దేశాన్ని మతపరంగా విభజన చేస్తుందని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారు కాని 2023 వరకు కూడ జరగలేదని చెప్పారు ఎంఎస్ పి కి చట్టబద్ధత ఇస్తామని చెప్పారు కాని ఇవ్వలేదని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాలేదు, బయ్యారం ఉక్కు కర్మాగారం రాలేదని చెప్పారు. పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి మెజారిటీ సీట్లలో గెలిచి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని మంత్రి చెప్పారు. నల్గొండ ఎంపి అభ్యర్థి రఘువీరా రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని, ప్రతి బూత్ లో మెజారిటీ తీసుకుని రావడానికి కష్టపడి పనిచేయాలని, స్వల్ప మెజారిటీతో సూర్యాపేట అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోవడం జరిగిందని, కాని ఎంపి ఎన్నికలలో భారి మెజారిటీతో గెలిపిద్దామని చెప్పారు. రాష్ట్ర మంత్రి గా, జిల్లా మంత్రిగా కార్యకర్తలకు అండగా వుంటానని హామి ఇచ్చారు. మండల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని, ధాన్యం కొనుగోలు లో ఒక్క గింజ కూడ ఎంఎస్ పి కంటె తక్కువ కు కొంటె చర్యలు తప్పవని హెచ్చరించారు.. సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు అందరు కలిసి కట్టుగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధి కి పనిచేస్తామని అన్నారు. బిఆర్ ఎస్, బిజెపి లను చిత్తు చిత్తుగా ఓడించాలని మనవి చేశారు. గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా పనిచేయాలని చెప్పారు. గ్రామాలలో పనులకు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు ఎంపిపి కొట్టే పద్మ సైదేశ్వరరావు, ZPTC పద్మ గోవింద్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కాకునూరు భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపి రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెరవేరుస్తాం

- కొత్త గనులకు శ్రీకారం...సుమారు వెయ్యి ఉద్యోగ నియమాకాలు
- ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని ఆదరించండి
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 20 (జనంసాక్షి) : సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల ఇప్పటి వరకు నెరవేరలేదని ఇప్పుడు తమ ప్రభుత్వ హయంలో సొంతి ఇంటి కలను నేరవేరుస్తామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. శనివారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 కృషి భవన్‌లో జరిగిన గేట్ మీటింగులో ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బీ. జనక్ ప్రసాద్‌తో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మంత్రుల చొరవతో గడిచిన రెండు నెలల కాలంలోనే సింగరేణి సంస్థ అభివృద్ధికి కార్మిక సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ చైర్మన్ బలరాంను రాష్ట్ర ప్రభుత్వం నియమించి ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టిందన్నారు. సింగరేణిలో 441మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం, ఉద్యోగ నియామక పత్రాలను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిలు హైదరాబాదులోని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అందజేశారని తెలిపారు. అంతేకాకుండా మరో 480 కొత్త ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ జారీ చేయటం జరిగిందన్నారు. కారుణ్యం ఉద్యోగ నియామక ప్రక్రియ ద్వారా యేడాదికి వెయ్యి మందికి పైగా ఉద్యోగాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. అలాగే కారుణ్య ఉద్యోగ నియామక పక్రియలో వారసులకు 35సంవత్సరాలు దాటితే ఉద్యోగం పొందే అవకాశం లేకుండా ఉండేదని, ఈ వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాల పెంచాలనే దీర్ఘకాలక సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక సంఘం తరుపున చేసిన విజ్ఞప్తిపై తక్షణమే నిర్ణయం తీసుకుని వయోపరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంచుతూ ఉత్తర్వులు చేశారన్నారు. సింగరేణిలో ప్రస్తుత థర్మల్ విద్యుత్ కేంద్రం ఆవరణలో మరో ఎనిమిది వందల వేల మెగా ప్లాంటును తక్షణమే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. సింగరేణిలో స్వరాభిద్యుత్తును మరింత పెంచాలని అవసరమైతే రాష్ట్రంలోని జలాశాయాలపైన కూడ ఈ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రులు సింగరేణి సంస్థను ఆదేశించడం జరిగిందన్నారు. అలాగే మందమర్రికి స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ ఏర్పాటు చేయడం, సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ప్రమాద భీమా కోసం బ్యాంకర్లతో అగ్రిమెంటు చేయడం, ఈ విధంగా ప్రజా ప్రభుత్వం ఎర్పడిన కొద్ది రోజుల్లోనే సింగరేణి కార్మికుల పట్ల సంస్థ అభిమానంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలపై యావత్ సింగరేణి కార్మికులు తమ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సింగరేణి అభివృద్ధి ప్రజా ప్రభుత్వ పాలనలో సాధ్యమవుతుందని ప్రతి కార్మికుడు కోరుకుంటున్నాడని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అన్ని నియోజక వర్గాల్లో గెలిపించారో అదే విధంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తూ, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మోజార్టీతో గెలిపించాలని సింగరేణి కార్మిక వర్గాని కోరారు. ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యాక్షుడు కొత్త సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు నర్సింహారెడ్డి, ధర్మపురి, వడ్డేపల్లి దాస్, కార్పోరేటర్లు బొంతల రాజేశ్, మహాంకాళి స్వామి, బీ. శంకర్ నాయక్, ఎస్‌కే. అక్బర్ ఆలీ, బరెడ్డి సంపత్ రెడ్డి, కొంగర రవీందర్, ఎట్టేం కృష్ణ, మార్కండేయా, నాచగోని దశరథమ్ గౌడ్, పైడిపెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి 3వ రోజు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు

పెద్దపల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి మూడవ రోజు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వతంత్ర అభ్యర్థులుగా గవ్వల శ్రీకాంత్, లింగాల లచ్చయ్య , మేకల అక్షయ్ కుమార్, జాడి ప్రేమ్ సాగర్ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్కూరి సందీప్ , పిపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) పార్టీ అభ్యర్థిగా మోతే నరేష్ తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మూడు రోజులు కలుపుకొని పద మూడు మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఆ ప్రకటనలో తెలిపారు.

వేసవి క్రీడా శిక్షణ శిభిరాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్

పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణకు ఆసక్తి గలవారు ఏప్రిల్ 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర క్రీడ ప్రాధికారసంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మే 1 నుంచి మే 31 వరకు 14 సంవత్సరాల లోపు బాల, బాలికలకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు.వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు ఆసక్తి గల సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తమ ప్రతిభకు సంబంధించిన ధ్రువ పత్రాలను జత చేస్తూ ఏదైనా ఒక క్రీడలో మాత్రమే శిక్షణ ఇచ్చేందుకు ఏప్రిల్ 25 లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్థు రూమ్ నెంబర్ 225 నందు గల జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, మరిన్ని వివరాలకు సెల్ ఫోన్ నెంబర్ 9440167222 నందు సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి) : అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాం నెంబర్ 3 లోని ఈవిఎం గోదాంను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 325 బ్యాలెట్ యూనిట్లు, 325 కంట్రోల్ యూనిట్లు, 364 వివిప్యాట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టిటిఎస్, ఎన్టిపిసి లో స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు.మంథని అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు జెఎన్టియు కళాశాలలో, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్ర పర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన 5 వాహనాలు ఏప్రిల్ 25న వేలం

జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి

పెద్దపల్లి,ఏప్రిల్ 20 (జనంసాక్షి) : వివిధ కేసులలో పట్టుబడిన 5 వాహనాలను ఏప్రిల్ 25న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం వేయు వాహనాలలో హెూండా షైన్, బజాజ్ పల్సర్, హీరో గ్లామర్, హెూండా సిబి ట్విస్టర్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, టివిఎస్ స్టార్ సిటీ వాహనం స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు, ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ మెడికల్ కార్డు వున్న వారు..

గోదావరిఖని, ఏప్రిల్ 20, (జనంసాక్షి) : సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ మెడికల్ కార్డు కలిగి ఉన్న మాజీ ఉద్యోగులు, మెడికల్ కార్డ్ ఉన్న మాజీ ఉద్యోగుల భార్యలు మెడికల్ కార్డు రెన్యూవల్ కొరకు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో లైవ్ సర్టిఫికేట్ సమర్పిచడం జరుగుతుంది.కానీ దాదాపు 1231 మంది మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు గత సంవత్సరం నవంబర్ నెల నుండి ఇప్పటి వరకు వారి మెడికల్ కార్డ్ రెన్యూవల్ కొరకు లైవ్ సర్టిఫికేట్ సమర్పించలేదు.దీని వలన వారి మెడికల్ కార్డు సేవలు నిలిపివేయబడ్డాయి.మెడికల్ కార్డు రెన్యూవల్ కొరకు లైవ్ సర్టిఫికేట్ సమర్పించని మాజీ ఉద్యోగులు , మాజీ ఉద్యోగుల భార్యలు ఆన్‌లైన్ ద్వారా లైవ్ సర్టిఫికేట్ సమర్పించి వారి మెడికల్ కార్డును రిన్యూవల్ చేసుకోని అత్యవసర వైద్య సేవలు పొందవలిసిందిగా అధికార ప్రతినిధి (ఏజిఎం) పర్సనల్ సి.హెచ్.లక్ష్మినారాయణ తెలిపారు.

రామగుండం కార్పొరేషన్ డివిజన్‌లకు అధ్యక్షుల నియామకాలు..

గోదావరిఖని, ఏప్రిల్ 20, (జనంసాక్షి) : ఒకటవ డివిజన్ బొంద్ల శంకర్, రామగుండం రెండవ డివిజన్ మడిపల్లి మల్లేష్, ఎన్ టి పి సి మూడవ డివిజన్ కిషన్ రెడ్డి, ఎన్టిపిసి నాలుగవ డివిజన్ (ఏ) భరత్ గౌడ్, ఎన్ టి పి సి నాలుగో డివిజన్ (బి) అబ్బాస్, ఎన్‌టిపిసి ఐదవ డివిజన్ (ఏ) లక్ష్మణ్, ఎన్‌టిపిసి ఐదవ డివిజన్ (బి) ఈదునూరి రవి, ఎన్టిపిసి ఆరవ డివిజన్ గడ్డం శ్రీనివాస్, ఏడవ డివిజన్ నజీమ్, ఎనిమిదవ డివిజన్ సత్య ప్రసాద్, 9వ డివిజన్ జనగామ శివ, పదవ డివిజన్ మరంగుల రమేష్, 11వ డివిజన్ గుడిగందుల రవి, 12వ డివిజన్ కుంట సది, 13వ డివిజన్ కనుకుంట్ల రాము, 14వ డివిజన్ (ఏ) బూర్గుల శీను, 14 డివిజన్ (బి) కుంకిరాల శ్రీనివాస్, 15 డివిజన్ సాగర్‌కుమార్, కాలనీ 16వ డివిజన్ దాసరి రాజిరెడ్డి, కాలనీ 17 డివిజన్ కిషన్ నాయక్, కాలనీ 18 డివిజన్ మార్క రాజేందర్, 19 డివిజన్ తిరుపతి రెడ్డి, కాలనీ 20వ డివిజన్ సిరిశెట్టి సతీష్, రామగుండం 21వ డివిజన్ మెయిన్‌పాషా, రామగుండం 22వ డివిజన్ ఖుతల్,రామగుండం 23 వ డివిజన్ సదానందం, 24వ డివిజన్ కోలాని కవితారెడ్డి, 25వ డివిజన్ సంతోష్ రావు, 26వ డివిజన్ గుంపుల తిరుపతి, 27వ డివిజన్ కల్వల రంజిత్, 28 డివిజన్ వేణుగోని మహేష్ గౌడ్, 29 డివిజన్ హరీష్, 30వ డివిజన్ పంజాల ఆంజనేయులు, 31 వ డివిజన్ మిట్లా తిరుపతి, 32 వ డివిజన్ ఉదయ్ రాజ్, 33 వ డివిజన్ బండి రాము, 34వ డివిజన్ ఎర్ర మధు, 35వ డివిజన్ గాజుల కిరణ్, 36వ డివిజన్ గొతి వంశీకృష్ణ, 37వ డివిజన్ బిల్లా కొమరయ్య, 38 వ డివిజన్ ఓర్పు అనిల్, 39 వ డివిజన్ (ఏ) మేకల వెంకటేష్, 39 వ డివిజన్ (బి) ఆసిఫ్, 40 డివిజన్ ధూళికట్ట సతీష్, 41వ డివిజన్ ఫజల్, 42వ డివిజన్ ఆడెపు దశరథం, 43వ డివిజన్ సువర్ణ రామకృష్ణ, 44వ డివిజన్ సిరిపురం మహేష్, 45వ డివిజన్ ఎర్రగుళ్ల శ్రీనివాస్, 46వ డివిజన్ లింగాల హరికృష్ణ, 47వ డివిజన్ మేకల హరికృష్ణ, 48వ డివిజన్ జక్కుల రాజేందర్, 49వ డివిజన్ రియాజుద్దీన్,50 డివిజన్ గుర్రం గోపి గౌడ్, స్థానిక రామగుండం ఎమ్మెల్యే పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కన్ సింగ్ రాజ్‌ఠాగూర్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షులను నియమించడం జరిగింది ఈ నియామకం ఇప్పటి నుండి అమల్లోకి ఉంటుంది.

కోదాడ వాసి జిల్లపల్లి నాగేశ్వరరావుకు ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్..

కోదాడ,రూరల్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) ఓయు లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఇన్ఫర్మాటిక్స్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆయన డాక్టరేట్ సాధించాలనే ఉన్నత ఆశయం తో పిహెచ్ డి లో ప్రవేశం పొంది ఓయు ప్రొఫెసర్ డాక్టర్.వి.బి.నరసింహా పర్యవేక్షణలో ఇంప్లిమెంటేషన్ ఆఫ్ డీప్ లేర్నిగ్ అండ్ కంప్రెషన్ టెక్నిక్స్ ఆన్ హెల్త్ కేర్ సిస్టం ఫర్ ఇంప్రూవ్డ్ డేటా స్టోరేజ్ ఎఫీసైన్సీ అనే అంశంపై పరిశోధన చేసారు. ఆ పరిశోధన కు యూనివర్సిటీ అధికారులు పీహెచ్డీ డాక్టరేట్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లితండ్రులకు, విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు రుణపడి ఉంటానన్నారు. తన తండ్రి స్వర్గీయ జిల్లే పల్లి.ప్రసాద్ కు ఈ అవార్డు అంకితం చేస్తున్నానని తెలిపాడు. కాగా అవార్డు గ్రహీత ను కుటుంబసభ్యులు, బంధువులు, పిడమర్తి గాంధీ, జిల్లప?ల్లి బ్రహ్మం, కండక్టర్ రామనాథం,డీలర్ శీను, నాగార్జున, సుందర్ రావు,గుండెపంగు నాగరాజు,జిల్లపల్లి మాధవరావు, పిడపర్తి బాబు, పిడమర్తి బొబ్బులు కుడుముల శీను లు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

స్కిల్ డెవలప్మెంట్ ఉచిత కోచింగ్" ను సద్వినియోగం చేసుకోండి

-ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 20 (జనంసాక్షి) : నిరుద్యోగ యువతి, యువకులు "స్కిల్ డెవలప్మెంట్ ఉచిత కోచింగ్"ను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ సూచించారు. సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో "స్కిల్ డెవలప్మెంట్" కోర్సులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు సంబందించిన అర్హత మరియు ఆసక్తి గల నిరుద్యోగుల యువతి, యువకుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆర్జీ 2 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ గారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని, ఇందులో కాస్మోటాలజీ (మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తు కోరటం జరిగింది. కాస్మోటాలజీ కోర్సుకు ఏలాంటి విద్యా అర్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లామా, ఐటిఐ, పదవతరగతి పాసై ఉండాలన్నారు. రామగుండం-1,2,3 ఏరియాలకు చెందిన 18 నుండి 42 ఏళ్ల వయసున్న యువతి యువకులు తమ దరఖాస్తులను సమీప ఎంవీటీసీ నందు తేది.30.04.2024 లోపు నేరుగా సమర్పించాలని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని గోదావరిఖని, రామగుండం ఏరియా-1,2,3 పరిసర ప్రాంతాల యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భువనగిరి ఖిల్లా పై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..

- లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలి..
- తెలంగాణలో బిజెపికి చోటు లేదు..
- అవినీతి టిఆర్ఎస్ ను తరిమికొట్టాలి..
- మందుల సామిల్... శాసనసభ్యులు

తుంగతుర్తి ఏప్రిల్ 20 (జనం సాక్షి) భువనగిరి కిల్లా పై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగిరేసేందుకు కార్యకర్తలు కృషిచేసి లక్ష ఓట్లు మెజారిటీ లక్ష్యంగా పనిచేయాలని శాసన సభ్యులు మందుల సామెల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతి అక్రమాలకు పాల్పడడంతో ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని ఆయన వారిలో ఎలాంటి మార్పు లేదని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో కెసిఆర్ లక్షల కోట్లు దోచుకుతిని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని , ఇక తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అయిందని అన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీకి స్థానం లేదని అన్నారు. నేడు భువనగిరి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని పార్టీకార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు జిల్లా మంత్రులు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున హాజరవు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్. తుంగతుర్తి మండల పార్టీ దొంగరి గోవర్ధన్. తోడుసు లింగయ్య, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి రాజయ్య, రాములు, పసుల అశోక్ యాదవ్, కొండరాజు .గంగరాజు యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు సుమతి, పులి సత్తమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై 5శాతం రాయితీ పొందడానికి ఏప్రిల్ 30తో గడువ..

గోదావరిఖని, ఏప్రిల్ 20, (జనంసాక్షి) : ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నుపై 5శాతం రాయితీ పొందడానికి ఏప్రిల్ 30తో గడువు ముగిసిపోనున్నందున మునిసిపల్ సిబ్బంది విస్తృత ప్రచారం కల్పించాలని రామగుండం నగర పాలక సంస్థ సిహెచ్. శ్రీకాంత్ కోరారు.శనివారం మునిసిపల్ కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల సిబ్బంది ఈ ప్రచారంలో భాగస్వాములు కావాలని అన్నారు. స్వంత ఇల్లు ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఇంకుడుగుంత నిర్మించుకోవాలని అన్నారు. సమస్యలపై ఫిర్యాదు చేయడానికి కార్యాలయానికి విచ్చేసే సందర్శకులతో వినయంగా మాట్లాడి వారి ఇబ్బందులు తీర్చడానికి చొరవ చూపాలని అన్నారు. నగర పాలక సంస్థ గౌరవ ప్రతిష్టలు పెరిగేలా సిబ్బంది నడుచుకోవాలని అన్నారు. సమయ పాలన పాటిస్తూ కార్యాలయ పనివేళల్లో అందుబాటులో ఉండాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించడానికి ఏ సమయంలో నైనా సిద్ధంగా ఉండాలని అన్నారు.కార్యాలయ ఆవరణ అంతా పరిశుభ్ర%శీ%గా ఉంచడానికి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ చిన్నారావు, ఇ ఇ సుచరణ్, ఎసిపి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సైన్యంలో చేరాలనుకున్నా..

ఐపీఎల్‌లో రెండు సార్లు చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ పదిహేడో సీజన్‌లో అదరగొడుతోంది. మాజీ కెప్టెన్ గౌతం గంభీర్ మెంటర్‌గా రావడంతో కేకేఆర్ ఆటే మారిపోయింది. కోల్‌కతాకు మునపటి దూకుడు నేర్పిన గంభీర్ తన జీవితంలోని పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. సైరస్ బ్రోచాతో 'నైట్స్ డగౌట్' లో మాట్లాడిన గౌతీ.. తాను ఆర్మీలో చేరాలనుకున్నానని వెల్లడించాడు. 'నాకు చిన్నప్పటి నుంచి ఆర్మీలో చేరాలని ఉండేది. అందుకనే 11వ తరగతి చదివే సమయంలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరాలనుకున్నా' అని గంభీర్ తెలిపాడు. 'ఆర్మీ అంటే నాకు ఇష్టం. నేను తొలిసారి ప్రేమలో పడింది సైన్యంతోనే. కానీ, నేను నా కలను నిజం చేసుకోలేకపోయాను. అవును.. మా అమ్మ ఓసారి నువ్వు ఏం అవుతావు? అని అడిగింది. అందుకు ఎన్డీఏలో చేరుతా. సైన్యంలో పనిచేస్తా అని బదులిచ్చాను. అయితే.. విధి మరొకటి ప్లాన్ చేసింది. దాంతో, ఆర్మీలో చేరాల్సిన నేను క్రికెటర్ అయ్యాను' అని గంభీర్ వెల్లడించాడు. సైనికుడిగా పని చేయలేకపోయాననే బాధ ఈ మాజీ క్రికెటర్‌లో అలానే ఉండిపోయింది. అందుకని ఎంతో కొంత ఆ దిగులును తీర్చుకోవాలనే ఉద్దేశంతో గౌతీ సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు.

2019లో పుల్వామా దాడిలో చనిపోయిన సైనికుల పిల్లల చదువు ఖర్చులను గంభీర్ భరిస్తున్నాడు. బీజేపీ ఎంపీగా పనిచేసిన గంభీర్ 17వ సీజన్‌కు ముందు పార్టీ వ్యవహారాల నుంచి తనను దూరంగా పెట్టాలని అధిష్ఠానాన్ని కోరిన విషయం తెలిసిందే. కెప్టెన్‌గా కోల్‌కతాకు గంభీర్ రెండు ఐపీఎల్ ట్రోఫీలు అందించాడు. ఆ తర్వాత దినేశ్ కార్తిక్, ఇయాన్ మోర్గాన్, కమిన్స్, నితీశ్ రానా, శ్రేయస్ అయ్యర్.. ఇలా సారథులు మారినా కేకేఆర్ ఆట సీజన్ సీజన్‌కు అధ్వాన్నంగా మారింది. దాంతో, కేకేఆర్ తమ విక్టరీ కెప్టెన్ గౌతీని తిరిగి సొంతగూటికి రప్పించుకుంది. అంతే.. గంభీర్ వ్యూహంలో భాగంగా సునీల్ నరైన్ ఓపెనర్ అవతారమెత్తాడు. గత సీజనల్లో విఫలమైన రస్సెల్ సైతం 17వ సీజన్‌లో రఫ్ఫాడిస్తున్నాడు. ఇంకేముంది ఐపీఎల్ చరిత్రలో కోల్‌కతా మూడో అత్యధిక స్కోర్ కొట్టింది. అంతేకాదు ఈసారి పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది.



టిమ్ డేవిడ్, కీరన్ పోలార్డ్‌కు మ్యాచ్ ఫీజులో ఫైన్

ముంబై: ముంబై ఇండియన్స్ బ్యాటర్ టిమ్ డేవిడ్, బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్‌కు.. మ్యాచ్ ఫీజులో 20 శాతం ఫైన్ వేశారు. ఏప్రిల్ 18వ తేదీన పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో ఆ ఇద్దరూ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్లు తెలుస్తోంది. ముంబై జట్టు సభ్యులు, సపోర్ట్ సిబ్బంది.. ఓ రివ్యూ విషయంలో బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు అక్రమ రీతిలో సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఘటనకు చెందిన వీడియో వైరల్ కావడంతో డేవిడ్, పోలార్డ్‌లకు జరిమానా వేశారు. డేవిడ్, పోలార్డ్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.20 చట్టాన్ని అతిక్రమించారని,అందుకే ఆ ఇద్దరికీ మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించినట్లు ఓ రిలీజ్‌లో తెలిపారు. ఆ మ్యాచ్ 15వ ఓవర్‌ను హర్షదీప్ సింగ్ వేశా డు. ఆఫ్ స్టంప్‌పై వేసిన ఆ బంతి .. దూరంగా వెళ్తున్నట్లు అనిపించింది. ఆ సమయంలో 67 పరుగుల వద్ద సూర్య బ్యాటింగ్ చేస్తున్నాడు. ముంబై జట్టు ప్రధాన కోచ్ మార్క్ బౌచర్.. బ్యాటర్ సూర్య వైపు చూస్తూ వైడ్ అని సంకేతం ఇచ్చాడు. అతను ఇచ్చిన సంకేతం ఆధారంగా డేవిడ్, పోలార్డ్‌లు కూడా రివ్యూ తీసుకోవాలని సూర్యను కోరారు.

ఐపీఎల్ శబ్ద తరంగం ధోనీ

ఐపీఎల్ సీజన్ ఏదైనా కొందరు స్టార్ ఆటగాళ్లు ఎల్లప్పుడూ ట్రెండ్ అవుతూనే ఉంటారు. ప్రతి ఎడిషన్‌లోనూ తమ మార్క్ ఇన్నింగ్స్‌లతో ఫ్యాన్స్‌ను అలరిస్తూ నే ఉంటారు. అలాంటి దిగ్గజ ఆటగాళ్లలో టీమిండి యా మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ ఒకరు. 42 ఏండ్ల వయసులోనూ కుర్రాడిలా చెలరేగుతున్నధోనీ స్టేడియాల్లో సౌండ్ పెంచేస్తున్నాడు. మహీభాయ్ బ్యాటింగ్‌కు వస్తుంటే..'ధోనీ.. ధోనీ' అం టూ పెద్ద పెట్టున అరుస్తున్నారు. దాంతో, స్టేడియా ల్లో రోజురోజుకు శబ్ద తీవ్రత అమాంతం పెరిగిపోతోంది.

తాజాగా లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో నూ మహీ మైదానంలోకి వెళ్తుండగా.. అందరూ ధోనీ ధోనీ అంటూ నినదించారు. అంతే.. 95కి చేరింది. ఎక్నా స్టేడియంలో మ్యాచ్ చూసిన లక్నో ఓపెనర్ క్వింటన్ డికాక్ భార్య సాశా తన స్మార్ట్ వాచ్‌లో సౌండ్‌ను రికార్డు చేసింది. ఆ రికార్డ్ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అందులో పెద్ద శబ్దం. డెసిబెల్స్ 95కు చేరింది. ఇలాగే 10 నిమిషాలు ఉంటే కొద్దిసేపు వినికిడి శక్తి కోల్పోవడం ఖాయం అని సాశా తన పోస్ట్‌లో రాసుకొచ్చిం ది. భారత జట్టుకు మూడు ఐసీసీ ట్రోఫీలు కట్టబెట్టిన ధోనీ ఆడుత న్నది సీఏస్కేకు అయినా.. అతడు ఎక్కడకు వెళ్లినా అభిమానులు నీరాజనాలు పలుకుతున్నా రు. ఇక సొంత స్టేడియం చెపాక్‌లో అయితే ధోనీ ఎంట్రీ వేళ శబ్ద తీవ్రత ఏకంగా 130 డెసిబెల్స్‌కు చేరింది. కెరీర్‌లో చివరి ఐపీఎల్ ఆడుతున్న ధోనీ.. ఓ రేంజ్‌లో విజృంభిస్తున్నా డు.

టీ20 ప్రపంచకప్ అవకాశం దక్కేదెవరికో?

ఈ ఏడాది ఐసీసీ టీ20 వరల్డ్ కప్ జరుగనున్నది. ప్రస్తుతం కొనసాగుతున్న ఐపీఎల్-2024 తర్వాత భారత్ జట్టు మెగా ఈవెంట్‌లో పాల్గొనున్నది. అయితే, జూన్ 2 నుంచి మొదలవనున్నది. అయితే, టోర్నీకి సంబంధించి మే 1న ఆటగాళ్ల జాబితాను పంపాల్సి ఉంది. భారత జట్టు ఎంపికపై ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. టీమ్ సెలక్షన్ కోసం కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మధ్య సమావేశం జరిగినట్లు సమాచారం. టీ20 ప్రపంచకప్‌కు సంబంధించిన పేర్లను చర్చించినట్లు పలు నివేదికలు తెలిపాయి. అయితే, ఈ ఊహాగానాలను కెప్టెన్ రోహిత్ శర్మ కొట్టిపడేశాడు. తాజాగా మరో వార్త బయటకు వచ్చింది. టీ20 ప్రపంచకప్ జట్టు కోసం రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కర్‌తో ఈ నెల 27న సమావేశమయ్యే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఆ తర్వాత సెలెక్టర్లు తర్వాత జట్టును ప్రకటిస్తారని తెలుస్తున్నది.

ఢిల్లీకి రోహిత్ శర్మ

ఐసీసీకి మే ఒకటి వరకు 15 మంది ఆటగాళ్ల జాబితాను ఎంపిక చేసేందుకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఢిల్లీలో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. 27న భేటీ జరుగకపోతే మరుసటి రోజునే ఢిల్లీలో సమావేశమయ్యే అవకాశాలున్నాయని సమాచారం. ముంబయి ఇండియన్స్ 27న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ ఆడాల్సింది. ప్రస్తుతం సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగర్కార్ విదేశాలకు వెళ్లాడు. 27న జరిగే భేటీ కోసం నేరుగా ఢిల్లీకి చేరుకుంటాడని సమాచారం. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ ఎంపిక దాదాపు ఖాయమని తెలుస్తున్నది. అదే సమయంలో రోహిత్‌కి ఓపెనింగ్ పార్ట్‌నర్ ఎవరికి ఛాన్స్ ఎవరనేది సందేహాస్పదంగా మారింది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌లో ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాల్సిందే.

రోహిత్‌తో ఇన్నింగ్స్‌ను ప్రారంభించేది ఎవరు?

ప్రస్తుతం ఐపీఎల్‌లో యశస్వీ జైస్వాల్ ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు. అదే సమయంలో శుభ్‌మన్ గిల్ ప్రదర్శన చెప్పుకోవాల్సినంతగా ఏమీ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో విరాట్, రోహిత్ ఓపెనింగ్స్ చేస్తే ఎలా ఉంటుందనే చర్చ సైతం జోరుగా సాగుతోంది. అదే సమయంలో శుభ్‌మన్-యశస్వీలలో ఒకరు బ్యాకప్ ఓపెనర్‌గా తీసుకునే అవకాశం ఉన్నది. ఈ పరిస్థితుల్లో నాలుగో స్థానంలో కేఎల్ రాహుల్, శివమ్ దూబే, రింకూ సింగ్ ఎవరో ఒకరికి అవకాశం లభించే ఛాన్స్ ఉంది. సూర్యకుమార్ మూడో స్థానంలో ఆడటం దాదాపు ఖాయమైనట్లు తెలుస్తున్నది. అదే సమయంలో రిషబ్ పంత్ ఐదు స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే ఛాన్స్ ఉంది. హార్దిక్ పాండ్యా ఫామ్ సైతం సెలక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటి వరకు పాండ్యా తన ప్రదర్శనతో ఆకట్టుకోలేకపోయాడు. ఆరో స్థానంలో పవర్ హిట్టర్‌కు.. ఏడో స్థానంలో జడేలా, హార్దిక్ ఎనిమిదో స్థానంలో తీసుకోవచ్చని.. మిగతా మూడు స్థానాల్లో బూమ్రాతో పాటు అవేశ్ ఖాన్, సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ పోటీపడుతున్నారు.

టాప్ 5లో 'ఆదిత్య మెహతా ఫౌండేషన్' పారా సైక్లిస్ట్‌లు

హైదరాబాద్, ఏప్రిల్ 20 (జనంసాక్షి)

ఆదిత్య మెహతా ఫౌండేషన్‌కు చెందిన పారా సైకిలిస్టులు జ్యోతి గదేరియా, అర్షద్ షేక్ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్ ఫైవ్ లో నిలిచారు. ఉమెన్ ఎలైట్ సీ2 – ట్రాక్ పారా ర్యాంకింగ్స్‌లో జ్యోతి గదేరియా ప్రపంచంలో రెండో స్థానానికి, పురుషుల ఎలైట్ సీ2–ట్రాక్ పారా ర్యాంకింగ్స్‌లో అర్షద్ షేక్ ఐదో స్థానానికి ఎగబాకారు. మోకాలి పైభాగంలో ఆంప్యూటీ పారా–సైక్లిస్టు. వీరిద్దరి అసాధారణమైన విజయాలు ఈ క్రీడలలో ఉత్సాహాన్ని నింపాయి. జ్యోతి అద్భుతమైన ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. కష్టాల నుంచి విజయం వైపునకు ఆమె ప్రయాణం క్రీడ పట్ల ఆమెకున్న మక్కువకు నిదర్శనం. ఇక అర్షద్ షేక్ ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగారు. రాబోయే పారాలింపిక్స్ 2024లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. గతంలో 15వ ర్యాంక్‌లో ఉన్న అర్షద్ 2024 ఆసియా ట్రాక్ పారా–సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో అసాధారణ ప్రదర్శనతో ఐదో స్థానానికి చేరుకున్నారు.

భారతదేశంలో నెంబర్ వన్ హ్యాండ్ సైక్లిస్ట్ ప్రశాంత్ సుదర్శన్ అర్కల్ ప్రపంచ వేదికపై ప్రతిభ కనబరుస్తున్నారు. బాల్యం నుంచి పోలియోతో సతమతమవుతున్నారు. అసమానమైన నైపుణ్యం, దృఢ సంకల్పంతో పారా లింపిక్ అర్హత సాధించాలన్న తపనతో ఉన్నారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు, ప్రపంచ కప్‌లు, ఆసియా పారా గేమ్స్, ఆసియా సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లతో సహా పలు పారా సైక్లింగ్ ఈవెంట్‌లలో పాల్గొన్నారు. ఇటీవల థాయ్‌లాండ్‌లో జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ (ఐడబ్ల్యూఏఎస్)లో కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. ఇది భారత్ పారా సైక్లింగ్ జట్టుకు ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. పారాలింపిక్స్ కోసం భారతదేశం తన మొట్ట మొదటి సైక్లింగ్ అర్హతను పొందింది. ప్రశాంత్ పారా సైక్లింగ్ ప్రపంచ కప్ బెల్జియం, పారా సైక్లింగ్ ప్రపంచ కప్ ఇటలీలో 2024లో జరగనున్న పారాలింపిక్స్ 2024కి అర్హత సాధించేందుకు పోటీపడుతున్నారు.

ఆదిత్య మెహతా ఫౌండేషన్ జీఎంసీసీవో, ఎన్ఎండీసీ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, ఎస్, పీ గ్లోబల్ అందిస్తున్న మద్దతుకు అభినందనలను తెలియజేస్తుంది. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మద్దతుతో ప్రతిభావంతులైన పారా సైక్లిస్టులు ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శిక్షణ పొందుతున్నారు.

ఎగ్జిట్ పోల్స్ నిషేధించాం

కలెక్టర్ వల్లూరి క్రాంతి

సంగారెడ్డిప్రతినిధి, ఏప్రిల్ 20(జనంసాక్షి) : జిల్లాలో జూన్ 1వ తేదీ వరకు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ నిషేధించినట్లు జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి శనివారం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన, పత్రికల్లో ప్రచురించిన, టీవీలు, సోషల్ మీడియాలో ప్రసారం చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. వారిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, సెక్షన్ 126 (ఏ) ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు.

ప్రచారాన్ని హోరెత్తిస్తున్న కొండా సంగీతారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని పలు గేటెడ్ కమ్యూనిటీ సొసైటీలతో వరుస సమావేశం నిర్వహించారు. మంజీరా డైమండ్ టవర్స్, పాపిరెడ్డి కాలనీలో పర్యటించిన ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. అక్కడి సొసైటీ సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కొండా సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిస్వార్థంతో రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేస్తున్నారన్నారు. తన భర్త ఎంపీగా ఉన్న కాలంలో చేవెళ్లలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు నగర శివారులో అనేక అభివృద్ధి పనులను చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బాలికల విద్యాభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలను కల్పించడానికి ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.

చేవెళ్ల పరిధిలోని 230 ప్రభుత్వ పాఠశాలలో తన సొంత డబ్బుతో ప్రతిరోజు పరిశుద్ధ పనులు చేపడుతున్న విషయాన్ని కొండా సంగీతా రెడ్డి కమ్యూనిటీ సభ్యులకు వివరించారు. ఓపెన్ బోర్ల ద్వారా చిన్న పిల్లల మరణాల నివారించేందుకు తానే స్వయంగా జిపిఆర్ఎస్ ట్రాకింగ్ విధానాన్ని చేపట్టిన ట్లు ఆమె చెప్పారు. మరోసారి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడం ద్వారా నగర అభివృద్ధి, నీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని కొండా సంగీతా రెడ్డి సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు తెలంగాణ మహిళలు, చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి వారి అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి కొండా సంగీతా రెడ్డి వారికి వివరించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లికి సంబంధించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దృఢమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో సీఎంఏ పాత్ర

ఐసీఎంఏఐ అధ్యక్షుడు అశ్విన్‌కుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : దృఢమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ) పాత్ర ఎనలేనిదని ఐసీఎంఏఐ అధ్యక్షుడు సీఎంఏ అశ్విన్‌కుమార్ జీ దళవాడి తెలిపారు. ప్రభుత్వం, విధాన నిర్ణేతలు, పరిశ్రమలు, కార్పొరేట్ ప్రపంచానికి సీఎంఏలు బలమైన శక్తిగా ఉన్నారన్నారు. అమీర్ పేటలో గల హోటల్ ఆదిత్య పార్క్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ పాత్ర పూర్తిగా రూపాంతరం చెందిందన్నారు. వ్యాపార కార్యకలాపాలలో నిర్ణయాత్మక పాత్రను పోషిస్తున్నారని చెప్పారు. సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి, కార్పొరేట్ అనుకూల విధానాలు, పథకాలను సూచించడానికి వీలు కల్పిస్తుందన్నారు. సీఎంఏలు తమ కార్యకలాపాలు, అంతర్గత నియంత్రణలు, పాలనా ప్రక్రియలు, రిస్క్ మేనేజ్‌మెంట్, నియంత్రణ వ్యవస్థల సమర్థత, ప్రభావాన్ని మూల్యాంకనం చేయడం ద్వారా సంస్థలకు సహాయం చేస్తున్నాయని చెప్పారు. ఖర్చు, ధర, ఆర్థిక, పన్ను విధానాలు రూపొందించడం, పర్యవేక్షించడంతో పాటు సలహా ఇవ్వడంలో ప్రభుత్వానికి సహాయం చేస్తున్నాయన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ ప్రాముఖ్యం చెందినదన్నారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్ తదితర క్లాస్–1 సేవలతో సమానంగా 1978లో కేంద్ర ప్రభుత్వం ఇండియన్ కాస్ట్ అకౌంట్స్ సర్వీస్‌ను ఏర్పాటు చేశారన్నారు. కంపెనీల చట్టం ప్రకారం.. చట్టబద్ధమైన కాస్ట్ అకౌంటింగ్ రికార్డులను నిర్వహించడానికి, ఆడిట్ చేయడానికి సేవా రంగంతో పాటు కొన్ని పరిశ్రమలకు ప్రభుత్వం ఒక నిబంధనను ప్రవేశపెట్టింద న్నారు. సుమారు లక్ష మంది అర్హత కలిగిన సీఎంఏలు, ఐదు లక్షల మంది విద్యార్థులతో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ ఆఫ్ కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్‌గా ఎదిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఐసీఎంఏఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సీఎంఏ డాక్టర్ కేసీహెచ్ఏవీఎస్ఎన్ మూర్తి, ఐసీఎంఏఐ చైర్‌పర్సన్ హైదరాబాద్ చాప్టర్ సీఎంఏ హిమ విద్యా సనగవరపు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- 10 ఏళ్లలో బీజేపీ చేసింది ఏమీ లేదు.
- మెదక్ గడ్డ బిఆర్ఎస్ అడ్డ
- వెంకట్రామ్ రెడ్డికి భారీ మెజారిటీ అందిస్తాం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు ఏప్రిల్ 20(జనంసాక్షి) : తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం చెందిందని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం నేర్పాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం..పటాన్చెరులో ఏర్పాటుచేసిన పటాన్చెరు డివిజన్, పటాన్చెరు మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల కాలంలో తొమ్మిది వేల కోట్ల రూపాయలతో పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి ప్రతీకగా నిలిపామని తెలిపారు. అభివృద్ధిలో పక్షపాతం లేకుండా పార్టీలకు అతీతంగా అందరికీ నిధులు కేటాయించి, ప్రజాపాలన అందించడం జరిగింది అని తెలిపారు. ఇందుకు పూర్తి విరుద్ధంగా ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తూ, అభివృద్ధి నిరోధకులుగా మారిపోయారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఆపలేరని విమర్శించారు. మూడోసారి హ్యాట్రిక్ విజయానికి సంపూర్ణ సహకారం అందించిన పటాన్చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకి జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే లోక్సభ ఎన్నికల్లో వెంకట్రాంరెడ్డి విజయానికి సైనికుల వలె పని చేయాలని కోరారు.

ఈ నెల 22 న పటాన్చెరులో నిర్వహించతలబెట్టిన పటాన్చెరు డివిజన్, పటాన్చెరు మండలం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, సపాన దేవ్, మాజీ ఎంపీపీ లు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు పాండు, డివిజన్ అధ్యక్షులు అప్జల్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, కుమార్ గౌడ్, చంద్ర శేఖర్ రెడ్డి, గోపాల్, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చు వివరాలు

పక్కాగా నమోదు చేయాలి

- మెదక్ పార్లమెంట్ న్యాయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్

సంగారెడ్డిప్రతినిధి, ఏప్రిల్ 20(జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చు వివరాలు పక్కాగా నమోదు చేయాలని మెదక్ పార్లమెంట్ న్యాయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్ అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల విభాగాలను శనివారం పరిశీలించా రు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను ఏ విధంగా లెక్కిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని శిబిర అధికారులకు తెలియజేశారు. రోజువారి రిపోర్టులను పొందుపరిచే రికార్డులను పరిశీలించారు. శిబిరానికి రాజీవ్ రహదారిపై ఎల్లప్పుడూ నిఘా ఉంచేందుకు సిసి కెమెరా ఫిట్టింగ్ త్వరగా అమర్చాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల బృందాలన్నీ ఎన్నికల నిబంధన ప్రకారం పగడ్బందీగా పనిచేసి లోక్‌సభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా కృషి చేయాలని అన్నారు. అలాగే ఎన్నికలలో మద్యం, లిక్కర్ ప్రభాస్ చూపకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్పెండెన్స్ అబ్జర్వర్లు ఫీల్డ్ విజిట్ చేసి ఎస్ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందాల పనితీరును పర్యవేక్షించాలని వారి వద్ద గల రికార్డులను పరిశీలించి అక్రమంగా తరలించే మద్యం, మనీ గుర్తించి సీజ్ చేసేలా చూడాలని అన్నారు. అదేవిధంగా వీడియో సర్వేలను టీం లో ద్వారా సేకరించిన ఎన్నికల ర్యాలీలు, సభలు సమావేశాల సందర్భంగా ఉపయోగించిన వస్తువులను వీడియో యు వింగ్ టీం ద్వారా గుర్తించి ఎలక్షన్ కమిషన్ రేట్ చార్ట్ ప్రకారం అభ్యర్థుల ఖాతాలో వ్యయాన్ని నమోదు చేయాలని, ఎక్స్పెండిచర్ షాడో రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఆదేశించారు. మీడియా సెంటర్ మరియు ఇంటిగ్రేటెడ్ ఎలక్షన్ మానిటరింగ్ సెల్ పరిశీలించి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు మరియు పెయిడ్ న్యూస్ లను గుర్తించాలని అన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ మాధురి, అధికారులు ఉన్నారు.

నాచారంలో చలివేంద్రంను ప్రారంభించిన సునీత మహేందర్ రెడ్డి

నాచారం (జనంసాక్షి) : నాచారం బస్టాండ్‌లో తెలంగాణ ఎక్స్ సర్వీస్ మ్యాన్ అసోసియేషన్ ఎస్.ఎస్.ఎస్ యువసేన వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ప్రారంభించిన మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, ఎక్స సర్వీస్ మ్యాన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్ రెడ్డి, మల్లరెడ్డి, వెంకటేశ్వర్ల ,రవీందర్, సంతోష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శంసుందర్ రెడ్డి, హరిదాస్, నాచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, కృష్ణ రెడ్డి, రామ

రాముడి పేరుతో బీజేపీ రాజకీయం

- కల్యాణం జరక్కముందే అక్షింతలు పంపింది బీజేపీ కాదా?
- వచ్చిన తెలంగాణను అవమానించిన మోడీకి ఓటేద్దామా?
- మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (జనంసాక్షి) : బీజేపీ రాముడి పేరుతో రాజకీయం చేస్తోందని, సీతారాముల కల్యాణం జరక్కముందే అక్షింతలు పంపింది బీజేపీ కాదా? అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృతస్థాయి సమావేశాన్ని శనివారము వేములవాడలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది సినిమా అధ్యక్షత్సవ వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వచ్చే నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల్లో గత ముఖ్యమంత్రి అత్తగారి ఊరని ఆరోజు హామీ ఇచ్చి నెరవేర్చని ఆసమర్థుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని చురుకలు వేశారు. సిరిసిల్ల కి రావాల్సిన టెక్స్ టైల్ పార్కును వినోద్ కుమార్ వరంగల్‌కు తరలించాడని, వరంగల్ అతనికి కరీంనగర్ ఏ సంబంధమని ఆయన ప్రశ్నించారు. వినోద్ కుమార్‌కు ఓటు అడిగే హక్కు లేదని,కవిత అరెస్టు పై డ్రామా ఆడుతున్నారని అందరూ బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని చూస్తున్నారన్నారు.దేశంలో బీజేపీ మరోసారి వస్తే అంబేద్కర్ రాజ్యాంగం బదులు నియంతృత్వం వస్తదన్నారు. ఉత్తర భారతదేశంలో మోడీ గ్రాఫ్ పడిపోతుందని, అక్కడ పెద్ద ఎత్తున ప్రజలు అడ్డుకుంటున్నారని అన్నారు. మన దగ్గర సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాముడి పేరు మీద బిజెపి వాళ్లు ఓట్లు భిక్షం అడుగుతున్నారని, తామంతా శ్రీరాముడిని పూజిస్తున్నామని, బండి సంజయ్ పూజిస్తే శ్రీరాముడిని పూజించినట్టా తాము పూజించనట్టా దీనికి బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. రాముడి పట్టాభిషేకం కాలేదు అక్షింతలు ఇంటింటికి పంచారని, అక్షింతల పేరుతో వాళ్ళు రాజకీయం చేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ 10 సంవత్సరాల్లో తెలంగాణకు ఏం ఇచ్చారో, ఏం చేశారో బిజెపి నాయకులు చెప్పాలన్నారు. ఫెడరల్ సిస్టం ద్వారా వచ్చేవి కాకుండా, ప్రత్యేకంగా ఈ రాష్ట్రానికి ఈ నియోజకవర్గంకి ఏమైనా తెచ్చారా? బండి సంజయ్ విద్య సంస్థలు తెచ్చవా,వైద్య సంస్థలు తెచ్చావా? కరీంనగర్ కి ఎం తెచ్చావని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆనాడు కేసీఆర్ హిందూగాళ్లు, బొందుగాళ్లు అనే పదాన్ని రాజకీయం చేసి గెలిచావన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రసాద్ స్కీమ్ ద్వారా జోగులాంబ ఆలయానికి నిధులు వచ్చాయని, వేములవాడ రాజన్న ,కొండగట్టు ఆలయానికి ఎందుకు నిధులు తేలేదని దీనికి బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని, నల్లధనం తెస్తా 15 లక్షలు వేస్తామాన్నారు, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామాన్నారు ఏమి చేశారో వీటిని ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీకి తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదని,అనాడు మోడీ తెలంగాణ ఏర్పాటును అవమనపరిచాడని, అర్ధరాత్రి తలుపులు మూసి తెలంగాణ ఇచ్చారని అమరవీరులకు అవమాన పరిచారన్నారు. అలాంటి వారికి ఓటు వేద్దామా ఒకసారి ఆలోచించుకోవాల న్నారు.

అనంతరం ప్రభుత్వ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరి కృషితోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచానని, ధనవంతులు, పెట్టుబడిదారుల డబ్బుల వర్షం కురిపించిన లొంగిపోకుండా, వెనకడుగు వేయకుండా నా గెలుపుకు కృషి చేయడంలో పార్టీ సభ్యులందరి కృషి మరవలేనిదన్నారు. అసెంబ్లీ ఎన్నికలే స్ఫూర్తిగా తీసుకుని మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మన అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఎంపీ బండి సంజయ్ మతాన్ని అడ్డుపెట్టుకొని జై శ్రీ రామ్ నినాదాన్ని ఎన్నికల ముందు తెస్తున్నారని, శ్రీ రాముడు అందరి వాడు, ఆదర్శ మూర్తి, తాతా ముత్తాతల నుండి శ్రీ రామనవమి జరుగుతుందని, బీజేపీ పార్టీ ఎప్పుడు పుట్టిందని ఆయన ప్రశ్నించారు.అయోధ్య రామాలయం ప్రారంభం కాకముందే ప్రజలకు అక్షింతలు పంపించారని,ఇది కేవలం ఎన్నికల్లో గెలుపు కొరకే అన్నారు. మోదీ గెలుపు సాధ్యం కాదని తెలిసే హిందు నినాదాన్ని ముందుకు తీసుకువస్తున్నారని,మతం, ప్రాంతం పేరిట బీజేపీ దేశాన్ని విడగొట్టాలని చూస్తే, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరిట ఏకం చేసే యాత్ర చేపట్టాడన్నారు.ప్రపంచంలో ఏకైక లౌకిక దేశం భారతదేశమని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వెలిచల రాజేందర్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవు, మాజీ ఎమ్మెల్యేలు అరేపల్లి మోహన్, కొండూరి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి,పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సెస్ డైరెక్టర్ నామాల ఉమ లక్ష్మిరాజము, కౌన్సిలర్లు గూడూరి లక్ష్మి మదు, ముప్పిడి సునంద, నాయకులు తోట లహరి,పాత సత్యాలక్ష్మి,ముడికే చంద్రశేఖర్,రంగు వెంకటేశం గౌడ్, కూరగాయల కొమురయ్య చిలుక రమేష్ కనికరపు రాకేష్ లతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేస్తా

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ

వికారాబాద్ రూరల్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : తన తల్లిదండ్రులు, భార్య, పిల్లల మీద ఓట్టేసి చెబుతున్నాని తాను చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. తాను రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఈ ఎన్నికల్లో గట్టిగా పని చేస్తానని వెల్లడించారు. తమ క్యాడర్ కుడా శషభిషలు పక్కనబెట్టి పని చేస్తుందని తెలిపారు. కార్యకర్తల మనుషుల ఏమైనా చిన్న స్పర్థలు ఉంటే పక్కన బెట్టాలని సూచించారు. శనివారం వికారాబాద్ కాంగ్రెస్ బూత్ కార్యకర్తల సమావేశం పట్టణంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో చేవెళ్ళ పార్లమెంట్ ఇంఛార్జీ వేం నరేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని చెప్పారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైన్యంలో పని చేస్తున్నట్టు వ్యవహరించా లన్నారు. కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రమేష్ రెడ్డి, ఎంపీపీలు, జడ్పిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీజేపీ మత రాజకీయాలు.. కాంగ్రెస్ సంక్షేమ రాజకీయం: రంజిత్ రెడ్డి

దేశవ్యాప్తంగా బీజేపీ మత రాజకీయాలు చేస్తుందని... కాంగ్రెస్ మాత్రం సంక్షేమ రాజకీయం చేస్తున్నదని చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. పేదల కడుపు నింపాలని కాంగ్రెస్? ప్రయత్నం చేస్తుంటే... బీజేపీ విభజన రాజకీయాలు చేస్తూ కల్లోలం సృష్టించాలని యత్నిస్తుందని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాలుగేండ్లు ఇంట్ల పండుకొని... ఇప్పుడొచ్చి తాను ఏదో చేస్తున్నాని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తాను మాత్రం ఐదేండ్లు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నానని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే అర్హులైన ప్రతి ఇంటికి తాను ఆరు గ్యారంటీలు తీసుకువస్తానని చెప్పారు.

అసదుద్దీన్ గెలుపు కోసం అమెరికాలో అహ్మద్ హుస్సేన్ ప్రచారం

- చికాగోలో ప్రవాస హైదరాబాదీలను ఎంఐఎంను గెలిపించాలని వినతి

కరీంనగర్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గెలుపు కోసం అమెరికా లో ప్రచారం చేశారు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ.. అమెరికాలోని చికాగో నగరంలోని ఆయేషా మస్జిద్ లో శుక్రవారం నమాజ్ అనంతరం గులాం అహ్మద్ ప్రవాస హైదరాబాదీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అమెరికాలోని చికాగో నగరంలో ప్రవాస హైదరాబాదులు ఎక్కువగా ఉండే ప్రాంతంలో గులాం అహ్మద్ హుస్సేన్ పర్యటించారు. హైదరాబాద్లో ఉన్న తమ బంధు, మిత్రులకు ఫోన్ ద్వారా ఎంఐఎం పార్టీకి ఓట్లు వేయమని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జుమా నమాజ్ లో ఆయేషా మస్జీదులో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు దువా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను త్వరలో హైదరాబాద్ చేరుకుంటానని గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు 10 రోజులపాటు తమ అధినేత గెలుపు కోసం ఎవరికి వీలైనన్ని రోజులు వారు హైదరాబాద్ వచ్చి ప్రచారం చేయాలని కనీసం పది రోజులు పార్టీ విజయం కోసం ప్రచారంలో పాల్గొనాలని కరీంనగర్ నగరంతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ లను, కౌన్సిలర్లను, పార్టీ నగర, పట్టణ కమిటీల బాధ్యులను, ముఖ్య, కార్యకర్తలను, నాయకులను గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను గెలిపించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కావ్య, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ లకు ఓట్లతో తగిన బుద్ధి చెప్పి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ ను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షతన వరంగల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, డాక్టర్ రాజయ్య, ఎమ్మెల్సీ సారయ్య తో పాటు వరంగల్ పార్లమెంటు అభ్యర్థి, హన్మకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ నాయకుడు మిరియాల రాజిరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, వెంకట రమణారెడ్డిలు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసి సీఎం అయ్యాడని ఆరోరు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం రేవంత్ రెడ్డి తరం కాదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, ఇప్పుడు ఆగస్టు 15 వరకు గడువు కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన కడియం కావ్య ను చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. మోసం చేయడంలో కడియం శ్రీహరి దిట్ట అని, బిజెపి అభ్యర్థి రమేష్ భూములను లాక్కోవడం కోట్లు గడించడంలో దిట్ట అని విమర్శించారు. మాదిగ కులాలను మోసం చేసిన కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఓడించి ఉద్యమకారుడు సుధీర్ కుమార్ ను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వాసుదేవరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సమ్మారావు, ఏనుగు రాకేష్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ శోభ, మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, జడ్పిటిసిలు సాగర్, సదయ్య, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

జై కాంగ్రెస్ అన్న ఎమ్మెల్సీ సారయ్య

బీఆర్ఎస్ ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి, ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడారు. సమావేశంలో మాట్లాడి ముగింపు సమయంలో జై తెలంగాణ అనే బదులుగా జై కాంగ్రెస్ అనడంతో సమావేశంలో బీఆర్ఎస్ శ్రేణులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇదేమిటి బీఆర్ఎస్ సమావేశంలో జై కాంగ్రెస్ అనడమేంటని ముక్కున వేలేసుకున్నారు. వెంటనే తేరుకున్న ఎమ్మెల్సీ సారయ్య అనుకోకుండా జై కాంగ్రెస్ అనే మాట వచ్చినట్లు వెంటనే బదులివ్వడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

సీనియర్ జర్నలిస్ట్, మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ శనివారం హైదరాబాద్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేశారు.

- హైదరాబాద్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :

కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు ఒక డ్రామా

- ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపు
- మాజీ శాసనసభ్యులు పెద్ది, ఎంపీ అభ్యర్థి కవిత

ఖానాపురం, ఏప్రిల్ 20 (జనం సాక్షి) : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలో ఒక డ్రామాని మళ్లీ కొత్త డ్రామాలతో ముందుకు వస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా మహబూబాబాబ్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపుకు మద్దతుగా ఖానాపూర్ మండల పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం శనివారం ఖానాపురం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రెండోసారి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే గెలుపు అన్నారు. మళ్లీ మహబూబాబాబ్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచేది మాలోత్ కవితనే అని అన్నారు. మార్పు కోరి, ఆ 6 గ్యారెంటీల కోసం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారో అవన్నీ జరుగుతాయని మీరు నమ్ముతు న్నారా?అని అన్నారు. మళ్లీ కేసీఆర్ రే ఈ రాష్ట్రానికి దిక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రవీందర్ రెడ్డి, ఎంపిపిప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు వెంకట రమణసయ్య, వైస్ ఎంపీపీ ఉమారాణి ఉపేందర్ రెడ్డి, ఎంపిటిసిలుకవితా రామస్వామి, మండల మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

శభాష్ అనన్యరెడ్డి

- యూపీఎస్సీ టాపర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) : యూపీఎస్సీ సివిల్స్ 2023 లో ఆల్ ఇండియా 3 ర్యాంక్ సాధించి సత్తా చాటిన మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం పొన్నాకల్ గ్రామానికి చెందిన దోనూరి అనన్య రెడ్డి, వారి కుటుంబ సభ్యులు శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డితో కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనన్యరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జైనం ఆవిర్భావంతో సరైన దిశలో మానవగమనం

- అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ

వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : భారతదేశం ఆధ్యాత్మిక ప్రపంచంలో జైనం విప్లవాన్ని సృష్టించిందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. నేడు వర్ధమాన మహావీరుని జయంతి సందర్భంగా మంత్రి సురేఖ ప్రపంచవ్యాప్తంగా ఉన్న జైనులకు శుభాకాంక్షలు తెలిపారు. అసమానతలు, అధర్మం, సామాజిక అవలక్షణాలు, అహింసతో దారితప్పుతున్న మానవ గమనం జైనం ఆవిర్భావంతో కొత్త చిగురులు తొడిగిందని అన్నారు. 24వ తీర్థంకరునిగా వర్ధమానుడు ప్రవేశించిన తర్వాతనే జైనం ఖ్యాతికెక్కిందని మంత్రి తెలిపారు. పంచవ్రతాల ఆచరణే మార్గమని చెప్పి సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన వర్ధమానుడు ఆ తర్వాత మహావీరుడయ్యాడని మంత్రి సురేఖ కీర్తించారు. వర్ధమాన మహావీరుని బోధనలను ఆకలింపు చేసుకొని సన్మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు.

విధుల్లో ఒక్కడు.. జీతాలు మూడు

- జగిత్యాల సఖి సెంటర్లో ఎన్జీవో నిర్వాకం
- చూస్తూ ఊరుకున్న అధికారులు

జగిత్యాల బ్యూరో, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధీనంలో నడుస్తున్న సఖి సెంటర్లో ఒకే వ్యక్తి మూడు విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఆ ఎన్జీవో సంస్థ ప్రభుత్వం నుండి ప్రతినెల ముగ్గురు పని చేస్తున్నట్లు డబ్బులు తీసుకొని జీతాలు చెల్లిస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కేంద్రంలో మహిళలు, వృద్ధుల ఆసరా కోసం ఏర్పాటుచేసిన సఖి సెంటర్ లో ఒకే వ్యక్తి హెూంగార్డుగా, రెండు షిఫ్టులు డ్రైవర్ గా పనిచేస్తుండగా సఖీ సెంటర్ ను నిర్వహిస్తున్న ఎన్జీవో సంస్థ ముగ్గురు పనిచేస్తున్నట్లు ప్రభుత్వం నుండి జీతాలు తీసుకొని చెల్లిస్తున్నట్లు తెలిసింది. అయితే సదరు ఎన్జీవో సంస్థ నిర్వహిస్తున్న వ్యక్తి కుమారుని పేరుపై సఖి సెంటర్ వాహనం ఉండగా హెూంగార్డు గా పనిచేస్తున్న వ్యక్తికి జీతం చెల్లిస్తూ ఇదే హెూంగార్డు తో డ్రైవర్ డ్రైవర్ పని చేయిస్తూ డ్రైవర్ కు ప్రభుత్వం ఇచ్చే జీతం ఎన్జీవో సంస్థ నిర్వాహకులు తీసుకుంటున్నట్లు సమాచారం. అయితే గత ఐదు సంవత్సరాలుగా ఈ తంతు జరుగుతున్నప్పటికీ సఖి సెంటర్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఎన్జీవో సంస్థ చేసే అవినీతిలో వారికి కూడా భాగస్వామ్యం ఉందనే విమర్శలు రైల్వేస్తున్నాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105